Reg. M. No. 4479.

విడిపత్రిక 2 అణాలు.

ముఖలావణ్యము పెంపొందించు

కలరుకుంకము

నారీమణులకు కుంకుమ మంగళప్రదమైనది. కళకళలాడు ముఖారవిందమునకు సౌభాగ్యవతులు తప్పక సత్యము కలరు కుంకుమనే వాడవలయును. శ్రేష్ఠమైన గ్యారంటీ పరుకునకు ఈ దిగువ ఎడ్రెసుకు వ్రాయుడు.

ఒ. అరుణాచలం నెట్టి,

2/135, ఆదియప్పనాయకవీధి, మదరాసు.

ఆంధ్రపత్రిక

Founder: K. NAGESWARA ROW. WEEKLY EDITION

vol. 37. | ANDHRA PATRIKA MADRAS. SUNDAY. 12-8-45. పార్థివ సం॥ శ్రావణ శు॥ చవితి | No. 49

సైబాల్ CIBOL (Registered)

కుక్కలు దద్దుర్లు గజ్జి మొటిమలు వగయిరాలకు శ్రేష్ఠమైన మందు.

డబ్బీ ఖరీదు 6 అణాలు. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

తయారుచేయువారు:

THE SOUTH INDIAN Mfg. Co., MADURA.

మద్రాసు—బి. ఎ. అండ్కంపెనీ—రాజా డ్రగ్ స్టోర్సు. 155. బ్రాడ్వే. మదరాసు.

త్రిచినాపల్లి—మెసర్సు—సేవమగాల్ పార్సుల్. తెంగబాడుమార్.

వైజాగ్—రామచంద్రుడు ఏజంట్లు—నీరాజు జనరల్ స్టోర్సు. విశాఖపట్నము.

లొంగుబాటుకు జపాన్ సంసిద్ధత

పాట్స్‌డాం షరతులకు అంగీకారం: దాసోహపత్ర సమర్పణ

పండిత నెహ్రూ ఇంగ్లండువెళ్లవచ్చును

భారత స్వాతంత్ర్యము సాధించుటకు

లండన్, ఆగస్టు 10: భారత స్వాతంత్ర్యము సాధించుటకు పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు విమానములో బ్రిటను రావచ్చునని బొంబాయినుండి వచ్చిన వార్తల్లో లండన్‌నందలి భారత జాతీయ వర్గములవారికి ఉత్సాహము కలిగించెను.

ఇండియా లీగు కార్యదర్శి శ్రీ కృష్ణ మెనన్ గారు నేడు రాయిటరుతో ఈ విధముగా చెప్పిరి:

"ఆయన వచ్చునని అనుకొనుచునే న్నాము కాని తానువచ్చు విషయమై పండిత నెహ్రూగారు యింతవరకు నాకెట్టి వార్త పంపియుండలేదు. వెంటనే ఆయన వచ్చు అవకాశమున్నదో లేదో నాకు తెలియదు. యుద్ధము ముగిసినవారని నాభావము. త్వరలో వచ్చేయెడల భారతదేశ క్షేమలాభములను పెంపొందించుటకే వచ్చునని మాత్రము చెప్పనవసరము లేదు.

ప్రయాణమునకు యేర్పాటులు జరుగుచున్నవను వార్త

లాహోరు, ఆగస్టు 10: 'త్వరలో ఇంగ్లండువెళ్లు ఉద్యోగము పండిత జవహర్‌లాల్ నెహ్రూగారికి కలదని ఆయన అత్యంత సన్నిహితులగు వర్గములవారు చెప్పుచున్నారు, అని సివిల్ అండ్ మిలిటరీ గజెట్టు శ్రీనగరు విశేషరి తంతివార్త పంపుచున్నాడు. నెహ్రూ పండితుని యితరులకంటె ముందు ప్రయాణము చేయనిచ్చు అనుమతి పొందుటకై యేర్పాటులు జరుగుచున్నవి. భారత స్వాతంత్ర్యమును సాధించుటకై పండిత నెహ్రూ బ్రిటను వెళ్ల సంకల్పించుచున్నాడు.

అ. ప్రె.

శ్రీనగర్‌లో దుండగములు

పండిత నెహ్రూ తీవ్ర నిరసన

శ్రీనగర్, ఆగస్టు 9: నేడు సుల్మార్గుకు బయలుదేరివెళ్లిన పండిత నెహ్రూగారు ఒక ప్రకటన గావించుచు ఆగస్టు 1 తేదీన జీలమ్‌నదిలో ఊరేగింపు సమయమున జరిగిన దుండగములను తీవ్రముగా నిరసించుచున్నారు. ఆ ఊరేగింపు దిగ్విజయముగా జరిగెను. తమకు అత్యంతాభిమాన పాత్రులగు అతిథుల యెడల ఒక లక్షమంది కాశ్మీరు ప్రజలు ప్రేమకు రుచించిరి. కాని బహు కొద్దిమంది ప్రతికూల ప్రదర్శనలు గావించిరి. వేల కొలది ప్రజలు అత్యంత మిత్రభావముతో స్వాగత మొసంగినప్పుడు కొంతమంది ప్రతికూల ప్రదర్శనములు గావించుటకు నామటుకు నాకు ఆశ్చర్యము లేదు. కాని వారు తుచ్ఛముగాను, బహుముగాను ప్రవర్తించుట నా మనస్సుకు చాల కష్టముకలిగించెను. ఇట్టి ప్రవర్తనమును, అనంతరము జరిగిన దౌర్జన్యమును పోలీసువారు సహించుట నాకు ఆశ్చర్యము కలిగించెను. సమర్థమైన చర్యలు వైకొని యుండినయెడల ఈ దుండగములు జరుగకుండ నడిచియుండవచ్చును. లేదా వాని కంట్రోలు చేసియుండవచ్చును. ఈ నీచ ప్రవర్తనమును కొందరు బంధుత్వాలు గలవారు, దౌర్జన్యమును బట్టి జరిగినవి మరల జరుగునట్లు చేయుచు గ్రామములకు వెళ్లుచుంటమా మనస్సును కలిగించినవి. ఇట్టి జరుగుచున్నవి. కొన్నికొన్ని సమయములలో రాజకీయములు నిష్పక్షపాతము లుండును. కాని నీ తత్వమునకు ఒక పర్యవసానమగును. కాశ్మీరులో కొందరు ఈ పద్ధతిని, ఇవన్నటికి, అత్యధిక సంఖ్యాకులగు ప్రజలు ఈ దుర్వ్యవహారము ప్రవర్తించుట ఖండించుచున్నారని విశ్వసించుచున్నాను, అని ప్రకటనలో పండితుడు పేర్కొనుచున్నారు.

స్వీడిష్, స్విస్ ప్రభుత్వాలద్వారా అందిన ప్రతిపాదనపై అగ్రరాజ్యాల సమాలోచన

జపాన్ చక్రవర్తి హోదాకు భంగంరాకూడదని షరతు:

దూరప్రాచ్య యుద్ధంలో అంతిమ ఘడియలు

న్యూయార్కు, ఆగస్టు 10: "పాట్స్‌డాం సమావేశంలో నాయకత్రయం నిర్ణయించిన షరతులపై లొంగిపోవడానికి జపాన్ సిద్ధంగా వున్నది. జపాన్ చక్రవర్తి సర్వాధికార పరిపాలనకు భంగం కలిగించే అంశమేదీ ఈ షరతులలో లేదని గ్రహించినమీదటనే వీటిని అంగీకరించడ మవుతున్నది" అని జపాన్ న్యూస్‌ఏజెన్సీ చేసిన రేడియో ప్రకటన ఇక్కడ (న్యూయార్క్) వినవచ్చింది.

పాట్స్‌డాం షరతులపై లొంగుబాటుకు తాము ఒప్పుకుంటున్నట్లు జపాను ప్రభుత్వం మధ్యవర్తులైన స్విస్, స్వీడిష్ ప్రభుత్వాలకు ఒక లేఖద్వారా తెలియజేసిందని కూడా జపాన్ వార్తాసంస్థ ప్రకటిస్తున్నది. ఈ లేఖప్రతులను అమెరికా, బ్రిటన్, చైనా, రష్యాలకు అందజేయవలసిందని జపాన్‌వారు స్వీడిష్, స్విస్ ప్రభుత్వాలను కోరారు.

స్వీడిష్ విదేశాంగశాఖ ధృవపరుస్తున్నది:

ఈ లేఖప్రతులను బ్రిటిష్, సోవియట్ ప్రభుత్వాలకు తాము అందజేసినట్లు స్వీడిష్ విదేశశాఖ ధృవపరుస్తున్నదని స్టాక్‌హోం రేడియో తెలియజేస్తున్నది.

స్విట్జర్లాండులోని జపాన్ రాయబారి తనకు తన ప్రభుత్వం పంపిన లేఖను 10-వ తేదీ సాయంత్రం 6 గంటలకు స్విస్‌ప్రభుత్వానికి అందజేసినట్లు స్విస్‌రేడియో ప్రకటిస్తున్నది. అమెరికా, చైనా ప్రభుత్వాలకు లేఖాంశాలను తెలియజేయవలసిందని ఇతడు స్విస్ ప్రభుత్వాన్ని కోరాడు.

"వర్తమానం ప్రధాని అట్లీకి చేరింది":

బ్రిటిష్‌ప్రధాని అధికార నివాసస్థలమైన డౌనింగ్‌వీధి 10-వ నంబరు భవనసంనుంచి ప్రధాని కార్యదర్శులలో ఒకరు ఈ క్రింది విషయాన్ని ప్రకటించినట్లు అమెరికన్ అసోసియేటెడ్‌ప్రెస్ వార్త తెలుపుతున్నది: "జపాను లొంగుబాటుకు సిద్ధంగా వున్నదనే వర్తమానం ప్రధాని అట్లీకి వచ్చింది. ఈ వర్తమానంలో షరతులేమీ లేవు." బ్రిటిష్‌ప్రధాని నివాసస్థలంనుంచి ఇంతకు మించిన ప్రకటన ఏ వెలువడ లేదు.

మిగతా మిత్రరాజ్యాలతో అమెరికా సమాలోచన:

జపాను పంపిన లొంగుదాటు ప్రతిపాదనను గురించి అమెరికా ప్రభుత్వం బ్రిటన్, రష్యా, చైనాలతో సమాలోచన జరుపుతున్నదని ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటించాడు. ప్రస్తుతానికి ఇంతకు మించి ఏ విషయం చెప్పవానికి వీల్లేదని కూడా అమెరికా అధ్యక్షుడు అన్నాడు.

ప్రెసిడెంట్ ట్రూమన్ చేసిన ఈ ప్రకటనను బట్టి నాలుగు అగ్రరాజ్యాలకు జపాన్ సంధి ప్రతిపాదన అందిందని ధృవపడుచున్నది. జపానుకు నాలుగు ప్రముఖరాజ్యాల తరఫున ఒకే సమాధానాన్ని అందజేయడానికి రాయబారులు జరుగుచున్నట్లు ఇందువల్ల ఊహించవలసి వస్తున్నది.

రష్యాకు అందిన సూచనలో స్వల్పభేదం:

జపాన్ సంధిసూచనను గురించి టోకియో రేడియో ప్రకటించిన మూడుగంటలకే మాస్కో రేడియోకూడ ఒక ప్రకటన చేసింది. టోకియో రేడియో ప్రకటన పాఠానికి మాస్కో రేడియో ప్రకటన పాఠానికి కొద్దిగా భేదం వున్నది.

పాట్స్‌డాం సమావేశ నిర్ణయాలకు కట్టుబడి లొంగిపోవడానికి జపాను సిద్ధంగా వున్నదనే విషయం తెలియజేయడానికై జపాన్ విదేశాంగమంత్రి షిగెనోరీ టోగో టోకియోలోని రష్యన్ రాయబారి దౌరోద్ మాలిక్‌ను ఏర్పరచుకున్నాడనీ, ఈ షరతులను బట్టి జపాన్ చక్రవర్తి పదవిని ఏవిధంగా మార్చబడరాదు అని రష్యన్ రాయబారిని కోరాడని మాస్కో రేడియో తెలియజేస్తున్నది. చక్రవర్తి రాజ్యాధికారాలు చెక్కుచెదరకుండా వుంటాయనే ప్రస్తావనను చేస్తే జపాన్ విదేశాంగమంత్రి చేసినట్లు మాస్కో రేడియో ప్రకటించలేదు.

యుద్ధ సమాప్తి ప్రకటన ఈరోజే జరగవచ్చు

మిత్రరాజ్యాలకు జపాను దాసోహమన్నదనే వార్త బాగుగనుటనే, లండన్, మాస్కో, యుద్ధము సమాప్తమయినట్లు ఈ రోజే (ఆగస్టు 11) లేదంటే రేపో వెలువడగలదని తెలుస్తున్నది. జపాను సంధి ప్రతిపాదనను గురించి వార్తాపత్రికల ద్వారా, రేడియో వర్తమానాల ద్వారా నాలుగు ప్రముఖ రాజ్యాల నాయకులు 10 వ తేదీ రాత్రి అంతా సమాలోచనలు జరిపారనీ, సంయుక్త ప్రకటన ఒకదాన్ని తయారు చేసినట్లు తెలుస్తున్నది. లొంగుబాటు పత్రాలపై సంతకాలు జరిగినాక దీనిపై జరగవచ్చునని ఒక అమెరికన్ కాకాబాభాధికారి తెలియజేస్తున్నాడు.

(4 వ పేజీ చూడుడు)

సంధి ప్రతిపాదన

జపాన్ మంత్రివర్గ ఏకగ్రీవ తీర్మానం

న్యూయార్కు, ఆగస్టు 11: ఈ సంధి ప్రతిపాదనను జపాను మంత్రివర్గ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించినదేనని జపాన్ వార్తాసంస్థ ప్రకటించింది. నాకాయుద్ధశాఖల మంత్రులుసైతం, ఇందుకు అంగీకరించారట. జపాను మంత్రివర్గం గురువారంనాడు, శుక్రవారం ఉదయం సమావేశమై ఈ తీర్మానానికి వచ్చింది.

జనరల్ మెక్ ఆర్థర్ మిత్ర ప్రతినిధి?

"డెయిలీ మెయిల్" పత్రిక రాజకీయ విశేషరి విల్సన్ బ్రాడ్‌షెంట్ ఇలా తెలియజేస్తున్నాడు: "జపాన్ మిలిటరీ అధికారుల లొంగుబాటుకు ఆమోదించే అధికారం జనరల్ మెక్ ఆర్థర్‌కు ఇస్తారని తెలుస్తున్నది. బ్రిటన్, చైనా, రష్యాలు ఇందుకు సమ్మతించవచ్చు. ఏ ప్రాంతంలో, ఏ సమయాన, ఎట్టి లొంగుబాటు షరతులను జపానువారికద్ద పొందవలసిందీ 1,2 రోజులలోనిర్ణయంకావచ్చు. బ్రిటను తరఫున ప్రాతినిధ్యం వహించడానికి ఒక ఉన్నత బ్రిటిషు అధికారి కూడా ప్రస్తుతం పసిఫిక్‌లో వున్నట్లు తెలుస్తున్నది.

చేనేత పారిశ్రామికుల రక్షణ

నాగపూర్ సభలో రంగా ప్రభృతుల ప్రసంగాలు

నాగపూరు, ఆగస్టు 10: "లొంగుకు సాగిపోదాము. మన సంఘాలను అభివృద్ధి చేద్దాము. మనకోసము పాత శతాబ్దము నుంచి పోరాడుతున్న ఇండియన్ నేషనల్ కాంగ్రెసు అండను చేరుదాము. స్వాతంత్ర్యముకోసము పోరాడుదాము. ఏ నాడయితే సామ్రాజ్యపద్ధతిపోయి పెట్టుబడి విధానము నాశము అయిపోతుందో ఆనాడు మన గృహపరిశ్రమలు మనకు చక్కదనము. కిసాన్ మజదూర్ ప్రజా రాజ్యస్థాపనకు మనము ఏమేమి చేయవలెనో మనకు తెలుసును" అని ఆచార్య యన్. జి. రంగా చేనేత పారిశ్రామిక సమావేశములో అగ్రస్థానోపన్యాసములో చెప్పినాడు.

రంగా ఆ ఉపన్యాసములో యింకా యీ విధముగా ఉదాహరించినారు. గాంధీమహాత్ముడు 1920-వ సంవత్సరములో రాట్నమునుగురించి ప్రబోధము కలగచేసి హిందూదేశములో మహా విప్లవము తీసుకొనివచ్చినాడు. అంతటితో గృహపరిశ్రమలు హిందూదేశములో యెంతో గంటి యంత్రపరిశ్రమను అయినా ఎదుర్కొనవ కలవని రుజువు అయింది. గృహపరిశ్రమలు వల్ల కోట్లమంది జనాన్ని నిలుపుచేట్లు చేసినవి. యంత్రపరిశ్రమలవల్ల కోట్లమంది నిరాశ్రయులు అయినా నిలవ నీడలేకుండుటయే గాక పరిస్థితి ఇంతకు మించి

నటీమణులవలె మీకతళసౌందర్యమును కాపాడుకొనుడు!

కన్నాంబ

"నా వర్ణరక్షణకు లక్సు సబ్బు వాడేవద్దతిని అవలంబించెదను" అంటుంది కన్నంబ. చాలమంది ఇండియను సినీమాతారలవలె ఆమెకూడా తన దేహమును మృదువుగాను అందముగానుమచ్చలులేకుండా ఉంచుకొనుటకు ఈ సువాసనగల సబ్బుయొక్క మధురమైన మరుగుపై ఆధారపడవచ్చునని తెలుసుకొన్నది. లక్సు సబ్బును ఎల్లప్పుడు విడిచిపెట్టక వాడుచుండును

లక్సు టాయిలెట్ సబ్బు

LTS. 132-111-40 TL. LEVER BROTHERS (INDIA) LIMITED

CHEMICALS

మీ పరిశ్రమలకు, వ్యాపారములకు కావలసిన రసాయనములు మా ఫ్యాక్టరీలో తయారగుచున్నవి.

For Dye Works : Sodium Sulphide, Sodium Acetate, Turkey Red Oil, Bichromate etc.

For Drug Trade : Sodium Chloride, Acetates, Table Salt, Permanganates, Pure Acids etc.

వివరములకు క్యాటలాగులకు యీ క్రింది అడ్రసుకు వ్రాయండి.

NATIONAL CHEMICALS, LTD.,
WORKS: MASULIPATAM.

OUR DISTRIBUTORS :

South India :	Mysore State Coorg & S. Kanara :	Nizam's Dominions	Bombay :
K. R. Kothandaraman Esq. 135, Bazzar St., TIRUVADI, (Tanjore Dt.)	The Trade Development Co., Mavalli, Bangalore City.	Reddray & Co., 3561, Kingsway, Secunderabad (Deccan)	Amritlal Kristnadas & Co., 68, 3rd Bhoiwada, BHULESWAR Bombay 2.

MARATHI SERIES-No. 1



అకర్షణీయమైన శిరోజాలే

సౌందర్యానికి ముఖ్యం

ఆందుకే మానవుడు శిరోజ సౌందర్యపోషణకై విసూత్నమార్గాలను నిరంతరం అన్వేషిస్తున్నాడు.

జబాకసుమ్ శిరోజాభివృద్ధికి విషయంలో దేశం అంతటా గల విలాపప్రియులకు సంతృప్తి నొసగుతూ 70 సంవత్సరాలకుపైగా ప్రఖ్యాతిగాంచివున్నది.

మనదేశంలో దూళి తలవెంట్రుకల కుదుళ్లను పూడ్చివేస్తుంది. వేడిమూలంగా మెదడుకు బాధ కలుగుతుంది. ఈ రెండింటిమూలంగా శిరోజ సౌందర్యానికి, వృద్ధికి భంగం వాటిల్లుతుంది.

జబాకసుమ్ ఆయుర్వేద ప్రోక్తపద్ధతి పరిశుభ్రవస్తువులతో తయారైనది. ఈ తైలం తుదుళ్లదరకు పోయి దూళి రాలగొట్టి, శిరోజాలకు సహజసౌందర్యం ఒనగూర్చుతుంది.

70 సంవత్సరాలకు పైగా ప్రఖ్యాతిగాంచినది

జబాకుసుమ్

శిరోజాలు పెంచుతుంది - మెదడుకు చలవచేస్తుంది

గుంటూరులో వ్యాధులు

మ్యునిసిపల్ కౌన్సిల్ తీర్మానము

పెంటకుప్పలు- దుర్వాసన

కలరా మలేరియా జాడ్యాలు

గుంటూరు, ఆగస్టు 7: "నానాటికి గుంటూరు ఆరోగ్యస్థితులు క్షీణించుచున్నవి; కలరా, మలేరియా వ్యాధులు ఎక్కువైనవి; కమిషనరు, ఆరోగ్యాధికారి, ఇంజనీయరు తక్షణమే పూనుకోవలెను. ఈ విషయం మద్రాసుప్రభుత్వవారికిని, మద్రాసు హైకోర్టు డైరెక్టరుకును తెలియజేయవలెను"దని గుంటూరు పురపాలకసంఘమువారు నిన్నసాయంత్రం తెల్లాకుల జాలయ్యగారి అధ్యక్షతను సమావేశమై తీర్మానించారు. కమిషనరు గంజి పతల్వార్, హెల్తు ఆఫీసరు వై. శివరామయ్యగారలు హాజరైనారు.

పి. శేషతల్పశాయిగారు మాట్లాడుచూ అవసరమైనసామ్రు, సిబ్బందీ ఎన్నిసార్లు మంజూరుచేసినా కలరా మలేరియావ్యాధులు నానాటికి హెచ్చుతున్నట్లే స్పష్టమౌతున్నదని, మ్యునిసిపల్ అధికారులనీమా చేసినట్లు లేదని ఆసంతృప్తి తెలిపారు.

ఇరవైనా మ్యునిసిపల్ అధికారుల్లు అవసరమైనచో కూర్చుకొని వ్యాధులను వారించబూనుకోవలెనని పి. వి. కృష్ణయ్య చౌదరిగారన్నారు.

పట్టణంలో ఎక్కడ చూచినా పెంటకుప్పలే కన్పిస్తున్నవి; వీధులన్ని పాడువాసన కొడుతున్నవని. కమిషనరు హెల్తు ఆఫీసరు ఏంచేస్తున్నారో తెలియదని జంగలాల్లి లక్ష్మయ్య పంతులుగారు చెప్పారు.

ఈ సభ్యులు మునిసిపల్ అధికారులను గురించి హేళనగా మాట్లాడారు, హైర్మన్ కాపాడవలెనని కమిషనరు విన్నవించారు.

సభ్యులు ఎవరినీ దూషించలేదనిన్నీ, కమిషనరుకు తెలుగు సరిగా రానందున దురభిప్రాయ పడినారనిన్ని హైర్మన్ బదులు చెప్పారు.

కలరా చావులు హెచ్చుగా నున్నవని, ఆ వ్యాధి నివారణకు ఆఫీసర్లు ఏంచేస్తున్నారో తెలియదని వడ్లూడి అప్పయ్య నాయుడుగారన్నారు.

హెల్తు ఆఫీసరు కమిషనరు వారానికో సారి ప్రతివాడుకు పోయి ధూళిపట్టవలెనని కొందరు సభ్యులనగా హైర్మన్ కూడా వారివెంటపోయి తనిఖీచేస్తూ దినపని చేయాలని జనాబ్ మహమ్మద్ మస్తాన్ గారన్నారు.

హెల్తు ఆఫీసరు, శివరామయ్యగారు బదులు చెపుతూ మలేరియా అంత తీవ్రంగా లేదని తమ అభిప్రాయంగా చెప్పారు. ఈ విషయమై మలేరియా "నిపుణులు" పరిశోధించి మీదట తీవ్రంగా ఉన్నదీ లేనిదీ నిర్ణయమవుతున్నారు. ఊళ్ళో కలరా ఉన్నది కాని అంగువలన అనేకులు చచ్చిపోతున్నారనటం సమంజసం కాదు. కొందరు చనిపోయారు. ఆరోగ్యశాఖవారు చురుకుగా పనిచేస్తున్నారని తెలిపారు.

కమిషనరు మాట్లాడుతూ పెంటకుప్పలను రోలుటకు 14 బండ్లున్నా 4 మాత్రమే పని చేస్తున్నవి. సామాన్లు సరిగ్గా దొరకడంలేదు. శక్తివంచన లేకుండా ప్రజల ఆరోగ్యం కాపాడితామన్నారు. ఈ జవాబులు తృప్తికరంగా లేవని శేషతల్పశాయిగారు హైకోర్టు తీర్మానం పెట్టారు. సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

తర్వాత, మరికొన్ని తీర్మానాలుచేసిన మీదట రాత్రి 9-30 కు సభ ముగిసినది.

కోర్టుధిక్కారపుకేసు

ఏలూరు, ఆగస్టు 4: పోలుమూరు కాపు రస్తులు కొమ్మారెడ్డి బాపయ్య చౌదరిగారు రెజిస్ట్రేషనుకు నెలువడే 'ప్రజాశక్తి' సంపాదకుడు పద్దూరి చంద్రశేఖరరావు, మద్రాసక ప్రకాశకుడు కొట్రగడ్డ రాజగోపాలరావుగార్లపై మద్రాసు హైకోర్టులో కోర్టు ధిక్కారపుకేసు దాఖలుచేశారు. కొ. బాపయ్యగారిపై ప్రచురణం ఏలూరు డివిజన్ మేజిస్ట్రేటు కోర్టులో జరుగుతున్న పోలీసు కేసు సందర్భమున ముద్దాయిలను గురించి ప్రతికూలాభిప్రాయాలు కలగించేలాగున 1945 జులై 18 తేదీ సంచిక ప్రజాశక్తిలో వ్రాసి అక్రమ విమర్శచేసి కోర్టు ధిక్కారం చేశారని బాపయ్యగారు కేసు పెట్టారు.

పిడుగు చావు

గుంటూరు, ఆగస్టు 6: కొరటిపాడు గ్రామస్థుడు యం. కోటయ్య, నిన్న పిడుగుపడ్డవలన మరణించాడు. వయస్సు 30. కాళ్లపక్కనే ఘోరశబ్దంతో పిడుగుపడి బ్రతుకలేగానే పడిపోయి ఆస్పత్రిలో చేర్చేలోపునే అతడు కాలంచేశాడు.

దేశసంపద- ఇంజనీరుల కర్తవ్యం

సదులనీరు పృథాపోనీయరాదు

సర్ కొండా రామమూర్తిగారి హెచ్చరిక

మదరాసు, ఆగస్టు 10: గిండీ ఇంజనీరింగు కాలేజిసంఘ ప్రారంభోత్సవం జరుపుచు, సర్ ఎస్. వి. రామమూర్తిగారు, అధ్యయిజరు భారతదేశ ప్రకృతి సంపదను పూర్తిగ వినియోగించుకోవాలని హెచ్చరించిరి. వి. సుబ్రహ్మణ్యం, విద్యార్థి అధ్యక్షత వహించెను.

"అమెరికా ఇంజనీరులు ఆకాశంలో అతియెత్తున కుపోయే ఉన్నతమందిరాలు (స్క్రయిస్క్రేపరులు) కట్టడానికే భారతదేశములో మనులు ప్రజానికులు ఆధ్యాత్మికాకాశమును చూడగోని ఉన్నతసౌధాలు నిర్మించిరి. ఆధ్యాత్మిక ఇంజనీరులు పూర్వం వలెనే యికముందుగూడ యీదేశంలో ఉండగలరని ఆశించుచున్నాను.

అమెరికాలో దేశసంపదవలనే ఇండియాలోగూడ దేశసంపద ఎన్నో క్రొత్త పనులు చేయుటకు అవకాశము లొసంగుచున్నది.

చీనా, రష్యా, అమెరికాలు, బ్రిటిష్ సామ్రాజ్యమువలెనే ఇండియాలోగూడ విశాల ప్రదేశములు, సారవంతమగుసేలలోనాసంపద, నదులు, అడవులు, సముద్రము గలవు. స్వయం సమృద్ధిగనుండు దేశములు, తామ తిని ఒకరికి పెట్టగల దేశాలే యికముందు ప్రపంచశాంతిని కాపాడగలవు. చాలనిసంపద సంచుకోవంలో తగవులే యిరివరకు యుద్ధాలకు కారణాలు.

దక్షిణ ఇండియాలో బియ్యంపంట కనుకూలమగు సేలగలదు. అయినా తగినంత ధాన్యం పండించక, నదులు వరదలు వృథాగా సముద్రంలోనికి పోనిస్తున్నాం. ఒక్క నాటేరిమాత్రం పూర్వం చోళరాజుల ఇంజనీరింగు శక్తి ఫలితంగా అప్పటినుండి పూర్తిగ వినియోగించబడుచున్నది.

గోదావరి, కృష్ణలు

సర్ ఆర్థర్ కాటనుగారు గోదావరి కృష్ణ నదులపై ఆనకట్టలు కట్టేవరకు వృథాగా పోయినవి. ఆవి కట్టుట అతని కీర్తిని పెంచెను. తర్వాత యింకేమి కట్టకపోవడం మనకపకీర్తి తెస్తున్నది. గోదావరి కృష్ణ నదులందు నీరు 6% వంతు మాత్రం వినియోగించబడుచు 94% వంతు వృథాగా సముద్రంలో పోతూంది. దేవుడిచ్చిన యీ మంచినీరు వినియోగించక, సముద్రంనీరు యితర ఉప్పునీరు మంచినీరు గమాచ్చే శాస్త్ర పరిశోధనలు చేయమని మదరాసు ప్రభుత్వం వారిని కోరుచున్నారు.

నీరు వృథా అవుచున్నట్లే జీవితాలు గూడ వృథా అయి కరువులలో చస్తున్నారు. ఇరిగేషను ఇంజనీరులకు ఈన్ని కట్టడాలు కాపాడి పూర్తి చేసి పెట్టేవరుగాని, క్రొత్తవి నిర్మించే అవకాశం ఇవ్వలేదు. ఇక నుండట్లు జరగదనుకుంటాను. మదరాసు, హైదరాబాదు, మైసూరు ప్రభుత్వాలు కలిసికట్టుపెట్టిన సంగభద్ర ప్రాజెక్టు త్వరలో పూర్తియై ప్రజలఆహారైశ్వర్యములు పెంపొందుటకు త్వరలో తోడ్పడగలదని నమ్ముచున్నాను.

హైదరాబాదు మదరాసు ప్రభుత్వాలు కలసి గోదావరి నీరులో ఎక్కువభాగం వినియోగించుటకు ప్రయత్నించుచున్నవి. నిర్మింపనున్న గోదావరి రిజర్వాయరు ప్రపంచంలో పెద్ద ఇరిగేషను నిర్మాణములలో నొకటి కానగలదు. అది పూర్తియయినతరువాత ఇంజనీరింగు నిర్మాణ స్వరూపము లందు ప్రపంచానికంతకు ఆదర్శనీయంగా నుండగలదని అమెరికను ఇంజనీరులు కొందరు తెలిపిరి. ఇండియా అట్లా అదర్శంగానే వుండాలి. మనోశక్తి, భౌతికశక్తి, ఆకాశములు అవధరము అన్ని మన దేశాని కున్నాయి.

19 వ శతాబ్దంవరకు సజీవంగా నుండిన శిల్పశక్తి- దక్షిణదేశంలో అద్భుతమయిన దేవాలయాలు నిర్మించిన శిల్పం తిరిగి మన దేశంలో పుట్టగా కూడదా?

ఆధునిక శాస్త్ర పరిశోధనలు మెకానికలు, ఎల్క్ట్రికల్ ఇంజనీరింగులందు చాల ముందంజ వేయుటకు తోడ్పడుచున్నవి. వాటి సహాయమున దేశోపకరణములను కార్యము తెస్తేనేచేసి, సంపదవృద్ధి చేయవచ్చును." అని సర్ రామమూర్తిగారు తెలిపిరి.

శ్రీనివాస మవలి గారు వందనము లర్పించుటతో సభముగిసెను.

బోలభాషలు

శ్రీ ఎం. రాజగోపాలాచారి, హిందూస్థాని ప్రచారసంఘ రాష్ట్రీయ అధ్యక్షులు 14 వ జాతీయ బయలుదేరి అనంతపూరు, బెళ్ళారి, కర్నూలు సంచారంచేసి 30 వ తేదీ తిరిగి మదరాసు వస్తారు. స్థానిక శాఖలు సంఘాలను ఏర్పాటు చేయుదురు.

విదేశవిద్యార్థులు

మదరాసునుండి 49 మాత్రమే

మదరాసు, ఆగస్టు 9: మదరాసు ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించిరి:

విదేశాలందు ఉన్నతవిద్య నేర్చుకొనుటకు ప్రభుత్వంవారి ఖర్చున పంపుటకు రాష్ట్రీయ సెలక్షను కమిటీ శిఫార్సుల ప్రకారం మదరాసు ప్రభుత్వంవారు 106 మంది అభ్యర్థులను ఎంచి శిఫార్సుచేసిరి. కేంద్ర ప్రభుత్వంవారి అవసరాలు యితర ప్రభుత్వాల అవసరాలు ఎక్కువగ నున్నందున, యీ 106 లో 49 మందిని మాత్రమే, కేంద్రప్రభుత్వంవారు మంజూరు చేసిరి. వారి పేర్లు యీ దిగువగలవు:- టి. అబ్దుల్ హుస్సేను. సయ్యదు రహిత్ అహమ్మదు గసుబ్రాహ్, బి. మహమ్మదు ఇబ్రహీం. మ. అబ్దుసు సమాదు. కేమ్సు పి. వి. చిన్నప్ప; నలరాజు జోసెఫ్. ఎడ్వర్డు రాజరత్నం. పాల్ చేనియలు కుమారేశను. జాను అమృతరాజ్ మాత్రే, టి. కె. జార్జి, జోసెఫ్ లయనెలుపవుని, జి. ఎఫ్. డి. గల్వేసు, ఎల్. సి. నారాయణస్వామి, సి. జి. స్వామినాథను, గంటి సుబ్రహ్మణ్యం, ఎక్. వి. పేద్వ, ఎస్. బలరామను, జి. విశ్వనాథరావు, టి. ఎక్. వంకట్రామను, డి. వి. నరసింహం. కె. రామేశరావు, జె. త్రివిక్రమ నాయి, కె. బాలసుబ్రహ్మణ్యం, సి. పరసింహాచారి, వి. జగన్నాథను. ఎ. పి. మహదేవను. వి. ఆర్. శ్రీనివాసను, ఆర్. ముత్తుస్వామి. బి. ఎస్. రామకృష్ణను. వి. బాలయ్య సి. రంగనాథరెడ్డి టి. ప్రేమసాగరు. వి. కందస్వాము సి. వి. రామకృష్ణరెడ్డి. ఎం. గోవిందనాయకు, పోలూరి చలపతిరావు కె, శివలింగం ఆర్. వి. నారాయణమూర్తి ఆర్. రామనాథను టి. రామకృష్ణను, కె. శివరామపాత్రి, ఎస్. పరమానందం, మిథిలి వాసుదేవను, ఎమ్. ప్రభాంజనమూర్తి, టి. ఆర్. గోవిందాచారి, వి. ఎస్. శ్రీనివాసగోపాలను, ఎమ్. ఎక్. ఈశ్వరను నంబిళను, సి. కె. చంద్రమను గారు.

అర్హతబట్టి విద్య

క్రొత్త కాలేజీలు స్థాపించు సంఘం

మదరాసు నాయకుల విన్నపం

మదరాసు, ఆగస్టు 10: జాతిమతాలను బట్టి కాక, అర్హతనుబట్టి ఉన్నత విద్యా సౌకర్యములలోనికి ఎడ్యుకేషను మినిస్టాసయిటీ ఒకటి స్థాపించి రిజిస్టరు చేయించుటకు మదరాసు పెద్దలు కొందరు ప్రయత్నించుచున్నారు. నిన్న సాయంకాలం లక్ష్మీపురం యువజన సంఘమునందు వి. వి. శ్రీనివాసయ్యంగారి అధ్యక్షతను జరిగిన సభలో కె. భాష్యంగారు యీ తలంపు బిల్లడించిరి. రూ 5 లక్షలుంటే ఒక కాలేజీ స్థాపించవచ్చునియు, దానికి రూ 20000 సైన చందా యిచ్చిన వారంతా పరిపాలకవర్గసభ్యులుగ నుండుదరనియు, మదరాసులోనే గాక, యితర చోట్ల గూడ యిట్టి కాలేజీలు స్థాపించవలచితిమనియు చెప్పిరి.

సర్ వేమా రామేశం, నిబిల్ భాష్యం అయ్యంగారు, ఎ. ఆర్. వెంకట్రామ శాస్త్రి, డాక్టర్ ఎస్. కృష్ణస్వామయ్యంగారు డాక్టర్ తిరుమూర్తిగార్లు యీ సూచనను బలపరచి, అందరు విరివిగ చందా లివ్వాలని విన్నవించిరి.

జాతులను బట్టి కాలేజీలలో ప్రవేశ మొసంగి, అర్హులను యితరులకు చదువు లేకుండా చేయుచున్న ప్రస్తుత పద్ధతిని అధ్యక్షులు తీవ్రంగా ఖండించిరి.

మోటారు పన్నుచట్ట సవరణ

స్థానికసంస్థలకు నష్టపరిహారం

మదరాసు ప్రభుత్వంవారు మోటారు పన్నుచట్ట సవరణ బిల్లును ప్రకటించిరి. అందు కారణోద్దేశములు యిట్లు తెలుపబడినవి:-

1931 లో మొదట యీచట్టం చేయబడినప్పుడు, మోటారుబండ్లకు వైసెన్సు రుసుము పుచ్చుకొంటున్న సంస్థలకు దాని నష్టపరిహారంగాను (2) మోటారు రుసుము నష్టపరిహారంగాను రెండు రకాలుగా ప్రభుత్వంవారు ధనం స్థానిక సంస్థలకు యివ్వాలని నిలుపు. అంతకు పూర్వమే 1938 సం॥ని పూర్వంవున్న సంస్థలకును, రెండవది 1931 సం॥నికి పూర్వం ఉన్న సంస్థలకే ఒసంగవలసిన నిర్ణయించబడెను. కనుక తేడసంవత్సరం వర్షము మునిసిపాలిటీలకు యీ మదరా యివ్వ కలుగలేకుండెను. అయినా ప్రభుత్వంవారు పల్లెటూళ్లకు యివ్వవలసిన మదరాసులోనే గాక, యితర చోట్ల గూడ యిట్టి కాలేజీలు స్థాపించవలచితిమనియు చెప్పిరి.

సర్ వేమా రామేశం, నిబిల్ భాష్యం అయ్యంగారు, ఎ. ఆర్. వెంకట్రామ శాస్త్రి, డాక్టర్ ఎస్. కృష్ణస్వామయ్యంగారు డాక్టర్ తిరుమూర్తిగార్లు యీ సూచనను బలపరచి, అందరు విరివిగ చందా లివ్వాలని విన్నవించిరి.

కండపుష్టికరము

ఆనందసుధ

సమస్తవ్యాధి హారము.

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి అండ్ సన్సు,

రాజమండ్రి. (M.S.M.Ry.)

ఆర్టు పిక్చర్ ఆల్బములు

మంచి ఆకర్షణీయమైన పోజులలో సుందరీమణులను తీసిన అద్భుత చిత్రాల పోటీలు. ఒక్కొక్కటిలో 12 చిత్రములు. వెల 8 అణాలు అవరము.

1. ప్రముఖ సుందరీమణులు రు. 3/-
2. దాదాపు సుందరీమణులు రు. 3/-
2 ఆల్బములు పూర్తిసెటు యిచ్చుట 5-8 మాత్రమే. పోస్టేజి వుచితము. 6(2-102)

GERG BOOK DEPOT,
Anarkali (A. P.) Lahore.

పత్రికలచేతను, ప్రజలచేతను గూడ శ్లాఘింపబడిన చిత్రము

కృష్ణార్జునయుద్ధం (హిందీ)

శోభనసమర్త, పృథ్వీరాజ్, సాహుమోడ్కీ, త్రిలోక్ కపూర్, రత్నాబాయి.

పుణ్యభారత భూమియందలి ద్వారక, గోకులము, బృందావనము మొదలగు సుందరస్థలములు, నీ చిత్రమున మీరు దర్శించగలరు.

ప్రతి ఆటకు నుక్కిక్కిరిసిన జనము.

వెల్లింగ్టన్ (మద్రాసు.)

సప్లయికాకపోవుట దురదృష్టము

రాబిన్‌సన్స్ పేటెంటు బార్లీ

కాని నొకా వ్యాపార దిగుమతులు అరుదుగ కష్టముగా మందుటచే అది సప్లయి కాలేదు.

ఒక శతాబ్దికి పూర్వము నుండి వాడబడుచున్నది

OIL EXPELLERS & OIL GHANIES

SUGAR MILLS
COTTON MILLS
JUTE MILLS

MACHINERY & PARTS

COLLIERIES EQUIPMENT

"Anything" in Iron & Steel

Enquire of :

JAS ALEXANDER & Co. Ltd,
STRUCTURAL ENGINEERS
IRON & BRASS FOUNDERS,
WELDERS, GALVANIZERS, ETC.
15, WATGUNGE ST., KIDDERPORE, CALCUTTA.

కుబేరుడు కూడా ప్రఖ్యాతి గాంచిన బి.ఎస్.ఎ. కన్న ఎక్కువ సామర్థ్యముగల సైకిలును కొనజాలడు

BSA

దీర్ఘోపయోగమునకు, బరువును మోయుటకు కావలసినంతకన్న ఎక్కువ సామర్థ్యము గలిగియున్నవి.

బి.ఎస్.ఎ. సైకిళ్లను ఇప్పుడు తెప్పించుట చాల కష్టము యుద్ధానంతరము ఇంతకన్నను ఎక్కువ సామర్థ్యముగల సైకిళ్లు ఎక్కువగా లభించగలవు

బి. ఎస్. ఎ. సైకిళ్లు మరియు మోటారు సైకిళ్లు

బి.ఎస్.ఎ. సైకిల్స్ లి. ఇంగ్లాండు.

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో ఆయించి సీళ్లువేసి పంపిన జేమీమహిమచే ఫలితములు వ్రాసి మీసీళ్లకవరుతో పంపుటకు రు 2/- సంవత్సరఫలితం నెలలవారీ రు 3/-.
పండిత నేమాని సోమేశం శర్మ, కాకినాడ.

LEPROSY & LEUCODERMA.
Acute or chronic - partial or all over the body how long and what causes, cured radically and permanently in four weeks by our safe, sure, world-wide reputed and tested Herbal home-treatment, Guaranteed cent percent success. Particulars on request, KAMALA WORKS(A.P.), Panchpota, Bengal.

వేలము అమ్మకము

సముద్రమువల్ల నష్టపడియున్న దక్షిణ ఆఫ్రికా వాటిల్ బార్కు (South African Wattle Bark) సుమారు 5000 ల బేళ్లు వీలైన లాట్లుగా మద్రాసు హార్బరులో సౌత్ క్వేకు దక్షిణమున బ్లాక్ హౌసులో 18-8-45 తేది శనివారం ఉదయం 10 గంటలకు బహిరంగ వేలములో అమ్మబడును.
గ్యాలీ అండ్ కో,
లాయిడ్సు ఇన్సురెన్సు & గవర్నమెంటు ఆక్షనర్లు, మౌంట్ రోడ్డు-మదరాసు.

500 పౌనులు బహుమానం
24 గంటలలో మీకు యౌవనం

"ఆటోజెన్" (విటమిన్ టానిక్) మూలంగా స్త్రీ పురుషులు, వారి మామూలు వయస్సు కన్న 15 మొదలు 20 ఏళ్ళు తక్కువ వయస్సు వారివలె కనిపిస్తారు. అట్టి యౌవనోత్సాహాన్నే అనుభవిస్తారు. శక్తిహీనత, రక్తం చెడిపోవడం, మనస్సు శరీరం అలసటచెంది వుండడం. మొదలైన పరిస్థితులలో దీనివలన మంచిగుణం కనిపిస్తుంది. ఆకలి పుట్టుతుంది. వారంరోజులలోనే శరీరం తూనిక 5 మొదలు 10 పౌనులు హెచ్చుతుంది. కపోలములపై అరుణరేఖలు ఉద్భవిస్తాయి. మీకు మంచి రీవిస్తుంది. ముఖం కళకళలాడుతుంది. యౌవనదశలో వలె మీ ధర్మం మృదువుగా వుంటుంది. ఆటోజెన్ మీ చూపులను ఆకర్షవంతం చేస్తుంది. బుగ్గలకు పెదవులకు అరుణకాంతి కలుగుతుంది. నెరసిన వెంట్రుకలు శాశ్వతంగా నల్లబడుతాయి. వృద్ధులకు కొత్తగా దంతాలు వస్తాయి.

"ఆటోజెన్" పరిశోధనార్థం స్విట్జర్లాండులో క్రుంగి కృశించిన శతవృద్ధునికి ఇచ్చి చూచారు. ఒక నెలలోపున ఈ దివ్యౌషధం ఫలితంగా అతనికి 30 ఏళ్ళవానికి గల ఆరోగ్యం యౌవనం చేకూరింది. ఇటీవల ఆత డొక యువతిని వివాహం చేసుకున్నాడు. హాలీవుడ్‌లోని నటీనటులు 80, 90 ఏళ్ళుగలవారైనా ఈ ఔషధం మూలంగా యౌవనం సంపాదించి, అత్యంతోత్సాహంతో రంగస్థలంపై నటిస్తున్నారు. యౌవనదశలో స్త్రీలు "ఆటోజెన్"ను ఉపయోగిస్తే, జీవితాంతంవరకు వారు యౌవన సౌభాగ్యాన్ని కాపాడుకోగలరు. ఆచే రీలిగా పురుషులు యౌవనదశలో దీనిని వాడినచో, చిన్నవయసులో వృద్ధత్వ లక్షణాలు రావు. తలవెంట్రుకలు నల్లబడుతాయి. ముఖం వికసిస్తుంది, ఆరోగ్యం, బలం చేకూరుతుంది. అసలు వయసుకన్న ఎన్నోయేళ్ళు చిన్నవారివలె కనిపిస్తూ, యౌవనానందం అనుభవిస్తారు.

"ఆటోజెన్" ఒకసారి చాలాసేపు ఒక గాజుపాత్రలో వుంచినమీదట ఆ పాత్రను ఎన్నిసార్లు గట్టిగా కొట్టినప్పటికి అది నిజంగా విరగనేలేదు. ఇంగ్లండులో వేలకొలది ప్రజలు దీనిని పరిశోధించారు ఇది ప్రస్తుతం ఇండియాలోకూడా దొరుకుతున్నది. వెంటనే మీరు "ఆటోజెన్"ను వాడండి. దానిప్రభావం, ఫలితాలు మీకే తెలుస్తుంది మీరు ఈ టానిక్‌ను సేవించేముందు మీ శరీరం తూనిక తెలుసుకొండి. మీ ముఖాకారం ఏరీతిగా వున్నదో అద్దంలో చూచుకొండి. ఒక్క వారంరోజులు గడిచినతరవాత మళ్ళా మీరు అద్దంలో చూచుకొండి. అప్పుడు "ఆటోజెన్" మూలంగా కలిగిన ముఖవికాసాన్ని సత్ఫలితాలను మీరు గుర్తిస్తారు.

"ఆటోజెన్" ఇండియాలో వ్యాప్తం చెయ్యడంకోసం, కొద్దికాలంవరకు దాని ధర రు. 5/- మాత్రమే. అటుతరవాత, దానిని అసలుధర రు. 30/- చొప్పుల అమ్ముతాము. యుద్ధపరిస్థితి మూలంగా సరకు పరిమితంగానే లభిస్తుంది. రేపటికి ఎంతో ఆలస్యమైపోవచ్చు కావున నేడే ఆర్డరు ఇవ్వండి.

గ్యారంటీ:- మేము కనిపెట్టిన ఈ అద్భుతౌషధం శక్తివంతమైనదికాదని ప్రజలలో ఏ శాస్త్రజ్ఞుడుగాని, వైద్యుడుగాని నిరూపించగలిగితే, అతనికి 500 పౌనులు రొక్కపు బహుమతి ఇస్తాము.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే జరపాలి.

OTOGEN LABORATORIES (ENGLAND)
27, NICHOLSON ROAD : : LAHORE

ప్రసిద్ధ కెమిస్టులవద్ద, స్టోర్స్‌లోను అమ్మబడుతుంది.
స్టాకిస్టులు:-ఆల్‌బట్ అండ్ కంపెనీ, కెమిస్ట్స్, మౌంట్‌రోడ్డు, మద్రాసు.
ది మౌంట్ ఫార్మసీ, మౌంట్‌రోడ్డు, మద్రాసు.
ది శేషమహాల్ ఫార్మసి మార్కెట్ ప్రాంగణం, బెంగుళూరుసిటీ.

ఇదివరకెప్పుడూ చూడని ఘోరమైన ప్రమాదము

'ఫ్రీ ఇండియా' పాలసీ
ఆ నష్టమును
పూడ్చగలదు

"ఎడుదుమళ్లగా దీకొని రెండు కార్లూ పూర్తిగా నాశనమయినాయి. ఆ దృశ్యం జ్ఞాపకందస్తే రంపరమెత్తుతుంది."

రోడ్డుమీద అపాయం వేచివుంటుంది. ఏపాటి పొరపాటు జరిగినా, అజాగ్రత్త కలిగినా, ఎవరు కొంతైం నిర్లక్ష్యంగావున్నా తీరని నష్టం సంప్రాప్తించవచ్చును. మీ కారును ప్రమాదంనుంచీ, మూడవ పార్టీ రిస్కులనుంచి భీమా చేయించుకోండి.

గత పదిసంవత్సరాలకాలములో ఫ్రీ ఇండియాగా ఉన్నతికి రావటానికి కారణం నిర్వాహకుల శ్రద్ధాసామర్థ్యాలేకాక, పాలసీదార్లకు కంపెనీ ఇచ్చే సేవాసంబంధములకూడానూ, తేలికైన మరతులున్నూ, క్లెయిములు శీఘ్రముగా పరిష్కరించటమున్నూ మీరు చేయగలసేవ; మా ఆదాయవ్యయాల వ్యత్యాసమున్నూ, వసూలు కాబడని షేర్లమొత్తమున్నూ కలిసి రూ. 45 లక్షలున్నవి, ఇదే పాలసీదార్లకు సంరక్షణ.

పరిష్కరించిన క్లెయిముల మొత్తము రు 38,04,000 లు.

అధ్యక్షులు: జస్టిస్ సదంపట్ సింఘానియా.
మానేజింగు డైరెక్టరు: ఎస్. వి. భార్గియా, ఎఫ్.ఎస్.ఐ.

జీవితం, అగ్ని, మోటారు, నావికా మొదలైనవి

మదరాసు బ్రాంచి: 11, లింగిచెట్టిస్ట్రీట్, పి. టి. మదరాసు.

రవీంద్రనాథుని స్తుతించుటకు గాని, ప్రశంసించుటకుగాని నేనంత యోగ్యుడను కాను. వాస్తవమునకు వారిని వర్ణించుటకు పొగడుటకు సరిపడే మాటలే నాలో కానరావు. ఆ సరస్వతీదేవి ప్రసాదించిన వారిని విలువలేని నా కరకుమాటలతో ప్రశంసించుటకు నాకు అధికారం అసలే లేదు. [కాని యీనాటివరకు మానవభావ మనలోని భావాలను ప్రస్ఫుటం చేసుకొనుటకై ఒక అసంపూర్ణ సాధనంగా ఉపకరిస్తూ వచ్చింది.]

రవీంద్రనాథ ఠాగూరు ప్రపంచమంతటా మహాకవుల హోదాలో ప్రఖ్యాతిపొందిన వారు. కాని వారు యింకా అంతకన్న మెత్తయిన అంతస్తుపై నుండేవారనీ, కవిశ్రేష్ఠులలో మరింత గొప్పవారేననీ నా అభిప్రాయం. వారి కథలకన్న, గీతాలు పరిమాణరూపమునందయి తేనేమి, సౌందర్యపుష్టిలోనైతేనేమి, జనానీకమును అత్యధికము ఆకర్షితులగా జేస్తున్నవి. వారి కవిత్వమును నేటి ప్రపంచమునందుండే మహాకవులతోను, పురాతన యుగాలలోని వాల్మీకాది ఉత్కృష్ట కవీశ్వరులతోను, సరిపోల్చవచ్చును. నాగరికత చిగురించిన ప్రారంభ దినాలనుంచి రచించిన యితర గీతములన్నీ వారి గీతాలతో సరిపోల్చవలె నంటే ఆగజాలవు. వారిగీతాలు అనుపమాద్వితీయములు. రవీంద్రుడొక గొప్ప గురుదేవుడు—గొప్ప ఆదర్శజీవి—ఒక గొప్ప గ్రంథకర్త—ఒక గొప్ప నాటకలేఖకుడు—ఒక గొప్ప చిత్రకారుడు — ఒక గొప్ప గాయకశిఖామణి—ఒక మహావక్త — అన్నీ వారే. వాస్తవమునకు వారిని "ఒకటిలోనే సమస్తంగాను," "సమస్తంలోనే సమస్తంగాను" "సమస్తానికే యింకా సమస్తంగాను" పరిగణించవచ్చును. నావంటి వ్యక్తి అభిప్రాయం యింక అదీయిదీ అని వర్ణించడంకన్న వారు ఒక సంపూర్ణ శాంతిమూర్తి అని, మహాగురుదేవులని అనడంమేలు. వారు కేవలం ఒక్క శాంతినికేతనమునకూ, భారత చైనా దేశములకేగాదు. యీ లోకమునకే గొప్ప గురుదేవులు. ఇంకా యీనాడుకూడ జీవించియే ఉన్నారు. సర్వదా అమరులుగానే ఉంటారు.

చైనా దేశీయులు ఆదినుంచీ రవీంద్రనాథ ఠాగూరును, మహాత్మా గాంధీజీని, వర్తమాన భారతవర్షానికి బుద్ధస్వరూపాలగా భావించుకొంటున్నారు. 1942 లోని రవీంద్రనాథుని చైనా యాత్ర చైనాదేశ చరిత్రలో నొక మహత్తర ఘట్టం. సుమారు ఒక శతాబ్దమునుంచి నైతికవాదులయిన పశ్చిమాయుల శోభా వైభవాలతో మత్తెక్కి నిద్రపోయినచైనా రాష్ట్రపు ఆత్మను వారు మేలుకొల్పారు. రవీంద్రనాథుని యీ చైనా యాత్ర యే చైనాలో నవీనముగ జేపడిసిన రాష్ట్రీయ సాంస్కృతిక ఆందోళనకు అమితంగా ప్రోత్సాహము కలుగజేసింది. వారికిచైనా రాష్ట్రము ఆదరపూర్వకముగా 'చుచేన్ తాన్' అనే బిరుదుయిచ్చింది. భారతవర్షాన్ని ప్రాచీన చైనాయందు 'చు' అని పిలిచేవారు. దానినే 'తియెన్‌చు' అని కూడ అనేవారు. 'తియెన్‌చు' అంటే స్వర్గరాజ్య మన్నమాట. 'చేన్ తాన్' అంటే ఒకానొక బౌద్ధగ్రంథ ప్రకారం చైనా దేశమునందలి పురాతన భారతీయుడని అర్థం, "చేన్" అంటే మెరుపు. "తాన్" అంటే సూర్యోదయం. 'చేన్ తాన్' రెండూకలిపి తీసుకొంటే సూర్యుడు జన్మించేదేశమనీ, లేక తూర్పు రాజ్యమనీ అర్థం. పూర్వం భారతఖండము చైనాను యీ పేరుతోనే పిలుస్తూ ఉండేది. కాని చైనావారు రవీంద్రనాథునికొసంగిన యీ బిరుదులో గల అభిప్రాయం మెరుపు తీగవలె మెరిసిపోతూ కనులు మిరుమిట్లు గొలుపునట్లు ఉదయించుతూ ఉన్న సూర్యభగవానుడనిఈ విధంగా 'చుచేన్ తాన్' అనేమాడు ముక్కల్నీ కలిపి తీసుకుంటే రెండు విధాలగా భావించవచ్చును. (1) భారతదేశానికి మెరుపువలె ధగద్ధగాయమానంగా మెరుస్తూ ఉదయించుతూ ఉన్న సూర్యభగవానుడు. (2) చైనా భారతదేశాల ఐకమత్యమునకు, సమ్మేళనమునకు చిహ్నముగా నున్న చరిత్రకారుడు. చైనావారొసగిన యీ బిరుదుల సంఘటన అంతటినీ, వారి జీవితచరిత్ర వ్రాసిన కవులు రవీంద్రనాథుని మనుగడలో నొకానొక సామాన్య విషయముగా భావిస్తారు. కాని యీ ఘటన రవీంద్రుని పట్ల చైనాదేశమునకు గల అపారమైన ప్రేమ, ఆదరం, భక్తి, శ్రద్ధలను వెలిబుచ్చుతుంది. ఇది రవీంద్రనాథునిపై చైనాదేశమునకు గల శ్రద్ధాంజలియే అనవచ్చును. రవీంద్రనాథ ఠాగూరు చైనాయాత్ర సందర్భంలో చైనావారువులు స్వర్గీయశ్రీమచ్చిరోహీ, డాక్టరు పంచిహో మొదలైన మిత్రులందరు యీ చారిత్రిక సంఘటనకొక జ్ఞాపకచిహ్నముగా "న్యూఇండియా మూవ్ సొసయిటీ" అనే సంస్థ ఒకటి స్థాపించారు. ఆమిమ్మట రవీంద్రనాథుని ప్రోత్సాహమున నావంటి జీవిచే నలకొల్పబడిన "చైనా యిండియన్ కల్చరల్ సొసయిటీ" (చైనా భారతీయ సాంస్కృతిక సమితి)యందు చైనా దేశపు విద్వాంసులు, మహాపురుషులు, యెందరెందరో సభ్యులుగా ప్రవేశించారు. ఈ సంస్థ రవీంద్రుని ఉదారభావాలను ప్రస్ఫుటతో మొనర్చడంలోచిరకాలం ఒక దృఢమైన జ్ఞాపకచిహ్నంగా ఉంటుంది.

గురుదేవుడు అమరజీవి
తాన్‌యున్‌షన్
అనువాదం:-సూరిశెట్టి సాంబశివరావు బాబ్జీ

ఠాగూరు ఒక్క భారతదేశమునకు, ఆసియాఖండమునకే గాక సమస్తప్రపంచమునకు మహాకవీంద్రుడు. మరణించిన మహాత్ములను వారివారి వర్షీయమృత్యుతిథిని బట్టిగాని, వారి జన్మదినము ననుసరించిగాని సన్మానించడం మనలోగల ఆచారం. గొప్పవారు తమతమ బాహ్యశరీరములను పూడ్చివేయుటతోడనే చనిపోరనీ, వారిరచనల మూలంగా లోకం వారిని సదా తలంచుచు అమరస్వరూపములగా యెంచుతుందనీ, దీనిలోని సరళతమమైన ఉద్దేశం. ఈవిధంగానే గురుదేవుడు యీనాడు శరీరంతో మనమధ్య కనుపించకపోయినా, ఆయన తన కవిత్వంద్వారా సర్వదా అమరులుగానే ఉంటారు. ప్రతి యేడాదీ, యీకవి తలంపులతో పవిత్రమవుతూనే ఉంటుంది.

విశ్వవంద్యబాపూజీ.

ఆయన మనకొసంగిన ఆయమూల్యవరమును మనం అతి జాగరూకతతో దాచుకుందాం. ప్రతిభారతపుత్రుడూ గురుదేవుని ఆదర్శాలకు జ్ఞాపక చిహ్నాలగానున్న విశ్వభారతి శాంతినికేతనములను మరింత వృద్ధిపరచి తగిన సహకారంయిచ్చి తోడ్పడడం తన కర్తవ్యముగా భావిస్తాడని నాకు దృఢవిశ్వాసం ఉన్నది.

పండిత జవహర్లాల్.

నేను స్వర్గీయ గురుదేవుని 1927 లో సింగపూరునందు కలుసుకొనగలిగాను. వారు 1924 లో జైనాకు దయచేసిన సమయానికి నేను నా దేశమునందుండక పైదేశములకు పోవలసివచ్చింది. నేను మొట్టమొదటిసారి వారిని సింగపూరులో కలుసుకొనగానే వారితో పరిచయం కలిగింది. ఇంతకుముందు వీరిచైనా యాత్రవర్ణనలు, చైనాభాషయందు వారిచ్చిన ఉపన్యాసములు, అతిథ్యాసంగా చదువుతూ ఉండేవాడను. నేను వారు రచించిన కొన్ని యింగ్లీషుగ్రంథములను వారిచైనా అనువాదములను చదివాను. ఇవన్నీ నాలో మరింత ఒత్తిడి గలుగజేసినవి. భారతదేశము బౌద్ధమతానికి జన్మస్థాన మనుటవల్ల దానిని బౌద్ధమతంలో ఒక విద్యార్థి హోదాలోనున్న నేను యెక్కువగా ప్రేమిస్తాను. ఇంకా అనేక శతాబ్దాలనుంచి చైనీయులు దీనిని స్వర్గరాజ్య మని పొగడుతూ ఉండేవారు. నేను రవీంద్రనాథుని చూడగానే వారిలో భారతజాతీయ ఆత్మతాలూకు ప్రతినిధిని ప్రత్యక్షంగా కనుకొంటగలిగాను. ఒక యేడాది పిదప 1928 లో నేను మొదటిమారు శాంతినికేతనానికి వచ్చాను. అటుపిమ్మట రవీంద్రనాథుని చాల గ్రంథములను వారి సమక్షంనుంచే చదివి వారి మహత్తర శక్తిని గ్రహించుకొనగలిగాను. వారు యీ మహత్కార్యాన్ని చేయ సంకల్పించుకొని ఆ భారం తన నెత్తిపైని బెట్టుకున్నారో దానికి ప్రత్యుపకారంగా నేను నా శరీరమంతటిని మెల్లమెల్లగా వారిపాదాలపై సమర్పించివేశాను. చైనాదేశం భారతదేశం ఈ అక్కచెల్లెళ్లిద్దరూ సార్వభౌమికశాంతిని, సర్వమానవసోదరభావాన్ని స్థాపించుటకై కలసిమెలసి సట్టుబట్టి పనిచేయవలెనని నా వినయపూర్వకమైన అభిప్రాయం. ఈ ఉద్దేశము. మన సాంస్కృతిక సహకారము, అన్యోన్య సహాయము పల్లనే నెరవేరగలదు. ఒకప్రక్క మనం అనేక శతాబ్దాలనుంచి తెగిపోయిన మన ప్రాచీన చరిత్రాసంబంధాన్ని మళ్లీ పునఃస్థాపితంచేసుకుని రెండోప్రక్క యీ రెండుదేశాల ఐక్యత, ప్రేమలతోకూడిన స్నేహాన్ని ఒక ఉదాహరణగా యెదుటనుంచుకొని కఠినకర్కశ భయంకర యుద్ధాలమధ్య చిక్కుకొనిపోయిన ప్రస్తుత ప్రపంచానికొక ఆశా సందేశాన్ని యిచ్చి ఒక నూతన సాంస్కృతిక సంబంధాన్ని స్థిరపరచుకుందాం. గురుదేవుడైన రవీంద్రనాథ ఠాగూరు యీ ఆశక్తిచిహ్నం—ఈ ఉద్దేశాలకే కేంద్రం. అందువలన నాసేవలను వారికే అంకితం గావించాను. వారి భావాలను ప్రదర్శించడంలో నయితేనేమి, వారిని సర్వకాల సర్వావస్థలయందు కనిపెట్టుకుని నిరీక్షించడంలో నయితేనేమి, వారి జీవితాంతం వరకు వన్నువినియోగపరచుకోగలిగిన భాగ్యవంతుడ నయాను. ఇక ముందుకూడ నా జీవితం నిశ్చలమైపోవునందాక వారి ఆదర్శాల ఆధ్యాత్మిక ప్రకాశంలో సేవచేసుకుంటూ ఉంటాను.

మృత్యువు అనేది జీవితమునందు స్వాభావికమైన (Natural) ఒక మార్పుఅని, ప్రకృతిపథంలో మృత్యువూ, జీవితం, రెండూ అత్యావశ్యకములయిన స్థితులనీ మనకు బాగా తెలుసును. ఈ లోకము నందు జన్మించిన ప్రతిజీవీ నిశ్శంకగా మరణించుతుంది. గుసుక మసం వారికై విచారించుటకు గాని, శోకసూచకకార్యాలు జరిపించుటకుగాని, అవసరము లేనేలేదు. కాని అది కేవలం నైచాంతికవిషయం మానవుల్లో పుట్టియినామస్థులే. భావాలు, ఆలోచనలు లేనిదే మానవజీవితం గడచనేగడవదు. విశ్వప్రియ గురుదేవుని మరణానంతరం యీ విషయం విశేషంగా గ్రాహ్యమవుతుంది. మా అందరికన్న గురుదేవునితో యెక్కువ సన్నిహిత సంబంధముగలవా రందరూ శోకితులై మర్మాఘాతులయినారు. పండిత జవహర్లాల్ నెహ్రూ గురుదేవుని యేకైకపుత్రుడగు శ్రీ రతీంద్రనాథునిపేర తన శోకసందేశాన్ని పంపుతూ—"గురుదేవుని మరణం మూలంగా ఆయన మహాప్రతిభ, మహావ్యక్తిత్వం అనే ఛాయాల్లో పెరిగి పెద్దయిన మనం-ఆయన అమూల్యమైన కృతులతో మయిమరచిపోయిన మనం యీనాడు అసహాయులమై చీకటిలో మళ్లీ పడుతున్నాం" అని వ్రాశారు. భారతదేశమంతా వారికై దుఃఖాన్ని వెదజల్లింది. ఇంతేకాదు. వారికై అఖండప్రపంచమే శోకాశ్రులను రాల్చింది. కాని ఒక్క దుఃఖాన్ని వెల్లడించుటతోను, సానుభూతి సభలు జరిపినంత మాత్రాన, వారిపేర పోటీపరీక్షలు పెట్టి విశేషమైన మార్కులు సంపాదించుటతోను, సరిపోదు. మనం యింకొకటి కూడా చేద్దాం. సర్వదా మనం వారి ఆదేశాల్నీ, సిద్ధాంతాలనూ మన హృదయాల్లో అంకితం చేసుకుందాం. వారి నొక ఉదాహరణగా నుంచుకుని మన మనస్సులను క్రమ వనవాలతో నిర్మలపరచుకుందాం. మనకొరకు-యీ సమస్త లోకంకొరకు-వారు తమ ఉత్తరాధికారిగా వదలిపోయిన గొప్ప వస్తువు వారి ఆదర్శాలకు, ఉన్నతశాలకు జ్ఞాపక చిహ్నంగాఉన్న ఆశాంతి నికేతనపు 'విశ్వభారతి' విశ్వ విద్యాలయమే. అందుచేత వారొసగిన యీ మహావరాన్ని అభివృద్ధికి తీసుకొని రావడం, దానిని మరింత యెక్కువగా ఆదరించడం, దాని కీర్తి లోకంలో నలుదిశలందూ వ్యాపింపజేయుడం-యీ కార్యాలన్నీ నిర్వహించవలసిన బాధ్యత కేవలం ఒక శాంతినికేతనములో నున్న వారిదే గాదు. ఈ ఒక భారతదేశానిదేగాదు. సమస్త ప్రపంచానికీ వారికై యొనరించవలసిన కర్తవ్యం యిదే.

శ్రీరవీంద్రులు

రవీంద్రనాథటాగూరు కవివరేణ్యుడు 1861 వ సంవత్సరములో జన్మించినాడు. మహర్షి దేవేంద్రనాథటాగూరు కవగొట్టు కొమారుడు. వంగదేశములో వీరి వంశము మహాప్రసిద్ధమయింది.

ఈయన ఠాత ద్వారకనాథటాగూరు కించుక శతాబ్దారంభములోనే ఇంగ్లీషు మొదలయిన వివిధ పాశ్చాత్య భాషల నభ్యసించి మొట్టమొదట సముద్రయానము చేసిన భారతీయుడు.

రవీంద్రుడు నాటకములు-గేయనాటకములు మొదలయినవి 38 సంపుటములు వ్రాసినాడు. కథలు-నవలలు 19 సంపుటములున్నూ సాహిత్యము-కథలు-రాజకీయములు మొదలయిన వివిధ విషయములు 50 సంపుటములున్నూ రాజకీయ విషయాలమీద 35 గ్రంథాలున్నూ ఆయన రచించినాడు. ఇవి గాక 3000 గేయాలనున్నూ రచించినాడు. ఆయన ఏది రచించినా మొదట స్వభాషా వంగభాషలో వ్రాసేవాడు. అది వంగదేశములో ప్రచారము అయిన తరువాత ఇంగ్లీషులోకి తర్జుమా చేయడమో చేయించడమో చేసేవాడు.

ఆయన కావ్యము "గీతాంజలి" అనేది 1912 వ సంవత్సరములో ఇంగ్లీషులోకి తర్జుమాచేసి ప్రకటించినాడు. 1913 వ సంవత్సరములో నొబెల్ బహుమానము ఆ గ్రంథానికే వచ్చింది. ప్రపంచ వాఙ్మయములో అది పరమోత్తమ కావ్యముగ పాశ్చాత్య సాహితీ వేత్తలు గణతించినారు.

టాగూరుకు చిన్నవయస్సులో బడిలో చదువు అంతగా అబ్బలేదు. పెద్దల అభిప్రాయాన్ననుసరించి విద్యాభ్యాసానికి ఇంగ్లాండు పోయినాడు. అక్కడను అది అంతంత మాత్రముగానే ఆయన్ను ఆకర్షించింది.

అందువల్లనే కాబోలు ఆయన వంగదేశములో బోల్పూరు అనే ప్రదేశములో చిన్న పిల్లల విద్యాభ్యాసము కోసము శాంతినికేతనము అనే పాఠశాలను ఆరంభించినాడు. అది అచిరకాలములో (అనగా 1921) అంతర్జాతీయ విశ్వవిద్యాలయముగా మహాప్రసిద్ధము అయింది.

టాగూరు భూభాగములో అన్ని ప్రాంతాలా సంచారము చేసినాడు. ఆయనను గౌరవించని దేశములేదు.

ఆయన ప్రతిభావిశేషానికి సహజ పాండిత్యానికి కలకత్తా, ఢాక్కా, బెనారస్ విశ్వవిద్యాలయాలవారు బిరుదులు యిచ్చి గౌరవించినారు.

68 సం॥ వయస్సు చెల్లిన తర్వాత ఆయన బుద్ధిచిత్రలేఖనము మీదికి పోయింది. చిత్రరచన ము చేసినాడు. ఆయన చిత్రాలు మాస్కో, బర్లిన్, న్యూనిక్, పారిస్, బర్మింగ్‌హామ్, న్యూయార్కు పట్టణాలలో ప్రదర్శితములైనవి.

రవీంద్రవర్ధంతి

కనుమూరు

యలమంచిలి కృష్ణమూర్తిగారి అధ్యక్షతను సమావేశం జరిగింది. యలమంచిలి బాలగోపయ్యగారు మాట్లాడారు.

చల్లపల్లి

టి. భాస్కరరావుగారి అధ్యక్షతన జరిగిన సభలో వెలివెల వెంకట సుబ్బారావుగారు ఉపన్యసించారు.

కర్నూలు

యువజనసంఘం, విద్యార్థి ఫెడరేషనులవారు జనాబ్ మహబూబ్ అలీసాహెబ్‌గారి అధ్యక్షతన సభచేశారు. కె. ఎన్. పసుపతి, జనాబ్ గజన్‌ఫర్ అలీ, శ్రీ గిరిరావు, సుందరేశయ్యర్, శ్రీమతి డి. బాలసుందరం, సుర్ర వెంకటరెడ్డి, జనాబ్ ముస్తఫాహుస్సేన్ మన్‌వర్ బేగ్‌గారలు మాటలాడారు.

అనంతపురం

సి. డి. కాలేజి లిటరరీ యూనియన్ వారు ఆర్. హెచ్. పి. కోల్‌మన్‌గారి అధ్యక్షతనుసభ జరిపారు. కె. సంపద్గిరిరావు [బెంగుళూరు సేమనల్ కాలేజీ ప్రిన్సిపాల్] గారు రవీంద్ర సాహిత్యం మున్నగు విషయాలపై మాట్లాడారు. రవీంద్రుని నాటకాలలోని కొన్ని దృశ్యాలు ప్రదర్శింపబడినవి.

నిడదవోలు

సరస్వతీ పుస్తక భాండాగారమువారు నిడదవోలు వెంకటరావుగారి అధ్యక్షతన సభచేశారు. సుబ్బారావుగారు రవీంద్ర గీతములను గానంచేశారు. తల్లాప్రగడ ప్రకాశరాయుడు, లూథరు, మల్లిమడుగుల జగన్నాథరావు, కాళీపట్నపు కొండయ్య అయూబ్‌ఖాన్ మున్నగువారు రవీంద్రుని ప్రతిభా విశేషములనుగురించి ఉపన్యసించారు.

విశాఖపట్నం

దివాకర్ల వేంకటావధానిగారి అధ్యక్షతన ఆగస్టు 7 న వర్ధంతి కమిటీవారు హిందూ రీడింగురూములో సభచేశారు. వారణాసి సూర్యనారాయణమూర్తి, తెన్నేటి శంకరనారాయణమూర్తివై విజయకుమార్‌గారు ఉపన్యసించారు.

ఆర్. శ్రీనివాసరావుగారి అధ్యక్షతన మిస్ ఏ. వి. యస్ కాలేజిస్టూడెంట్స్ యూనియన్ వారల కాలేజిలో సభచేశారు. ఆర్. సుబ్బయ్య, డి. రామరావు మున్నగువారు ఉపన్యసించారు.

గుంటూరు

గాంధిపార్కులో రవీంద్ర వర్ధంతిసభ జరిగినది. వావిలాల గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతవహించారు. పులుపుల శివయ్యగారు మాట్లాడారు.

హిందూ కళాశాలలో బుద్ధిరాజు రామచంద్రరావుగారి అధ్యక్షతన విద్యార్థి కాంగ్రెసువారు సభచేశారు. నూరేమండ రామరావు, సూరంపూడి శ్రీహరిరావు గారలు ఉపన్యసించారు.

రవీంద్రుని రాజకీయాదర్శాలు
(శచీన్ సేన్)

మన రాజకీయాలలో ఒక విధానంకాని ఒక సమన్వయంకానీ లేదు; అంతటా విరోధోక్తులే. విజాతీయ ప్రభుత్వాన్ని ఖండించి ఖండించి ఆలసి పోతున్నాము. ఈ నిరసనలో గొంతుఎంతో ఖంగునమోగితే అంత పొగడ్త.

కాని మన ప్రస్తుత రాజకీయాల పరమార్థము సరిపాలకుల అనుగ్రహము యాచించటమేనని తుట్టతుదకు తేలుతోంది. ఇట్టి రాజకీయోద్యమంవలే రవీంద్రునికి ఉత్సుకతలేదు. మనుష్య బాంధవ్యాలలో పరస్పరమూ గౌరవ ముండవలెనని వారి విశ్వాసము.

శక్తియొక్క ఔద్ధత్యాన్ని వారు నిరసిస్తారు. సర్వజాతులమధ్య ఐక్యతను సమకూర్చి ప్రపంచమంతటా శాంతి అవిసంవాదాలను స్థాపించడమే సభ్యతయొక్క పరమార్థమని వారెరుగుదురు. లోభద్వేషాలు మానవుని ఆత్మను లినపరచెడి విషసూపాలని వారి నమ్మిక. రవీంద్రనాథ్ అరాజకతావాదికాడు; కాని, ఉత్తమజీవితానికి ఆవశ్యకమయిన పరిస్థితులను కల్పించి వానిని పోషించడం సమాజము (స్టేట్) యొక్క విధి అని విశ్వసించే వ్యక్తిత్వవాది కాకూరు. న్యాయసత్యాలకు పశుబలంతో అవినాభావసంబంధం కల్పించడానికి వారంగీకరించరు. నైతిక పరిశీలనలేకుండా ఇతరుల ఆజ్ఞలను శిరసావహించే వారికి నైతికవ్యక్తిత్వము శూన్యము. నైతిక పరిశీలన విధిని నిర్వర్తించక పోతే దాస్యానికి తలబగ్గవలసి వస్తుంది.

సాంఘిక సహకారంలో కాకూర్‌కు గాఢమైన విశ్వాసము. తోటి వారితో సంఘటన కలగకుండా ప్రత్యేక్తి తన స్వాతంత్ర్యాన్ని పొద్దులో ఉంచుకోవాలి. ఏదో ఒక శాసించే అంకుశానికి లొంగి పడి ఉండక, అంతఃప్రేరణ వల్ల జన్మించే సహకారి భావాన్ని అనుసరించి ప్రవర్తించాలి అని వారి అభిప్రాయము, సమాజము నొ. వారికి కలవృద్ధి ఆదర్శిక దృష్టి. ఈ దృష్టిమంచి మెలినినవే వారి రాజకీయాదర్శాలు.

సమాజము యొక్క అన్యోన్యయుత సంఘములో పూర్ణమైన బక్షణను సాధించడమూ, సమాజంలోతాను కేవలమొక వ్యక్తిని అని ప్రతివ్యక్తిచేత స్వీకరింపజేయడము. వీటికి హెగెల్ ప్రాధాన్య మిచ్చియున్నాడు. వ్యక్తియొక్క కానీ లేక ఒకకూటమి యొక్క కాని శ్రేయస్సు సమాజములోవి సంవాదము కానంతవరకే.

కాని రవీంద్రవాదే ప్రాముఖ్య మిచ్చినది దీనికి: వివిధ జాతులకు సహజమైనవారి వారి విభేదాలకు కావిచ్చి సాంఘికైక్యతను సాధించవలెను. ఈదృష్టిలో సమాజమే దైవముకాదు. ఏలననగా ప్రతివ్యక్తియూ తనకు సహజమైన ఉత్తమవిధాన సంఘమందు అభివ్యక్తమగుటయే ఈదృష్టికి ఆదర్శము.

సంఘంలో ఐక్యత సాధించడానికై సమాజాన్ని ఉపకరణంగా వాడవలచాడు హెగెల్. కాని మనుష్యులకు స్వతస్సిద్ధమైన సాంఘిక ప్రవృత్తియే తనంతట తానుగా ఈ ఐక్యతను సాధించవలెనని కాకూర్ విశ్వాసము.

భారతదేశంలోని సంఘసంస్థలలో మూర్తీభవించడానికి యత్నించిన ఆదర్శాలు రెండు అని రవీంద్రుని అభిప్రాయము.

(1) చిత్రకారులనూ, కావలవలనూ నియమించి మనుష్యుని వికసింపజేయుట.

(2) తోటివారి యెడ నిష్కల్మష ప్రేమవలపడుట.

ఈ ఆదర్శాలు సృష్ట్యాత్మకమైనవి: పరసేవ, ఆత్మ సమర్పణ ఇవి రెండూ రవీంద్రనాథ యొక్క సాంఘికాదర్శాలలోని చాలనశక్తి.

ఆగుమిక "సంఘసేవక సమాజము" (సోషల్ సర్వెంట్ సొసైటీ) యొక్క ఆదర్శాలు కాకూర్ ఆదర్శాల కనుగుణమైనవే.

కాకూర్ గారికి ఆదర్శ రాజ్యము లోని "నేషన్" మీద నిరాదరము. ఎందుచేతనంటే ఆ "న

ఆంధ్రపత్రిక

ఒడు లేయవి యొనరించిన, నరవర యప్రియము తన మనంబున కగు, దా
నొరులకు నవి సేయకునికి, పరాయణము పరమధర్మవతములకెల్లన్ (మహాభారతము.)

1945-వ సం॥ ఆగస్టునెల 12-న తేది ఆదివారము

జపాన్ సంధిసూచనలు

ఎనిమిది సంవత్సరములు చైనాతోనూ, దాదాపు నాలుగు సంవత్సరములు బ్రిటన్ అమెరికాలతోనూ ప్రచండయుద్ధమును సాగించిన జపాన్ నేడు "దాసోహం" అన్నది.

జపాన్ లొంగుబాటులో ఆకస్మికముగాని,ఆశ్చర్యముగాని ఏమీ లేదు. మార్గాంతరము లేదు కనుక "మికాడో" మిత్రరాజ్యాల శరణు వేడమని తన మంత్రివర్గమును ఆదేశించినాడు.

జపాన్ మరికొంతకాలము యుద్ధమును సాగింపగల స్థితిలో లేకపోలేదు. కాని పెరల్ హార్బర్ కాలము మారిపోయినది. మొదటి పూవులో సంపాదించిన దీవులు క్రమక్రమంగా చెయిజారిపోయినవి. మిత్రసేనలు జపాన్ దీవుల మీదకే కమ్ముకొని రాసాగినవి.

జూన్ మాసాంతమున అమెరికాసేనలు ఒకినావాను పూర్తిగా ఆక్రమించినవి. జపాన్ భూభాగమునకు ఏడువందల మైళ్ల లోపున ఉన్న ఈ దీవులనుండి జపాన్‌పై త్రివిధ దండయాత్రను ప్రారంభింప సమగ్రవ్యూహమున్నూ తయారైనవి.

జపాన్ పారిశ్రామిక కేంద్రములు ఇంచుమించు శిథిలములైనవి. చైనా, తదితర పసిఫిక్ ప్రాంతముల నుంచి సరఫరాలు రాగల అవకాశములున్నూ సన్నగిలినవి. దేశాంతరమున ఉన్న సేనలకునూ, జపానుకునూ సంబంధములు చాలాభాగము తెగిపోయినది.

అభిమన్యుని అవస్థలోపడినది. శరణువేడి శరీరమును దక్కించుకొనుటో లేక సర్వనాశనమునకు సన్నద్ధమగుటో తప్ప మరొక మార్గము లేదు.

ఈ స్థితిలో మిత్రరాజ్యము లొక కొత్త మారణయంత్రమును ప్రయోగించినారు. జపానుకున్నూ ఇట్టి అస్త్రము కలదనీ, కాని అమానుషమని ప్రయోగింప దలచలేదనీ జపాన్ అధికారులు తెలిపినారు. ఆటంబాంబునుంచి రక్షణలేకపోలేదని కూడా వీరు ప్రకటించినారు. ఇట్టి క్రియ, ప్రతిక్రియలవల్ల సర్వనాశనముకంటే వేరుప్రయోజనము లేదు.

రష్యా యుద్ధంలోకి దిగుటవల్ల జపాన్‌కు ఇంతవరకూ గల కొద్ది ఆశలూ అడుగంటి ఉండవచ్చును.

చైనాలోని జపాన్ సేనలు ఇటీవల విషమస్థితి నెదుర్కొనవలసి వచ్చినవి. రష్యా జోక్యమువలన చుంగ్‌కింగ్ యెనాన్‌ల ఐక్యత సాధ్యమయ్యే అవకాశం కనిపించినది. చైనాలోని అంతఃకలహములు ఇంతవరకూ జపాన్‌కు ఎంతో సహాయకారిగా నుండినవి. 1937 సంవత్సరములో చాంగ్‌కైషేక్ సేనలు కమ్యూనిస్టు సేనలతో చిక్కుకొని ఉన్న సమయములో జపాన్ సేనలు పీపింగ్ ఆక్రమణకు ఉపక్రమించినవి. అదే చైనా-జపాన్ యుద్ధ ప్రారంభం. అప్పట్నుంచీ చైనా గృహచ్ఛిద్రముల వినియోగించుకొని జపాన్ 1941 డిసెంబరు 7 వరకూ దురాక్రమణ సాగించినది.

అప్పటికి యూరప్‌లో హిట్లర్ ఏకచ్ఛత్రాధిపత్యము ఏర్పడినది. బ్రిటన్ చావు బ్రతుకుల మధ్య ఊగిసలాడుతూ ఉన్నది. రష్యా ఇప్పుడో, ఇంకొంచెం సేపటికో అన్న స్థితిలో ఉన్నది. అమెరికా తయారుగా లేదు. వాషింగ్‌టన్‌లో రాయబారాలు జరుపుతూనే మెరుపుయుద్ధం ప్రారంభించినది. జపాన్ ధాటికి ఎదురు ఉన్నదా అనిపించినది. ఆరుమాసములలో పసిఫిక్‌పై తన పతాకను ప్రతిష్ఠించినది. సింగపూర్, మలయా, ఫ్రెంచి-ఇండో చైనా బర్మాల నాక్రమించి భారత సరిహద్దున విడిదిచేసినది.

భారతదేశములో జపాన్, జర్మనీసేనలు కలుసుకోవచ్చును అని సైనికనిపుణులు తలంచినారు. స్టాలిన్‌గ్రాడ్‌వద్ద నాజీసేనల ఉపసంహారము ప్రారంభమైనది. బర్మారంగములోను మిత్రసైనిక సంచలనము అధికమైనది. క్రమేపి యుద్ధగతే పూర్తిగా మారిపోయినది.

మిత్రరాజ్యముల సంధిషరతులను అంగీకరించుటతో దాదాపు పదిహేను సంవత్సరముల క్రితము ప్రారంభమైన ఈప్రాచ్యయుద్ధము ముగిసిపోగలదు.

జపాన్ చక్రవర్తి భవిష్యత్తే ముగింపుకు అభ్యంతరమైనది. మిత్రనాయకులు పాట్స్‌డమ్ ప్రతిపాదనలలో ఉద్దేశపూర్వకముగానే "మికాడో" ప్రస్తావనను వదలినారు. ఉద్దేశము నెరవేరినది. చక్రవర్తే సంధిసూచనల ప్రతిపాదింపమని మంత్రివర్గమును కోరినాడు.

1931 వ సంవత్సరములో జపాన్ సైనిక దళములు "మంచూకో"పై దండయాత్ర సాగించిన తరువాత కొంతసేపటికిగాని ప్రభుత్వమునకు తెలియరాలేదు. ఈ సైనిక దురాక్రమణను నాగించువర్గములు పరిపాలనాయంత్రమును తమ కనుకూలముగ త్రిప్పుకొనకలిగినారు. ఇది సాధ్యమైనంతవరకూ ప్రాచ్యశాంతిని జపాన్ భగ్నం చేయగలుగుచునే యుండును.

జర్మనీ విషయంలో కంటే జపాన్ విషయంలో మిత్రరాజ్యాలు ఎక్కువ క్లిష్టసమస్యలను ఎదుర్కొనవలసి వుంటుంది.

అంత్యపరిష్కారానికివి ఏవీ అద్భుతగిలే అవకాశాలు కన్పించుట లేదు.

జపాన్ సంధిసూచనలు

1 వ పేజీ తరువాయి

వివిధ పక్షాలవారు యుద్ధపర్యవసానములు విరమించిన మీదట సమగ్రమైన లొంగుబాటు పత్రాలను తయారు చేసుకోడానికి మిత్రరాజ్య ప్రతినిధులు జపానుదీవులకు వెళ్లుతారని కూడా ఇతడే అంటున్నాడు.

జపాన్ ప్రతిపాదన

లొంగుబాటుకు తమ సంసిద్ధతను గురించి జపానువారు స్విస్, స్వీడిష్ ప్రభుత్వాలకు ఈ కిందిలేఖను పంపించి, దాన్ని అమెరికా, బ్రిటన్, చైనా, రష్యాలకు అందజేయవలసిందని కోరినట్లు అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్ వార్త తెలియజేస్తున్నది: "త్వరలో యుద్ధాన్ని ముగించి, ప్రపంచానికి శాంతి భిక్ష పెట్టాలనే జపాన్ చక్రవర్తి సర్వదా కాంక్షిస్తున్నాడు. ఈ ఉద్దేశంతోనే, రష్యా ద్వారా కొన్ని వారాలక్రితం సంధి ప్రతిపాదనలు జపాను చేయడం సంభవించింది. అప్పటి రష్యా జపానుతో తాటస్థ్యంగానే వున్నది. దురదృష్టవశాత్తూ, ఆ రాయబారాలు విఫలమైనవి. చక్రవర్తి ఆదేశానుసారం జపాను ప్రభుత్వం ఇప్పుడు ఈ కొత్త ప్రయత్నానికి దిగింది."

లొంగుబాటు హేతువు

జపాను లొంగుబాటుకు హేతుభూతమైన పరిస్థితులను గురించి రాయిటర్ మిలిటరీ వ్యాఖ్యాత జాన్‌కించీ ఈ విధంగా తెలియజేస్తున్నాడు. "మంచూరియా లో జనరల్ యమాడా ఆధ్వర్యంకింద జపానువారు పుంచిన క్వాంటంగ్ సైన్యం మొదట అనుకున్నంత బలీయమైనది కాదని ఎప్పుడు తెలియవచ్చిందో అప్పటినుంచే జపాను ఏ క్షణంలోనైనా లొంగిపోవచ్చునని అనుకున్నాము. జనరల్ యమాడా వయస్సు 63 సంవత్సరాలు. అక్కడ మంచూరియాలో 14 సైన్యదళాలను మాత్రమే జపానువారు వుంచారు. ఇంత స్వల్పసైన్యంతో 2000 మైళ్ల యుద్ధరంగాన్ని రక్షించవలసిన పరిస్థితి ఏర్పడింది.

బ్రిటన్, అమెరికాలకు కాకుండా ఒక్కరష్యకు మాత్రమే లొంగిపోవడం మంచిదని, చాలామంది జపాన్‌వారు అభిప్రాయపడి వుండవచ్చు. యూరప్ ఖండంలో జర్మనీ బ్రిటన్, అమెరికాలకు మాత్రమే లొంగిపోయి రష్యాతోమాత్రం యుద్ధంచేయాలని తల పెట్టింది. జపానువైఖరి జర్మనీ వైఖరికి విరుద్ధంగా వుండివుండవచ్చు. మంచూరియాలో జపాన్‌సేనలు ఒక్క రష్యాకు మాత్రమే లొంగిపోవట్లయితే అనేక ప్రధాన సంఘటనలు ఏర్పడడానికి అవకాశంవుండేది. రష్యన్ సేనలు మంచూరియా, కొరియా, దక్షిణ సఖాలిన్ భూభాగాలను ఆక్రమించేవి. నాయకత్రయ సమావేశంలో స్టాలిన్ కోరిందికూడా ఇదేనని తెలుస్తున్నది. ఉత్తర క్యూరైల్ దీవులలోకూడా కొన్నిటిని ఆక్రమించాలనే ఉద్దేశం రష్యాకు వున్నట్లు తెలుస్తున్నది. క్యూరైల్ దీవులలో కొన్ని వారి వశమైనట్లయితే, కామచట్కా ద్వీపకల్పానికి చెందిన పెట్రోపావ్‌లోస్క్ రేవుతో రష్యనులకు ప్రత్యక్ష సంబంధం ఏర్పడుతుంది.

జపాన్ దీవులను ప్రధానంగా అమెరికన్ సేనలే ఆక్రమించాలనీ, లాంఛనంగా ఇతర మిత్రరాజ్య సేనలు కొన్ని వుండాలనీ నాయకత్రయ సభలో అమెరికా కోరినట్లు తెలుస్తున్నది. ఫార్మాసాదీవిని, ఫార్మాసా దీవికీ, జపాన్ నడిగడ్డకూ మధ్యగావున్న దీవులను అమెరికా తన కింద వుంచుకోమని అభిలషిస్తున్నది.

మలయా ద్వీపకల్పాన్ని బ్రిటిషువారు ఆక్రమిస్తారు. ఇండో చైనా, డచ్చి ఈస్ట్ ఇండీస్ దీవుల భవిష్యత్తేమిటో స్పష్టపడలేదు. బ్రిటిషు, డచ్చి, అమెరికన్ సేనలు కలిసి డచ్చిదీవులను ఆక్రమించడం మంచిదని అమెరికా అభిప్రాయమైనట్లు తెలుస్తున్నది. ఇండో చైనాను మొదట బ్రిటిష్ అమెరికనులు కలిసిస్వాధీనపరుచుకొనవాలట.

జపాన్ లొంగుబాటుకు దారితీసిన పరిస్థితులు

జపాను బేషరతుగా శరణైనా వేడాలి లేదా తమ దేశం పూర్తిగా ధ్వంసం అయే స్థితికైనా సిద్ధపడాలి అని జపాను ప్రజలకు తెలుపుతూ చర్చిల్, ట్రూమన్, చాంగ్‌కైషేక్ గార్ల సంతకాలతో జులై 26-న పాట్స్‌డాం నుంచి ఒక అంత్యసందేశం ఇవ్వబడింది.

జర్మనీకి పట్టిన గుర్తతిని చూసి జపాను బుద్ధితో ప్రవర్తించాలనీ,లేకపోతే బ్రిటన్, అమెరికా, చైనా దేశాల సమష్టి బలమంతా జపాను సైనికబలాన్నంతనూ నిర్మూలించడానికీ, దేశాన్ని ధ్వంసం చేయడానికీ నియుక్తమౌతుందనీ ఆ అంత్యసందేశంలో ఉన్నది. మొదట జపాను ఆ సందేశాన్ని భాతర్ చేయలేదు.

ఆగస్టు 7-న అమెరికా ఓంప్రథమం 'ఆటమిక్' బాంబును హిరోషిమా ప్రయోగించింది. దానివల్ల కలిగిన ధ్వంసంతో జపాను దిమ్మతిరిగింది.

ఆగస్టు 8-న సోవియట్ రష్యా జపానుపై యుద్ధం ప్రకటించింది. ఇది మూలిగే నక్కపై తాటిపండు పడినరీతిగా పరిణమించింది.

ఆగస్టు 10-న జపాను సంధికి చేతులు జోడించింది.

జపాను లొంగుబాటుకు సిద్ధంగావున్నదనే వర్తమానం 10-వ తేదీ రాత్రి ప్రొద్దుపోయిన తర్వాతగాని తెలియరాలేదని రాయిటర్ విలేఖరివ్రాస్తున్నాడు. తాటస్థ్య వర్గాలద్వారా ఈవార్త అగ్రరాజ్యాలకు అందింది. మిగతరాజ్యాలతో సమాలోచనలు జరుగుతున్నవనీ, అంతకుమించి ఏవిషయాన్ని చెప్పడానికి వీల్లేదని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నాడు.

ఈసంప్రతింపుల ఫలితం యిక 12 గం.లో బయటపడవచ్చునని అమెరికన్ నాకాశాఖ ఉన్నతాధికారి అన్నాడు. ఒకినావాదీవిపై తొలిసంతకాలు జరగవచ్చునని సూచన చేసింది ఈప్రతినిదే.

పరాభూతమైన పిదప జపాన్ యెడల అమెరికా వైఖరి ఏవిధంగా వుంటుందో కూడా ఈప్రతినిధి ఇలా తెలియజేశాడు: "తమ చక్రవర్తి లేనిపక్షంలో జపానులో పూర్తిగా అరాజకపరిస్థితి యేర్పడుతుందనీ, ఆ క్రమితసేనలు అనేక చిక్కులను ఎదుర్కొనవలసివస్తుందనీ జపానువారు అభిప్రాయ పడవచ్చు. సవ్యమైన పద్ధతిలో పరిపాలన జరిగేవేళల శాంతియుతంగా జీవిత్రం గడిచే అవకాశం జర్మనులకంటే జపాను వారిలో ఎక్కువగా కనిపిస్తుంది."

చెదరుగా అక్కడక్కడ ఇప్పటికీ మిగిలివున్న జపాను సైనికులు పోరాటం సాగిస్తారా అని ప్రశ్నించగా, పోరాడవద్దని చక్రవర్తి ఆజ్ఞాపించినట్లయితే వారు పోరాడరనే తన అభిప్రాయమైనట్లు ఇతడు తెలియజేస్తున్నాడు. ట్రక్ నౌకాశ్రయంలో మిగిలివున్న జపాన్ సైనికులు పోరు సాగించేపక్షంలో వారు లొంగిపోయేటట్లు చేయడానికి ఒక్క ఏటంబాంబు చాలుననుకుంటాను.

10-వ తేదీ అర్ధరాత్రివరకూ జపాను రేడియోలో తిరిగి లొంగుబాటు ప్రసక్తే రాలేదు.

జపాను లొంగిపోయినట్లు అధికార ప్రకటన వెలువడినవెంటనే బ్రిటిషువారికి రెండురోజులపాటు జీతంమీద సెలవు ఇవ్వడమవుతుందని 11 వ తేదీ ఉదయం బ్రిటనులో ప్రకటించారు.

ఆంతిమ ఘడియలు

జపాను యుద్ధంలో అంతిమఘడియలు ఏర్పడినవి.

రష్యనులు దాదాపు 106 మైళ్లు పురోగమించి మంచూరియా నడిగడ్డపైకి చేరారు. అనేక జపాన్ పట్టణాలు రక్షణస్థానాలు రష్యనుల వశమైనవి.

జపాన్‌లో ఏవిధమైన ప్రభుత్వం ఏర్పడుతుంది?

లండన్, ఆగస్టు 10: దిగ్భ్రమ, అయోమయం కలిగించే పరిస్థితిలో జపానుప్రజలు ప్రస్తుతపు సైనికపాలనకుస్థానేవీ విధమైన కమ్యూనిజం వైపుకు మొగ్గవచ్చునని లోగడ జపానులో బ్రిటన్ రాయబారిగాఉన్న సర్ రాబర్టు క్లయివ్ ఇవ్వాళ 'డెయిలీమెయిల్'లో వ్రాశాడు.

జపానువారు స్వతహాగా ఒకరిచెప్పుచేతల్లో ఉండ దలిచేజాతి అనీ, అయితే తమలోనే తమకంటే అధికులకు వారు విధేయులుగా ఉంటారనీ, జర్మనీవారివలె అధికారంఉన్న ప్రతివారికీ లొంగరనీ అతడు వ్రాశాడు.

జపానువాళ్లు కమ్యూనిజం వైపుకు మొగ్గడం సోవియట్ రష్యా సాధించే విజయాలపై ఆధారపడుతుందనీ, బ్రిటను అమెరికాల పద్ధతిన ప్రజా పరిపాలనమా, సోవియట్ రష్యా పద్ధతిన కమ్యూనిజమా ఏదీ అన్నదే సైన్యంనుంచి విడుదలయే సైనికులు చర్చిస్తారనీ అతడు వ్రాశాడు.

సమాలోచనలు

జపాను లొంగుబాటు విషయమైనాల్గు అగ్రరాజ్యాల మధ్య సంప్రతింపులు 10 వ తేదీ సాయంత్రం, 11 వ తేదీ ఉదయము జరిగినవనీ, శనివారంనాడుకూడా జరగవచ్చునని అమెరికన్ విదేశ కార్యదర్శి బైరన్స్ సహచరుడు ఒకరు తెలుపుతున్నారు.

"కీలుబొమ్మ" చక్రవర్తి

వాషింగటన్, ఆగస్టు 11: జపాను బేషరతుగా లొంగిపోయి మిత్రరాజ్య అక్రమణాధికారుల పర్యవేక్షణ ఏర్పడినప్పటికీ, స్వదేశద్వీపసమూహాపై జపాను, అధికారానికి భంగమేదీరాదని పాట్సుడాం అంత్యసందేశంలో స్పష్టంగా వున్నట్లే కొంతమంది సూచిస్తున్నారు. ఇదివరలో యుద్ధనేతల అడుగులకు మడుగు లొత్తిన జపాను చక్రవర్తి ఇకమీద కూడా కేవలం కీలుబొమ్మమాదిరిగా వుండడానికి మిత్రరాజ్యాలు ఒప్పుకోవచ్చు. అతడు అధికారంలోవున్నంతమాత్రాన జపానులో జరగవలసిన ప్రజాస్వామ్య స్థాపన యత్నానికే యీభంగం రాజాలదని పలువురి అభిప్రాయం.

అమెరికా విదేశాంగమంత్రి జేమ్స్ బైరన్స్ ఈరోజు ప్రొద్దుకాలానే గబగబా వైట్‌హౌసుకు వెళ్లి ప్రెసిడెంట్‌ను దర్శించెడు. పత్రికావిలేఖరులు అనేక ప్రశ్నలు వేసినప్పటికి ఆయన వంటిని సమాధానాలు చెప్పలేదు.

కంట్రోలు పనికిరాదు

(1 వ పేజీ తరువాయి)

అగర్వాలా ఆరంభోపన్యాసము

నాగపూరు, ఆగస్టు 10: "ఈ దేశములో ఒక కోటిమంది చేనేత పారిశ్రామికులు ఉన్నారని చేనేత విషయములో నేను శ్రద్ధాసక్తులు చూపించడములేదు. హిందూదేశము మహోచ్చ నాగరికస్థితిలో ఉండడానికిన్నీ గ్రామజీవనములో ఒక రకమయిన బిజ్ఞానానికీ వారు తోడ్పడినారనిన్నీ భారతదేశ పునర్నిర్మాణానికి ఈ చేనేత పారిశ్రామిక సంఘము బలయుతము కావలసిఉన్నది అనిన్నీ శ్రీమన్నారాయణ అగర్వాలా చేనేత పారిశ్రామిక సమావేశము ఆరంభోపన్యాసములో చెప్పినారు.

"భారతదేశ పునర్నిర్మాణానికి గ్రామాలలో గృహపరిశ్రమల పునరుద్ధరణము జరుగవలెను. ఆ గృహపరిశ్రమలలో చేనేత చాలా ప్రాముఖ్యము అయింది. ఈ దేశము ఆర్థికముగా సుఖవంతముగా ఉండడానికి యీ పత్తికి సంబంధించిన పరిశ్రమఅంతా పునరుజ్జీవనము కావలెను. అందుకనే గాంధీమహాత్ముడు యీ పరిశ్రమనే ప్రధానముగా చెప్పుతున్నాడు. గ్రామాలలో గృహపరిశ్రమగా సాగవలె నంటున్నాడు.

చేనేత పారిశ్రామికుల దృష్టినుంచి ఆలోచిస్తే ప్రభుత్వమువారు తలపెట్టిన హాండ్‌లూంబోర్డు చేనేత పారిశ్రామికులకు అపకారము చేస్తుందికాని ఉపకారము చేయదు. అందువల్ల చేనేత పారిశ్రామికులు స్వయముగా వారిసంస్థను వారు నెలకొల్పవలెను. తమహక్కులను గవర్నమెంటువారు అంగీకరించేటట్లు చేయవలెను అని అగర్వాలా చెప్పినాడు.

దామెర్ల రమాకాంతరావు జాతీయ పతాకోత్సవం చేసినారు. ఆసందర్భంలో ప్రసంగిస్తూ "ఒకవైపునుంచి వస్త్రము ఎక్కువగా కావలెనంటున్నారు. మరొకవైపునుంచి ఇకనక్కరలేదు చాలునంటున్నారు. ఇది ప్రస్తుత ప్రభుత్వవైఖరి. ఇంతకన్నా విపరీతము మరొకటి లేదు. మిల్లుదారులను యింకా యెక్కువ నూలు తయారుచేయమని కోరలేరు. వడుకునూలును ఎక్కువగా వడకమని అయినా చెప్పలేరు. ఏమంటే అందువల్ల బ్రిటిషువారికిన్నీ మిల్లుదారులకున్నూ దెబ్బతగులుతుంది. పనికిరాని గుడ్డను మిల్లుదార్లు తయారుచేయడానికి ఒప్పుకొంటారు. ఆవిధముగా ఎంతోనూలు వ్యర్థముచేస్తున్నారు. ఈ చిక్కులలో చేనేత పారిశ్రామికులకు సగముపని అయినా దొరకడములేదు. ఈ స్థితిగనులలో నేతగుడ్డకు ధరలు కంట్రోలుచేయడానికి ప్రభుత్వము పూనుకొన్నది.

చేనేత అవసరమయినవన్నీ దొంగబజారు ధరలకు కొనుక్కోవలసినదే. ఆ ధరల నుంచి నేతగుడ్డ ధర యితరమయిన గుడ్డల ధరతో ఎంతమాత్రము ఎక్కువకాదు" అని చెప్పినారు.

కనిష్ఠవేతన ప్రమాణ మవసరము

సర్ ఆజీజుల్‌హుక్ ఆరంభోపన్యాసము

నాగపూరు, ఆగస్టు 10: "చేనేత పరిశ్రమ హిందూదేశములో తిరిగి ఆర్థికముగా ప్రాముఖ్యము కావడమే కాకుండా, విదేశాలకు కూడా పనికిరావలెనని మనము ఆశిస్తున్నాము" అని ఇండియా గవర్నమెంటువారి వాణిజ్య పారిశ్రామిక కార్యదర్శి సర్ అజీజుల్‌హుక్ ఆల్ ఇండియా హాండ్‌లూం బోర్డువారి ప్రథమ సమావేశాన్ని ఆరంభిస్తూ చెప్పినాడు. ఈ సమావేశము ఈనాడు నాగపూరులో ఆరంభము అయింది. బోర్డు సభ్యులు 30 మందికిన్నీ 26 మంది హాజరుఅయినారు. బోర్డు అధ్యక్షులు యం. కె. వెల్లోడి సభకు వచ్చినాడు.

సర్ అజీజుల్ ఆరంభములో చేనేత పరిశ్రమ ఏవిధముల వృద్ధిఅయింది క్షయము అయింది వివరించి ఇకముందు హిందూదేశములో ఆపరిశ్రమ ఎంతమాత్రమున్నూ క్షీణించి నశించిపోకుండా చేయదలచుకొన్నట్లున్నూ చెప్పినాడు. "ఈ పరిశ్రమ భవిష్యత్తు అంతా చిక్కిరి చిక్కిరిగా ఉన్నప్పటికిన్నీ హిందూదేశములో గర్వముతో చెప్పకోదగిన పరిశ్రమ అయితీరుతుంది. ఈ నాటిస్థితిగతులలో నేతవాండ్ల బాధలన్నీ నాకు తెలుసును. మిల్లులో తయారయిన నూలు నేతవాండ్లకు చేరేసరికి ఎన్నోచేతులు మారుతవి. మధ్యవాండ్లు వాండ్లలాభమే చూచుకొంటున్నారు. కాని నేతవాండ్లు కష్టాలను పాటించడమే లేదు. రవాణాఖర్చులు మధ్యవర్తుల లాభాలతో నూలుకు ఏ ధర ఉంటుందో ఆ ధరకు కాకుండా చాలా ఎక్కువ ధరకు నేతవాండ్లకు ముట్టుతూ ఉంది. ఎంత పనివాండ్లు అయినప్పటికిన్నీ నేతవాండ్లు ఈ దేశములో చాలా దీనావస్థలో ఉన్నారు. వాండ్లను అందరూ దోచివేస్తున్నారు. ఆర్థికముగా దరిద్రులయిపోయినారు. ఈ విధముగా ఇకముందు సాగనీయకుండా చేయడానికి ఏదో ఒకపని చేయవలసి ఉంది. రోజుకు ఎనిమిది పది యింకా యెక్కువ గంటల కాలము కష్టపడి పనిచేసినవారు నూలి గిట్టక పస్తుపడుకోడము చాలా అన్యాయము. వారికి కనిష్ఠ వేతన ప్రమాణము అనేది నిర్ణయించవలెను. వారు హాయిగా జీవించే ఉపాయము చేయవలెను." అని అజీజుల్ హుక్ ఆరంభోపన్యాసములో చెప్పినారు.

ఆరంభోపన్యాసము అయిపోయిన తరువాత వివిధరాష్ట్ర ప్రతినిధులున్నూ ఈ నాడు జరుగుతున్న నూలు సరఫరా పద్ధతిని గురించి చర్చించినారు. చేతవస్త్రాల ధరలు కంట్రోలుచేసే విషయములో వారి వారి అభిప్రాయాలను తెలియజేసినారు. అయితే ఏనిర్ణయమున్నూ జరగలేదు.

అనధికార ప్రతినిధులు మిల్లు యిప్పటికన్నా యింకా ఎక్కువగా నూలు తయారుచేసేటట్లు గవర్నమెంటువారు పూనుకోవలెననిన్నీ ఆవిధముగాచేస్తేనే నేతగాండ్లకు కంట్రోలు ధరలకు నూలుదొరకడానికి వీలుఅవుతుందనిన్నీ తెలియజేసినారు.

హాండ్‌లూంబోర్డు సభ్యులకు యీరోజు సాయంత్రము ఒక చిత్రమయిన తేనీటివిందు జరిగింది. ఆసమయములో అతిథిగానీ అతిథేయిగానీ తినలేదు. త్రాగలేదు. చివరకు సిగరెట్టు అయినా కాల్చలేదు. ఆవిందుకు అతిథి సర్ అజీజుల్ హుక్: వైస్రాయి ఎగ్జిక్యూటివ్ కవున్సిల్ సభ్యుడు. అతిథేయి సేలు గోపాలదాసు మెహతా: ఈయన రాష్ట్రములో పెద్ద పారిశ్రామికుడు. లెజిస్లేటివ్ ఎసెంబ్లీ సభ్యుడు. అజీజుల్ హుక్. రంజాన్ పండుగలనుంచి ఉపవాస వ్రతములో ఉన్నాడు. గోపాలదాసు మెహతా తన యింట్లో తప్ప పరాయిచోట భుజించడు. సిగరెట్టు అయినా తాగడు. అందువల్ల వారు రథయులున్నూ ఏమీ తినలేదు. త్రాగలేదు.

జపాన్ సంధిసూచన

ఉన్నతోద్యోగులతో చాంకైషేక్ సంప్రతింపులు

చుంకింగ్, ఆగస్టు 11: జపాన్ లొంగుబాటు సూచననుగురించి ఆలోచించే నిమిత్తం జనరలిస్సిమో చాంకైషేక్ తన ప్రభుత్వంలోని ఉన్నతాధికారులను సమావేశపరుస్తున్నాడు. ఆయన లండన్, వాషింగ్టన్, మాస్కోలతో టెలిగ్రాముల ద్వారా సంప్రతిస్తున్నట్లు కూడా వెల్లడైంది. ఈలోగా, అధికార ప్రకటన వెలువడేవరకూ ప్రజలు మామూలుగానే ప్రవర్తించాలని చాంగ్‌కైషైక్ ఒక ప్రకటనచేశాడు.

చక్రవర్తి భవిష్యత్తు

లండన్, ఆగస్టు 11: "డెయిలీ ఎక్స్‌ప్రెస్" పత్రిక రాజకీయ విలేఖరి గైఈడెన్ ఇలా వ్రాస్తున్నాడు. "జపాను చక్రవర్తి అధికారంలో వుండడానికి బ్రిటిషు, అమెరికన్ ప్రభుత్వాలు అంగీకరిస్తవనే గట్టిగా చెప్పవచ్చు. జపానుసేనల చేత అస్త్రసన్యాసం చేయించే అధికారము హిరోహీటాకు వున్నది.

అస్త్రసన్యాసం చేయవలసిందని మరెవరు ఆజ్ఞాపించినప్పటికీ, కొన్ని సైనికవర్గాలు లక్ష్యపెట్టకపోవచ్చు. యుద్ధాంతానంతర ప్రజాభద్రతను సైతం చక్రవర్తి కాపాడగలడు. ఇది ముఖ్యంగా గమనించవలసిన విషయం. చక్రవర్తి హఠాత్తుగా పదభంగం కలగనిపక్షంలో, కొన్ని వేలమంది బ్రిటిషు, అమెరికన్, రష్యన్ సేనలకు డ్యూటీ జపానులను పహారా తప్పుతుంది."

మిత్రసేనలు జపాను దీవులన్నిటినీ గాక కొన్ని కీలక ప్రాంతాలను మాత్రమే ఆక్రమించుకోవచ్చునని కూడా ఈ విలేఖరి వ్రాస్తున్నారు.

ఫ్రెంచిమంత్రివర్గం

పారిస్, ఆగస్టు 11: జపాను సంధి ప్రతిపాదన విషయమై చర్చించడానికి ఫ్రెంచి మంత్రివర్గం శుక్రవారంనాడు సమావేశమైంది.

అధికారప్రకటన

జపాన్ సంధి ప్రతిపాదన అమెరికన్ ప్రభుత్వానికి అందినట్లు అధికార ప్రకటన వెలువడింది. స్విట్జర్లాండులోని బెర్నేనగరంలో ఈ ప్రతిపాదనపత్రం అమెరికన్ ప్రతినిధికి అందజేశారు.

మాస్కో రేడియో వ్యాఖ్యానం

న్యూయార్కు, ఆగస్టు 11: మాస్కో రేడియో వ్యాఖ్యాత యరామిషింకో ఇలా ప్రకటిస్తున్నాడు: "జేమరతు లొంగుబాటు అంటే జేమరతు లొంగుబాటే, ఆ మాటల అర్థాన్ని అంతకంటే విడమర్చి చెప్పడానికి వీల్లేదు. మిత్రరాజ్యాలు యూరపులో హిట్లరి జమును తుడిచి వేసినట్లే, ఆసియా ఖండంలో తల ఎత్తిన హిట్లరిజమును కూడా తుడిచిపెట్టగలవు."

తిరిగి పోరాటము

అందరూ సిద్ధంకావాలి

ఆచార్య కృపలానీ ఉపన్యాసము

బొంబాయి, ఆగస్టు 10: బొంబాయి పట్టణములో వివిధ కళాశాలల విద్యార్థుల సభలో కాంగ్రెసు కార్యదర్శి ఆచార్య జె. బి. కృపలాని ఈరోజు సాయంత్రము ఉపన్యసించినాడు. ఆ ఉపన్యాసాంశము

ఎన్ని బాధలుపెట్టినా ఎంత కష్టము అనుభవించినా ప్రజలలో నిరాశ అనేది లేదు. 1942 సం॥లో భారతదేశ స్వాతంత్ర్యపోరాటానికి ఎంత సంసిద్ధముగా ఉన్నారో ఈనాడున్నూ ప్రజలు అంత సంసిద్ధముగా ఉన్నారు. 1942 సంవత్సరలోనే గాంధి మహాత్ముడు బెంగాలులో మహోత్సవము రాగలదనిన్నీ రాజ్యనిర్వహణము దుష్టము అయిపోయినప్పుడు అటువంటి క్షామములు రాక తప్పదు అనిన్నీ సూచించినాడు. అందువల్ల నే"ఇండియాను వదిలిపెట్టి పొమ్మ"నే తీర్మానము ప్రతిపాదించినాడు.

ఇప్పుడు తిరిగి పోరాటానికి సంసిద్ధము కావలెను, అని చెప్పి మరొక సభలో ఆచార్య కృపలానీ కమ్యూనల్ సమస్యను గురించి ఈ విధముగా చెప్పినాడు.

"కమ్యూనల్ సమస్య హిందువులకు దేశములో ఒక భాగమున్నూ ముసల్మానులకు ఒక భాగమున్నూ చేసినంత మాత్రాన పరిష్కారముకాదు. పాకిస్తాన్ స్థాపనము జరిగినా ఈ సమస్య పరిష్కారముకాదు. ఈ దేశాన్ని పరిపాలిస్తున్న బ్రిటీషువారికి విరుద్ధముగా దేశీయులందరున్నూ ఏకమయి స్వయం నిర్ణయము కోసము పాటుపడవలెను.

ఆంధ్ర యూనివర్సిటీ

యస్. యస్. యల్. సి. ఫలితాలు

ఆంధ్ర యూనివర్సిటీ యస్. యస్. యల్. సి. పరీక్షలో కృతార్థులైన అభ్యర్థుల సప్లిమెంటల్ లిస్టు నొకదానిని అధికారులు ప్రకటిస్తున్నారు ఈ అభ్యర్థులు యీ సంవత్సరములో గాని వచ్చే సంవత్సరాలలో గాని కాలేజీలలో చేరవచ్చును.

4353 4435 4471 4576 4683 4984 5024 5147 5215 5217 5443 6546 6754 7113 7164 7562 7598 7649 7740 7765 7813 7828 8105 8519 8693 9189 9380 9629 10318 10652 10692 10715 10718 11154 11511 11721 11747 11894 7194.

ప్రైవేటు విద్యార్థులు
433 478 1090.

ఈకొత్తఅస్త్రం కనిపెట్టుటకు జపాన్‌కూడా యత్నిస్తుంది

లండన్, ఆగస్టు 9: యాటంబాంబు అనే యీకొత్త అస్త్రమును కనిపెట్టటానికి జపానువారుకూడా తంటాలుపడుచున్నారనీ దాని సిద్ధాంతం వారికి బాగా తెలిసి యున్నప్పటికీ ఆ బాంబును ఇంకా తయారు చేయలేకున్నారనీ డెయిలీ హెరాల్డు పత్రిక విలేఖరి తెలుపుచున్నాడు. ఈ సంగతి పరమాణువుల శాస్త్రవేత్తయైన 39 యేండ్ల ప్రొఫెసర్ నెవిల్ మాట్ అనునతడు తెలిపాడట. ఈ శాస్త్రవేత్త కోపెన్ హాగన్ యూనివర్సిటీలో డా. నీల్స్ అనే డేనిష్ శాస్త్రజ్ఞునితో కలిసి పరిశోధన సలిపిన ఆమయమున జె. నిషిమా అనే ఒకజపాన్ విద్యార్థికూడా వారితో పనిచేశాడనియూ, సకారణంచేత యురేనియం మూలాన పరమాణువుకు బద్ధలుచేసే విధానం జపానువారికికూడా తెలిసినదనీ తెలుప బడుచున్నది.

మౌలానా అజద్

గుల్బర్గా, ఆగస్టు 10: కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు మౌలానా అజద్‌గారు 'గ్రీన్

వెంటనే కావలెను

ది సేలం ప్రావిన్షియల్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్; సేలం.
ప్రతి గ్రామమందును జ్ఞానశక్తిగల షరతులపై ఏజంట్లుగా పనిచేయుటకు అనుభవము పలువురి 1 నల స్త్రీలు గాని, పురుషులుగాని వెంటనే కావలెను. వివరములకు హెడ్డాఫీసుకుగాని, లేక చీఫ్ ఏజంటుకుగాని దరఖాస్తు చేయుడు. V. A. మంగ,
చీఫ్ ఏజంటు, (S. P. S. LTD.)
అర్యాపురం, రాజమండ్రి.

కావలెను

మహారాజావారి సంగీత కళాశాలలో భరతనాట్యము బోధించుటకు నెల 1కి రు. 50/-ల మీద ఒక ప్రొఫెసరు కావలెను. దరఖాస్తులు క్రింది సంతకముదారుచే సి. 1-9-45 వరకు తీసికొనబడును. సెలెక్టు కాబడిన అభ్యర్థి ప్రైవేటు ట్యూషనులు చెప్పకూడదు అనుమతింపబడును. ఇందుకు విజయనగరములో విశేషముగా అవకాశము కలదు.
విజయనగరం ఎస్టేటు, విజయనగరం. } సి. ఎ. రామకృష్ణన్, ఎస్టేటు కలెక్టరు.

కావలెను

బెంగుళూరులో హిందూస్థాన్ ఎయిర్ క్రాఫ్టు ఫ్యాక్టరీవద్ద 3/8"-½" మందపు యం. యస్. ప్లేట్లు సుమారు 60 టన్నులని కొనుటకు కేండర్లు పంపగోరెదము. కొనదలచినవారు ఈ క్రింది సంతకము దారువద్దనుంచి కేండరు ఫారములు ఉచితముగా పొందవచ్చును. కేండర్లు సక్రమముగా పూర్తిచేసి, వారి ఆఫరులో 10% మొత్తమునకు బ్యాంకు లేక ట్రెజరీ చలానాతో సహా 20-8-45 తేదిని గాని ఆలోపున గాని పంపవలెను. ఆ ఫరులు 30-8-45 తేదివరకు తెరచియుంచవలెను.
డి. కె. వి. రాఘవ వర్మ,
కంట్రోలర్ ఆఫ్ సప్లయిస్ (డిస్పోజల్సు),
సౌత్ ఇండియా సర్కిలు,
యునైటెడ్ ఇండియా బిల్డింగు,
ఎస్ప్లనేడ్, మదరాసు.

విరేచన బద్ధకం
ఉపేక్ష చేయవద్దు
అట్లా చేస్తే
1. అలసట
2. జీవశక్తి సన్నగిలుట
3. ముఖముమీద మురతలు
4. చర్మముమీద పొక్కులు
5. నోటి దుర్వాసన
6. తలనొప్పి
7. తలదిమ్ము
8. కడుపునొప్పి
9. శరీరతత్వము బలహీనమొందుట
10. ఇంకా యితర జబ్బులకు కారణమగును
విరేచనబద్ధకమును పోగొట్టి దానివల్ల కలుగు యితర జబ్బులను నివారించుటకు మీరు ఆధారపడవలసినది
కాస్టఫీన్ మాత్రమే
అవి తీపిగానుండు చాకోలేట్ విరేచనకారి బిళ్లలు
CASTOPHENE
C. 3.

నరములకు : మెదడుకు
అశ్వగంధాదిలేహ్యం
బంగారము : కస్తూరి గలది
మేహము, నిస్సత్తువ, శుక్రక్షయము, వీర్యము కులగలదును, నరములబలహీనత, మధ్య నపుంసకత్వమును, మొదలగునవి మాయమై పుష్ట తేజస్సు కలుగును, సంభోగశక్తి అతిశయించును. అత్యంత వీర్యవృద్ధికరము, బుద్ధిబలమునుచేయువారికి అమృతము. అత్యద్భుతబలవర్ధక రసాయనం. (20 రోజులకు) 20. తూ. డబ్బీ రూ. 3/4 : పోస్టు ఖర్చులేదు.
చరకాశ్రమము
92, పట్నంబజారు : : గుంటూరు.
బ్రాంచీలు :- (1) ఇన్నిస్పేట, రాజమండ్రి. (2) నరసాపురం. (3) వరంగల్. (4) ఒంగోలు.

నేటి వైద్యశాస్త్రం ఏమి చెప్తోంది?
"టాన్‌సిల్సును ఆపరేషన్ చేయుటంటా అలానే వదలండి"
7 500 కేసులు నయమైనవి
టాన్‌సినాల్
TONSINOL
గొంతు కండలకు (టాన్‌సిల్స్)
కత్తికోతలే నిమందు
40 దినములకు రు. 9, 20 దినములకు రు. F
టాన్‌సినాల్ అన్నిమందులషాపుల్లో దొరకును.
టాన్‌సినాల్ లేబరేటరి,
53, గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు.

SHAVERSET
Unique Shaving Brush
SOLE DISTRIBUTORS:
YOUNG STORES
149-2, BOW BAZAR STREET
CALCUTTA

'బళ్లారి కర్ణాటకులది'

ఇష్టంలేని తెలుగువారు తరలిపోవచ్చును

బెంగుళూరులోని కన్నడపత్రికా సంపాదకుని ప్రకోపక వ్యాసము

[బళ్లారిజిల్లా ఆంధ్రం మద్రాసునకు కన్నడ సరిహద్దులోనున్నది. జనాభాకన్నడాంధ్రమిశ్రమము. చరిత్ర ప్రసిద్ధప్రాంతములు రెండుభాషల వారికిని కలవు. జిల్లాముఖ్య నగరము బళ్లారి. బళ్లారి కర్ణాటకులదేనని, తెలుగుకర్ణక్రమము, వ్రాతలు బళ్ళారిలో కనబడరాదని ఆ మధ్య ఆందోళన సభలొకటి రెండు బళ్లారిలో జరిగినవి. కన్నడులకు, ఆంధ్రులకు-కన్నడభాషకు, ఆంధ్రభాషకు ఏనాటినుంచో సాంగత్య విశేషము కద్దు. కాంగ్రెసుకు సంబంధించినంతవరకు, కేల్కార్ ఎవార్డువలన కన్నడాంధ్రవివాద తీరినది. ఆ ఎవార్డును బట్టి ఆదోని, ఆలూరు, రాయదుర్గం, తాలూకాలు ఆంధ్రులవని, ఇతరతాలూకాలు కన్నడులవని, బళ్ళారి కన్నడ ప్రధానమని, బళ్ళారిపట్నమునకు సంబంధించిన కాంగ్రెసు వ్యవహారములు అనగా మ్యునిసిపల్, లోకల్‌బోర్డు, లెజిస్లేచర్ ఎన్నికల వగైరా వ్యవహారములు ఉభయప్రాంత కాంగ్రెసు సంఘములు చేయవలెనని నిర్ణయమైనది. బళ్లారి ఉభయభాషలవారికి కూడలిగానున్నది. కాని అఖిల కర్ణాటైకీకరణపక్ష మొదలైన సంస్థలవారు కొందరు ప్రముఖులు బళ్లారి కర్ణాటకులదే ననే కాక తెలుగుభాషకు తావులేదని కూడా ప్రచారంచేయ నారంభించారు. బెంగుళూరులోని ఉపపత్రికా సంపాదకుడు బసవరాజు కట్టిమనిగారు ఉపపత్రికజూలైనెల సంచికలో వ్రాసిన వ్యాసం యిచట ప్రచురిస్తున్నాము. రాష్ట్రాంతరాంధ్ర ప్రచారకుడు బి. సదానందమూర్తిగారు ఇది తెలుగుచేసినారు. కన్నడుల పోకడకు యిదేద్యోతకం కాదని ఆశిస్తూ ఆంధ్రులకు విషయం తెలియగలందులకు యీ వ్యాసం అచ్చువేస్తున్నాము.]

బళ్లారి

నేను ప్రయాణం చేస్తున్న రైలుబండి స్టేషన్‌లో ప్రవేశిస్తూ ఉండగానే, ఊరి పేరు సూచించేబల్ల నాదృష్టి నాకర్షించింది. ఈ 'బళ్లారి' వర్ణక్రమం అటు కన్నడమునకు ఇటు తెనుగుకు రాదని విచిత్రలిపి. ఇది ఇంతకాలం ఇక్కడి నా కన్నడ సోదరుల దృష్టినేల ఆకర్షించలేదా యని ఆందోళన చెందాను.

స్టేషన్ ప్లాటుఫారంలో యెటుచూచినా, తెనుగుభాషకే ప్రాధాన్యం-కన్నడ రాజ్యంలో కన్నడభాషకు చోటులేదా? 'కాలమహిమ'యని దుఃఖపడలేదు. కన్నడుల అలసత్వము, భాషాభిమాన శూన్యతయే దీనికంతకు కారణ మనుకుంటూ స్టేషన్ బయటపడ్డాను. సుద్రపుబండివాడు, నన్ను చూడగానే "యెల్లి గెస్వామీ" అని కన్నడంలోనే ప్రశ్నించాడు, నా ముఖాన కన్నడముద్ర కనిపించిందో ఏమో.

అప్పుడే 11 గంటలైంది. గుంపులు గుంపులుగా ఆడుకొంటున్న విద్యార్థులను చూడగానే హైస్కూలు సమీపించానని తోచింది. ఆ విద్యార్థులను కన్నడంలోనే ప్రశ్నించాను - ప్రత్యుత్తరం కన్నడంలోనే దొరికింది. తెనుగుబాలురుకూడా నిస్సంకోచంగా కన్నడభాషలో మాట్లాడటం చూచాను. బెంగాలులోని, మరాఠీ విద్యార్థులవలె దురభిమానంగాని, మొరటుతనంగాని, బళ్లారి బాలురలో నాకు కనబడలేదు. 'నీ వేదిక్కని' నేను ఆంగ్లేయ భాష నాశ్రయించక, అందరితోను కన్నడములోనే మాట్లాడాను. అందరూ కన్నడములోనే జవాబిస్తూ వచ్చారు.

తెనుగు "తలవ్రాత"

వీధులలోని కొట్లకేసిచూడగా ఆ వివిధ దుకాణాలకు కట్టిన బల్లలు తెనుగుభాషలోనే ఉన్నవి. అచ్చటచ్చట కొందరు పుణ్యాత్ములు, ఆ బల్లల్లో కన్నడానికి కూడ కొద్దిపాటి స్థలమిచ్చారు. ఆ కొద్దిపాటి స్థలంకూడా—తెనుగువాణి పాదముల క్రిందనే; ఇదీ-బళ్లారి-కన్నడ రాజ్యమునకు రాజధాని.

ఇట్టి దుర్గతి కెవరు కారణం?—ఆక్రమణ చతురులు - చాణక్యులును సైన ఆంధ్రులా? కాకున్న సామ్రాజ్యవాదులైన, మన పరిపాలకులా? కాదు-కాదు-వీరెవ్వరును, యిట్టి దుస్థితికి కారకులు కారు. బళ్లారిలోని కన్నడులే ఈ దుర్గతికి కారణం. ఆంధ్రులు - ఆక్రమణ శీలురంటే అర్థంలేదు. నిజంగా బళ్లారి కన్నడులలో మాతృభాషాభిమాన మున్నటే — యెవరి దబాయింపు లేమి సాగును? పరప్రాంతీయుల ఆక్రమణకు మనమే కారణం.

బళ్లారి కన్నడ విద్యార్థులేమిచేశారు? వీధివేర్లను కన్నడంలో వ్రాయించడానికి గానూ, ఉద్యమమెందుకు లేవదీయలేదు? గదగ పట్టణంలో ఒకసారి ఇట్టి పరిస్థితులే యేర్పడినపుడు అనాటి విద్యార్థులేమి చేశారో నెబుతాను. గదగ పట్టణమంతా కన్నడమయమైనప్పటికినీ, జీవయాత్ర కైవచ్చిన కొందరు మహారాష్ట్రులు, మెల్లమెల్లగా, మాయచేత 'మాదే పైచేయి' అంటూవచ్చారు. ఈ మహారాష్ట్రులలో ఒక డాక్టరు మహాశయుడు, ఒకసారి పునహా నగరం వెళ్లినపుడు, కన్నడులను, కన్నడరాష్ట్రాన్ని, కన్నడ భాషను నిందిస్తూ, చులకనగా తూలనాడుతూ, ఉపన్యసించాడు. ఈ విషయం గదగ ప్రజలకు తెలిసినంటెనే విద్యార్థులు పౌరసభకు యేర్పాటుచేశారు. గదగ విద్యార్థులు కన్నడ రాష్ట్ర సర్వజనోపకరమైన ఉద్యమాల్లో యెప్పుడూ ముందడుగే గదగ మునిసిపల్ హైస్కూల్ విద్యార్థులంటే-మహారాష్ట్రులకు సింహస్వప్నం. ఆ పౌరసభలో షుమారు 30 వేల సభికుల సమక్షంలో డాక్టరుగారిని బహిష్కరించాలని తీర్మానించారు.

నాలుగు నెలల పర్యంతం డాక్టరుగారి పైన, బహిష్కారాస్త్రాన్ని పొల్లుబోకుండా, గదగప్రజలు అమలు జరిపారు. తర్వాత డాక్టరుగారు బుద్ధితెచ్చుకొని నల్లరి పెద్దల సమక్షంలో చెంపలు వాయించుకొన్నాడు. ఈ సంఘటన జరిగినప్పటినుంచి, గదగమరాఠీలు, కిక్కురుమనకుండా ఉన్నారు బళ్లారి విద్యార్థులు, గదగ విద్యార్థులు చేసినపని చేయలేరా?

ఏ కార్యం చేయాలన్నా దృఢసంకల్పం వుండాలి. వేయిమంది యువజనులు ఒకటేగా చేరితే, తీవ్రమైన సంచలనం, బళ్లారిలో కల్పించవచ్చు. ఒకనెల రోజులలోనే బళ్లారి కన్నడ మయమై పోతుందని నాకు గట్టినమ్మకం వుంది. అట్టి భాషాభిమానం కలిగిన నాడే, గత కర్ణాటక వైభవాన్ని మళ్లీ స్థాపించ గలుగుతాం.

ప్రప్రథమం,—బళ్లారి కన్నడులపై బడిన తెనుగు ముద్ర మాయం కావాలి. దుకాణాలన్నిటికీ, కన్నడంలోనే బల్లలు కట్టించాలి. ఎవరైతే అట్లా బల్లలు కట్టడానికి ఒప్పుకోరో, అట్టివారి దుకాణాలను పూర్తిగా బహిష్కరించాలి. కన్నడ భాషకు ప్రాముఖ్యమివ్వ గోరని వారికి బళ్లారిలో స్థానం లేదు, అని కార్యరూపేణచేసి చూపించాలి. బళ్లారి మాది కర్ణాటకులది, మాతో తెనుగువాళ్లు సఖ్యంగా ఉండనిష్టపడితే ఉండవచ్చును. లేకపోతే మూటముల్లె కట్టుకొని, సంటూరుకో, బెజవాడకో కాకపోతే - తిరుపతికో - యాత్రజెళ్ళవచ్చును - వద్దన్నవా రెవరు? సభ్యత్వాన్ని విడిచియెవరైతే ప్రవర్తిస్తారో వాళ్ళకి "బళ్లారిపట్టణాన్ని విడిచితొలగండి" అని నిర్మొగ మాటంగా చెప్పండి.

విద్యారణ్యపరనాలయం

పరనమందిరం, కన్నడ రాజ్యమున కాచార్యుడైన విద్యారణ్యుని పేరునకు, కళంకమాపాదించునంత చిన్నదిగానున్నది. కీడింగ్ రూముకు కట్టినబల్ల - కన్నడదేశ గతవైభవాన్ని, జ్ఞాపకంచేస్తూ కనబడీ కనబడనట్టుంది. ఇప్పుడిప్పుడే పరనాలయం నీరసతను పోగొట్టు కుచేందుకు - కాయకల్ప చికిత్సపొందు తూన్నదని విన్నాను.

ఆంధ్ర కేసరి పర్యటన

విశాఖపట్నంలో అఖండ స్వాగతం

విశాఖపట్నం, ఆగస్టు 10: ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశంగారు నిన్న మెయిలులో ఇక్కడికి విచ్చేసినపుడు స్థానిక కాంగ్రెసు ఎసెంబ్లీ, కాంగ్రెసు ప్రచారక సంఘము విద్యార్థి కాంగ్రెసు. విద్యార్థి ఫెడరేషన్, హార్బరు, పోర్టు వర్కర్లు యూనియన్ సింధియా షేర్ యూనియన్ మినెస్ ఏ. ఐ. యన్. కాలేజి స్టూడెంట్స్ యూనియన్ బార్ ఎసోసియేషన్ మున్నగు సంస్థలవారున్నూ తెన్నేటి విశ్వనాథం, పసుమర్తి వీరభద్రస్వామి, విన్నకోట జగన్నాథస్వామి సాకేటి గురువులు, చింతలపాటి బంగారాజు డి. కృష్ణాజీరావు మున్నగు పౌరప్రముఖులున్ను అఖండ స్వాగతంచేసి సత్కరించారు. పూలమాలలు వేసి గౌరవించారు. జయ జయ ధ్వానాలు మిన్నుముట్టుతుండగా ప్రకాశంగారు తెన్నేటి విశ్వనాథంగారింట్లో విడిదికి వెళ్లారు.

అధికారుల సన్నాహాలు

విశాఖ మండలంలో పర్యటిస్తూన్న ప్రకాశం పంతులుగారిని క్షామ ప్రాంతాలకు తీసుకువెళ్లి చూపించటానికి అధికారులు సన్నాహాలు చేశారు.

పెదపాడుగ్రామస్థులకానుక

ప్రకాశంగారు 9 ఉదయం ఏలూరు వచ్చినపుడు ప్రజలు అఖండస్వాగతం ఇచ్చినతర్వాత పెదపాడు వెళ్ళినపుడు అక్కడ పెద్ద ఊరేగింపు, సభ జరిగినవి. సన్మానపత్రా లిచ్చినతర్వాత గ్రామస్థులు ప్రకాశంగారికి రు 1116 లు సమర్పించారు. ఇతరంగా రు 75 లు సమర్పించబడినవి.

అనంతరం ప్రకాశంగారు చాటపర్రు వెళ్లారు. గ్రామస్థులు నిర్మించిన మందిరంలో గ్రామ యువకాంగ్రెసు కార్యాలయం తెరిచారు. స్వాగతపత్రాలు సమర్పించిన తర్వాత లంకలతరపున సీతారామదాసుగారు రు 516 లున్ను, గ్రామస్థులు రు 116 లున్ను, మాగంటి ఆంజనేయులుగారు రు 116 లున్ను కానుకగా యిచ్చారు.

ఇష్టాగోష్టి

మధ్యాహ్నం ఏలూరుకు తిరిగివచ్చి బసచేసిన రామావసతి గృహమందు స్థానిక కాంగ్రెసు సేవకులతో ఇష్టాగోష్టి చేశారు. కమ్యునిస్టుల చర్యలనుగురించి వివరంగా తెలుసుకున్నారు. ఇవన్నీ సాకల్యంగా తెలుసుకుంటా మన్నారు.

బాధకరమైన మరాలవ్యాధి నేల కుదుర్చుకొనరాదు.
జాంబక్ అద్భుతముగా పనిచేయును.
భయంకరమైన మరాలవ్యాధి నుంచి విముక్తి పొందుడు. మంచి ఆరోగ్యం, రక్తము కారుచున్న మర్మస్థానాలు చేయకుడు. జాంబక్ మూలికలతో తయారుచేయబడిన ఈ అద్భుతమైన అంజనములో గర్భములమైన రక్షణాశములకు బలమును చేకూర్చుశక్తిగలదు. శ్రాణము పోగొట్టును. రక్తము కారుట ఆపివేయును. నేడే జాంబక్ డబ్బా ఒకటి కొనండి.
ఏజంట్లు:—దాదా అండ్ కో., పార్కు టౌన్, మద్రాసు.
ఎల్లప్పుడు జాంబక్ వాడుడు.
ZAM-BUK
ఇందులో జంతువుల క్రొవ్వులేదు.

అడవి బాపిరాజుగారి గ్రంథాలు
సుపాన (సాంఘిక నవల) ... ... రు 4/-
అంజలి (కథల సంపుటి) ... ... రు. 1-8/-
గమలిక (కథల సంపుటి) ... ... రు. 1-8/-
కళాపీఠ ప్రచురణాలు, 21/285 రామమందిరం వీధి, అరండల్‌పేట, బెజవాడ.
శ్రీ అడవి బాపిరాజు, మీజాన్,
ఎ. సి. గార్డ్సు, హైదరాబాద్ - దక్కన్.

STOP WITH SAFETY
ALL ACHES & PAINS
Standard's
ANTADONE
తక్షణం నివారిస్తుంది
తలనొప్పి, పళ్లనొప్పి, గుండెనొప్పి, నడుమునొప్పి, మంటనొప్పి, ఇతరనొప్పులు, ఋతుస్రావములో నొప్పి, ఉదర శూలలు, సాధారణపు జలుబు.
STANDARD PHARMACEUTICAL WORKS LTD.
CALCUTTA
ST. 1
మద్రాసు ప్రెసిడెన్సీకి డిపో:
114, వైనియప్ప నాయక్ వీధి, పి. టి. మద్రాసు.

వారఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారనగును గాన పరమప్రమాణములుగ నెంచరాదు.]

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈవారంలో గ్రహబలం శుభస్కరంగా ఉండడంవల్ల తలపెట్టినవి నిర్విఘ్నంగా నెరవేరుతవి. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా యుంటవి. కాని సమీపస్థులు మీకు నిరుత్సాహం కలిగించి మన స్థిమితం తగ్గిస్తారు. 12, 13 ల్లో సమాజంలో వివాదాలకూ కోర్టు వ్యవహారాల్లో అపజయానికీ వీలుంటుంది. 14, 15 పరిష్కారాలకూ 16, 17 ప్రయాణానికీ, తలంపులను కార్యక్రమంలో యుంచడానికీ మేలు.

మిథునం (మృగశిర 3,4పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1,2,3 పాదాలు.)

ఈవారం పరిస్థితుల్లో గమనించదగిన మార్పులు చాలా తక్కువ. 16 నుండి ఆశాకంగా కొంత మేలు కలుగుతుంది. వ్యాపారాల్లోకూడా సాహసించి ముందుకు పోగలుగుతారు. ఆరోగ్యాన్ని గురించి అశ్రద్ధగా యుండవద్దు. 15 వరకూ ముఖ్యకార్యక్రమం సరిగా నడవదు. 16, 17, 18ల్లో పరిష్కారాల్లో లాభం. కార్యవిజయం శుభకార్యాలకై, ఖర్చులూ ప్రయాణాలూ.

కర్కాటకం (పున1, పుష్యమి, ఆశ్రేష.)

ఈ వారంలో 13 తర్వాత ముఖ్యకార్యక్రమానికి ఆటంకాలు కలిగేసూచనలున్నవి. మిమ్ములను ఆశ్రయించి అనేకులు మేలుపొందుతారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు కూడా మేలుగాయుంటవి. భార్య ఆరోగ్య విషయమై కొంత జాగ్రత్త వహించడం అవసరం. దూర ప్రయాణం ఆపుకోవడం ఉత్తమం. అల్పులు మిమ్ము మీమిత్రులనూ భేదించి కలహాలు పెంచుదురు. గమనించి యుండండి 13 శుభవార్త.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ప్రస్తుతం మీగ్రహస్థితి ఉత్తమంగా యుంది. 17 నుండి ఇంకా మేలుగా యుంటుంది. బుద్ధి బలం వల్ల తలపెట్టిన వన్నీ సాధించగలుగుతారు. ఆస్తిసంబంధమైన పరిష్కారాలేవి తలపెట్టవద్దు. కుటుంబం, సమాజాల్లో కలతలు త్వరలో సమసిపోతవి. స్పెక్యులేషన్‌లో నష్టానికి వ్యాపారాదుల్లో లాభానికీ వీలుంటుంది. 17. 18 మిత్రులతో కలహం. 15 శుభవార్త. విలాసవిహారాలకు ఖర్చులు.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో మీ ముఖ్య కార్యక్రమం నిర్విఘ్నంగా నెరవేరుతుంది. ఆరోగ్యఆర్థిక పరిస్థితుల్లోకూడా సందేహాలు నివృత్తి అవుతవి. ప్రయాణానికీ, మిత్రులను చూడడానికి 12, 13 పరిష్కారాల వ్రాతలు ముగింపులకు 16,17, 18 లు మేలు. వస్త్రాలు కొంటారు. వ్యాపార విషయంలో నమ్మి కొంతపని ఇతరులకు వప్పగించడం వల్ల కష్టం కలుగవచ్చు.

తుల (చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో ఏ పని చేయబోయినా అసంతృప్తికరంగానే యుంటుంది. నష్టాలూ లాభాలూ ఉండవు. కుటుంబంలో అనారోగ్యాలూ లేక అకారణ కలహాలూ కలిగి సమసిపోతూ యుంటవి. ఉద్యోగ వాకరీల్లోకూడా ఉత్సాహం ఉండదు. ముఖ్య మిత్రులతోకూడా గోప్యంగానైనా ఇతరుల విషయమై ప్రస్తావించవద్దు. 14, 15 విలాసవిహారాలకై ఖర్చులూ శుభవార్త.

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ జ్యేష్ఠ)

ఈ వారంలో పరిస్థితులు కొంత యోగదాయకంగానే యుంటవి. శుభకార్యాలకై విశేషంగా ఖర్చులు చేయవలసియుంటుంది. కుటుంబంలో బంధువులతో కలతలు చెలరేగే సూచనలున్నవి. వ్యవహారాల్లో పరిష్కారాల్లో ప్రథమంలో తగాదాలు చెలరేగవచ్చు. కాని చివరకు అనుకూలం అవుతుంది. ప్రయాణం వారాంతంలో లాభకరం. 12, 13 శుభవార్త. కొప్పవారిని కలవడం సన్మార్గం.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం)

ఏలాంటి కార్యాలకైనా సాధించగల నాకర్యం, సాధనసంపత్తి మీకు ఉన్నవి. 12, 13 ల్లో ఉద్యోగ వాకరీల్లో అభివృద్ధి ప్రయత్నాల్లో విజయం కలుగుతుంది. శుభకార్యాలకై దర్జాలకూ ఎక్కువగా కర్చులుచేస్తారు. 14, 15 ల్లో కోర్టు వ్యవహారవిజయం, వ్యాపార స్పెక్యులేషన్లలో లాభం కలుగుతుంది. ప్రయాణం వ్రాతలూ తృప్తికరంగా నడవవు. వస్త్రాలు కొంటారు. ఆరోగ్యవిషయమై అశ్రద్ధ చేస్తారు.

మకరం (ఉత్తరాషాఢ, 2,3, 4 పాదాలు శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈవారంలో పరిస్థితులు క్రిందటివారం కన్న మేలుగాయుంటవి. కుటుంబ ఆర్థిక చిక్కులన్నీ తొలగిపోతవి. ఉద్యోగంలో మాత్రం ఉత్సాహం, తృప్తి, ఉండవు. వాకర్లలో, మిత్రులతో తీవ్రంగా మాట్లాడుతారు. ప్రయాణం. పరిష్కారాలూ, నూతనయత్నాలూ 14 నుండి యోగకరంగా యుంటవి. ఇంటికి బంధువులు రావడం శుభకార్యాలకై ఖర్చులూ కలుగుతవి.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు శతభిషం పూర్వభాద్ర 1, 2, 3 పాదాలు)

గురువు లగ్నానికి అష్టమంలో లగ్నాధిపతికి అర్థాష్టమంలో ఉన్నాడు. ఈస్థితి ఆర్థికంగా, ఆరోగ్యంలో చాలా అడ్డుపడుతుంది. పరిస్థితులన్నీ ఆశాజనకంగా కాన్పిస్తాయి. కాని అనుభవించ కలిగేవి ఉండవు. మీకు ప్రయాణావశ్యకత ఎంతైనాఉంగి. మీరాకను ఎదురు చూస్తూ ఉత్తరాలుకూడా వస్తాయి. కాని మీరు కదలడానికి వీల్లుండవు. 15 వరకూ కార్యక్రమం సరిగా నడవదు. 16. 17 ల్లో ప్రయత్నంవల్ల లాభం తృప్తి.

మీనం (పూర్వభాద్ర 4 పాదం ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో 16 వరకూ పరిస్థితులు యథాతథంగానే యుంటవి. కొప్పవారి సందర్శనం, ఆశీర్వచనం కలుగుతుంది. 12, 13 ల్లో ప్రయాణం లాభకరం. 16. 17, 18 ల్లో సమాజంలో, వ్యాపార పరిష్కారాల్లో కలతలూ కలగవచ్చు. గమనించియుండండి. స్థిరాస్తి కొనడానికి 12 18 బాగాయున్నవి. 18 శుభవార్త.

మీ మనోహర చర్మాన్ని అతడు పూజిస్తాడు.
ఈ స్నో ఎంత వ్యత్యాసం కలుగజేసిందో ఆమె ఎన్నడూ నమ్మలేక పోయేది.
మీ ముఖలావణ్యంలోకూడా ఆఫ్‌ఘన్ స్నో అంత వ్యత్యాసం ఇవ్వగలదు. కొద్ది దినాల వాడికతోనే మీ చర్మం పరిశుభ్రంగా కనుపిస్తుంది. మెత్తగా, లేతగా అగుతుంది. చిన్న గీసలు, ముడతలు మాయమవుతవి. పెదగుంటలు మూసుకుపోతవి. పాలిపోయిన ముఖంలో అరుణచ్ఛాయ లేర్పడుతవి. గరుకుతనము ఎండిపోవటం అంతర్హిస్తది. మీ సౌందర్యోపయోగపు మిస్సేజ్ ముగ్ధపరుచును.
AFGHAN SNOW
SOLE AGENTS:
PATANWALA LTD.
AT ALL CHEMISTS & STORES
BOMBAY - 3
P.A.T. 42

నోటీసు

విశాఖపట్నము సబ్ కోర్టులో
O. S. 1/39. I. A. 69/44.

(వాది) పిటిషనరు :
మూలేపుండి లక్ష్మీనర్సింగరావుగారు.

(ప్రతివాదులు) రెస్పాండెంట్లు :
పెరుకు వెంకటనరసయ్య వగయిరా లు.
గానుచంద్రపురం తా॥ పేరూరుమూడి గ్రామము కాపురస్తులు: —

49 ప్రతివాది మెర్ల నారయ్య
52 ,, మెర్ల గణరాజు
56 ,, కొత్తూరు సూర్యనారాయణ
132 ,, ఆత్రేయపురపు శేషమ్మ
133 ,, డి. వెంకటరావు గార్లకు.

పై నెంబరున వాది తన దత్తత తల్లి గారు జరిగించిన అన్యాక్రాంతములు రద్దుపరచవలసినదని కోరుచూ చేసినదావాలో పై ఆసామీలు గాని వారి తా॥ Predecessors in interest గాని తమ పేర జరిగిన అన్యాక్రాంతముల గురించి యెట్టి లిఖిత వాగ్రూపకమైన నిదర్శనములున్న హాజరు పెట్టక, దావాలో Exparte అయి యున్నందున, సదర్లపయిని వారివారి స్వాధీనములలో వున్న ఆస్తులను వారి వారి స్వాధీనములనుండి తప్పించి, వాదికి వప్పగింత నిమిత్తమున్ను గత ఫలసాయం, దరిమిలా ఫలసాయం, ఖర్చులు వగైరా పరిహారములకున్ను డిక్రీ యిప్పిస్తూ సదరు దావాలో కోర్టువారు జారీచేయించిన డిక్రీ జడ్జిమెంట్లు సవరణచేయవలసిన దని కోరుచూ, I. A. 69/44 నెంబరున, పిటిషను దాఖలు చేసినందునన్నున్ను, సదరు పిటిషనులో నోటీసులు యెన్ని పర్యాయములు చేసినను, పై ఆసామీలకు సర్వుకాక రిటర్ను అగుటవల్లనున్ను, కోర్టువారి వుత్తరవు ప్రకారం, యిందు మూలముగా తెలియజేయునదేమనగా, సదరు I. A. 69/44 నెంబరు పిటిషను 15-8-45 తేదికి వాయిదా వున్నది. కాబట్టి సదరు తేదీని 11 గంటలకు సదరు కోర్టువారియెదుట హాజరయి తమ ఆక్షేపణ లేవైన వున్న యెడల మనవిచేసుకోవలెననిన్నీ లేనియెడల సదర్ల పరోక్షమందు, పై నెంబరు పిటిషను విచారణ కాబడునన్నీ తెలియవలెను.

విశాఖపట్నం 7-8-45. } వి. డి. ప్రసాద రావు, వాది అడ్వొకేటు.

సోంపేట డిస్ట్రిక్టు మునసబు కోర్టులో
O. S. 557/30. E. P. 58/45.

ట్రాన్సుఫరు డిక్రీ హోల్డరు :
బెందాళం మిరియాలమ్మ.

తీర్పు ఋణస్థులు :
చింతామణి సాహు వగైరా.

ఈ నెంబరు డిక్రీ అసలు వాదులు
1 శ్రీపాద పంచా, 2 జొరుమణి పంచా
28-2-39 తేదిని వ్రాసియిచ్చిన ట్రాన్సుఫరు మూలముగా సదరు డిక్రీయందు పూరా హక్కులదని ట్రా॥ డిక్రీ హోల్డరు బెందాళం మిరియాలమ్మ అమలు దాఖలుచేసెను. ఆక్షేపణలు తెలియజేయుటకు 17-8-45 తేదికి వాయిదా అయియున్నది. ఆక్షేపణలు ఆ దినమునాడే కోర్టులో పగలు 11 గంటలకు తెలియజేసుకొనవలెను. లేనిచో పరోక్షమున తీర్మానమగును.

సోంపేట. 28-7-45. } (Sd) G. Narasimham, Pleader for T. D. H.

ఉచితము

గడియారములు, హార్మోనియములు, షేవింగుసెట్టులు, ఫౌంటెన్ పెన్లు, దుప్పట్లు మొదలైనవి ఉచితముగా పంచిపెట్టబడుచున్నవి. పూర్తివివరములకు నేడే మాకు వ్రాయండి. 5 (2-150)

UNITED SALES SERVICE,
Halqa No. 47, LAHORE.

టాల్వార్ 'T' కస్తూరి

మాత్రమే వాసంది. ఇతరరకాలను వాడవద్దు. 3 సైజులలో సీలువేసిన డబ్బీలలో మంచి కస్తూరి దొరకును. పరిశుద్ధతకు, సైజాంగవర్ణ మెంటువారిచే సర్టిఫికేటు చేయబడినది. ఆయుర్వేదయూనాని కమిటీ ప్రెసిడెంటు దీనిని వాడి, బజారులలో దొరికే యితర రకములు కస్తూరికంటె 'T' బ్రాండు కస్తూరి నాణ్యమైనదని పక్కాణించియున్నాడు.

K. L. TALWAR & Bros,
Ludhiana.

ఉచితము!

1945-46 క్యాలండర్

మరియు 1945 ఇండియన్ పెన్ మాడల్, స్టాండర్డు న్యూగోల్డు ఆవరణముల నలంకరించిన క్యాటలాగుసహా ఉచితము. 4 ఫౌన్టెనాలు, బొంబాయి ఫ్యాషన్ రెండు ఉంగరములు, ఒక జత చెవుల పోగులు. ఒక లాకెట్టు. యీ కన్నెషన్ తీసివేయకముందే వ్రాసికొనువారికి పంపబడును.

KHARKHANA NAYA SONA,
Anarkali (A. M.) LAHORE.
4 (2-57)

HOUSE OF BRAHMI HAIR OIL
Sole Agents: Messrs. VENNAMESH TRADING AGENCIES 2nd, China Bazaar St., MADRAS.

రవీంద్రరాజకీయాలు

(3-వ పేజీ తరువాయి)

ఈ విశ్వాసాన్ని ఆధారం చేసుకొని వ్రాసిన నిపేదకయే. దేశంలోని విదేశ ప్రభుత్వంతో ప్రమేయం లేకుండా మనకున్న శక్తులన్నింటినీ సమీకరించుకొని, దేశంలో జాతీయ ప్రభుత్వాన్ని ఒకదానిని నడిపించాలి అని బోధించారు. ఇంగ్లీషు సరకులనూ, ఇంగ్లీషు ప్రభుత్వాన్నీ బహిష్కారం చెయ్యడమే ఈమార్గము ఉద్దేశ్యము. ప్రభుత్వాధికారం హస్తగతం చేసుకొని సంఘసంస్కారం చేద్దామన్న పద్ధతి వారికి నచ్చలేదు. ఎందుచేతనంటే జఘన్యమైన సమాజ నియమాలవల్ల సాంఘిక జీవితాన్ని సరిదిద్దలేమని వారి అభిప్రాయము. సంఘాన్ని ఉన్నతమొనర్చి సంఘసహకారము అభివృద్ధిచేయడమే వారి ప్రధానలక్ష్యము.

(3) లోని నైతిక శక్తులను వికసింపజేసి మనుష్యులు పూర్ణోన్నతిని పొందాలి అని పదేపదే రవీంద్రనాథ్ నొక్కి చెప్పారు. విజాతీయ సభ్యతయెడ అవిశ్వాసము తగదనీ, స్వీయ సభ్యతను భారతీయులు మరువరాదనీ వారన్నారు. పనితనమైన మన జ్ఞానాగారాన్ని విడిచిపెట్టి భారతీయులు పాశ్చాత్యసభ్యత కొంగు పట్టుకొని వేళాడుతున్నారని వారు నిందించారు. జీవితంలోని అన్నిఅంశాలను సమన్వయించుకొనగలిగిన ఒక పరిపూర్ణ జీవనవిధానాన్ని వారు బోధించారు. మనలో బలముండనిదే ఇంగ్లీషువారు మనలను గౌరవించరనీ, దుర్బలంగా ఉన్నంతకాలమూ వీరిచేతులలో మనము పీడింపబడక తప్పదనీ వారెరుంగుదురు. అందుచేతనే రవీంద్రులు మనకిది చెబుతున్నారు: "సంఘంలో మనము జడతవలన నిర్మూలించని లోటుపాట్లన్నీ రాజకీయాలలో విపత్తుకు హేతువులవుతయ్. ఈ జడత మన దేశమనే చెఱసాలచుట్టూ దాటరాని గోడలు పెట్టుకోవస్తోంది. సాంఘికదాస్యం తొలగించకుండా రాజకీయ స్వాతంత్ర్యము నిర్మిస్తే అది ఇసుకలో కట్టిన మేడవలె నగునని హెచ్చరించారు. రాజకీయ స్వేచ్ఛ ఉన్నంతమాత్రాన దేశంలో స్వాతంత్ర్యమున్నట్లు కాదు. అనేక దేశాలలో రాజకీయ స్వేచ్ఛ మరుగున సంఘమందు దారుణమైన దాస్య సంస్థలు నెలకొనియున్నవి. అట్టి రాజకీయాధికారము మన నంతగా మెప్పించ నవసరములేదు.

పాశ్చాత్య "సేమనలిజమ్" వల్లకలిగే హానిని చూపి, లోభద్వేషముల నిర్మూలన ద్వారా సాంఘికాభివృద్ధిని సంపాదించవలెనని రవీంద్రులు బోధించినారు. కాని పాశ్చాత్య శేముల శక్తి సంపదలకే సమ్మోహితులైన భారతీయులు కొందరు వీరు కేవలమొక అనుష్ణుడైన అంతర్జాతీయవాదియనీ మరికొందరు వీరిది స్వప్నదృష్టి అనీ విమర్శించారు. కాని ఇటీవల పాశ్చాత్య రాజకీయవేత్తలు కూడా ఈ 'సేమనలిజమ్' లోట్లను గమనించగలిగారు.

"ప్రపంచ-సంఘము (వరల్డు కమ్యూనిటీ)యొక్క శ్రేయస్సును ఈ 'సేమనలిజమ్' ప్రతిఘటిస్తోం"దని క్రమంగా వారికి కూడా విశదమౌతోంది. ప్రపంచంలోని అసంతృప్తి-యుద్ధాలవిషయమై ఇప్పుడిప్పుడే పాశ్చాత్యాన జన్మిస్తున్న కృషికి రవీంద్రుని బోధనలు చాలా సామీప్యమున్నది. రవీంద్రనాథ్ ఇలా వ్రాశారు. "అధికారసంపత్తుల ఆడంబరాలూ, జెండాలు పాటలూ, దేవాలయంలో చేసే ప్రార్థనలు జాతీయతా వాదుల డాంబికోపన్యాసాలూ ఇవన్నీకూడా ఈ క్రింది విషయాన్ని మట్టుకు మరుగుపరచలేవు: 'జాతి' తనకుతానే పైర; తనకుతానే విపత్కారక మౌతుంది. ఈ 'జాతి' స్వరక్షణకై ఇట్టి 'జాతి' ఇంకొకటి ప్రపంచంలో మరెక్కడ పుట్టకుండా జాగ్రత తీసుకుంటుంది. కాని పుట్టినచో, ఉన్న విపత్తుకు మరొకటి తోడవుతుంది." "మనుష్యుని యొక్క ఔన్నత్యము శక్తిలో లేదు; పరిపూర్ణతలో."

పరస్పర సహకారమనే గట్టి పునాదిమీద సభ్యతను నిర్మించాలి, అని వారి నమ్మిక "జీవితములో గణింపదగిన సంపత్తంతా మనకు పరస్పర సహకారము వల్లనే లభించును. ఇదే రవీంద్రుని రాజకీయ తత్త్వమునకు మూలకందము. (విశ్వభారతి పత్రికనుంచి)

చలించని ప్రజా సేవకుడు

వైద్య శ్రీ ప్రకాశచంద్ర శతపత్రిగారును డాక్టర్ గోపాల్ వెంకటేశ్వర్లుగారును బెజవాడనుంచి ఇలా వ్రాస్తున్నారు:—బాగేపల్లి నారాయణప్పగారు స్వర్గస్థులైరని ఆంధ్రపత్రికలో చూచితిమి. అమితదుఃఖము కలిగినది. హింసాపురంలో వ్లేగు సుమ్మర్గంగా వ్యాపించినపుడు నారాయణప్పగారు నిక్కచ్చైన ప్రజాసేవకుడై, ఆయుర్వేదవైద్య కీర్తిని ఇనుమడింపచేసిన వైద్యులు. ప్రభుత్వం ఎన్నివిధాల నిర్బంధాజ్ఞలు అమలు జరిపినా చలించక ప్రజాసేవచేసిన వైద్యోత్తముడు. వీరి మృతి ఆయుర్వేదవైద్యానికి తీరనిలోటు. ప్రజాసేవలో అసువులను బాసిన వీరికి భగవంతుడు శాంతి ప్రసాదించుగాక అని కోరుచూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుచున్నాము.

సినిమా వుటి

బ్రిటన్ అమెరికాలలో భారతచిత్రాల ప్రదర్శన

త్వరలోనే జరగవచ్చునని రూప్‌కిషోరీ అభిప్రాయం

లండన్, ఆగస్టు 11 : భారతదేశపు ఫిలిములను బ్రిటన్ అమెరికాలలో ప్రదర్శించే అవకాశం త్వరలోనే కలగవచ్చునని శ్రీ రూప్ కిషోరి ఇన్వాళ ఇక్కడ మాట్లాడుతూ అన్నాడు. తాను 'ఉమార్ ఖయ్యాం' చిత్రమును హిందూస్తానీలోనూ, ఇంగ్లీషులోనూ త్వరలోనే తీయబోతున్నట్లూ, అందులో ఒకభాగం భారతదేశంలోనూ మరొకభాగం బ్రిటన్‌లోనూ తీయదలిచినట్లూ, ఆ ఫిలిమును టెక్నికలర్‌లో తీయనున్నట్లూ ఆయన చెప్పాడు.

హాలీవుడ్ వారు భారతీయ ఫిలిములను తీయడానికి ప్రయత్నించినా భారతీయుల జీవితాన్ని సరిగా చిత్రించలేక పోయారని, భారతీయులే ఇకముందు పాశ్చాత్య దేశాలకు నచ్చేవిధంగా చరిత్రాత్మక ఫిలిములు తీస్తారనీ ఆయన అన్నాడు.

లాహోర్ నుంచి రూపకిషోర్, కలకత్తా నుంచి పి. ఎన్. రాయ్, బొంబాయినుంచి కేదార్ శర్మ, మద్రాస్ నుంచి సౌందర్ రాజన్ ఈ నలుగురు భారత ఫిలిం పారిశ్రామికులూ ఇక్కడికివచ్చి కొన్నాళ్ళుగా బ్రిటిషువారు ఫిలిములు తీసే విధానాన్ని పరిశీలిస్తున్నారు.

వీరు భారతదేశానికి బ్రిటిషు ఫిలిం పరికరాలను తీసుకుపోయేందుకు జేరాలు చేశారు. ఈ పరికరాలు 1946 ప్రారంభంలో భారతదేశం చేరవచ్చు. ఈలోగా దొరికిన పరికరాలను వీరు భారతదేశం తిరిగి వెళ్ళేటప్పుడు తీసుకుపోతారు.

కొద్దిరోజులలో వీరు అమెరికావెళ్ళి, అక్కడ పరిస్థితులు కూడా పరిశీలించి తెలుసుకొని భారతదేశానికి తిరిగి వెళ్ళేముందు మళ్ళీ ఇక్కడికివస్తారు.

కిసోర్ సాహూకు జరిమానా

కిసోర్ సాహూకు బొంబాయి చీఫ్ ప్రెసిడెన్సీ మాజిస్ట్రేటు 450 రూపాయలు జరిమానా విధించాడు. కిసోర్ సాహూ లోగడ తానుపెట్టిన ఒక ఫిలింకంపెనీ దివాలాకు సంబంధించిన లెక్కల వివరాలను కోర్టువారికి సరిగా దాఖలు చేయనందున ఈ జరిమానా విధించారు.

'సార్జెంట్ సాబు'

మైసూరు మావటీని కొడుకు సాబూ ఈనాడు సార్జెంట్ సాబూ ఐనాడు. ఇతనికి ఇప్పుడు ఇరవై ఒకటోఏడు. రెండు సంవత్సరాలుగా అమెరికా సైన్యంలో విమానశాఖలో పనిచేస్తున్నాడు. చాలా బహుమానములు పొందాడు. ఇటీవలనే ఇతడు హాలీవుడ్ తిరిగివెళ్లాడు. అతని పోక అక్కడ వారందరికీ అమితోత్సాహ కారణమైంది.

కె. శే. రంగాచారిగారు

శ్రీ కె. సుబ్రహ్మణ్యం ప్రశంస

1927-28 సంవత్సరాలలో ఇండియన్ సినిమాటోగ్రాఫ్ కమిటీకి అధ్యక్షత వహించి, భారత ఫిలింపరిశ్రమాభివృద్ధికి ఓంప్రథమంగా ఒకపథకం అనేది తయారు చేసిన దివాన్ బహదూర్ టి. రంగాచారిగారి మరణానికి విచారం వెల్లడిస్తూ డి. భా. పి. వాణిజ్యసంఘాధ్యక్షుడు శ్రీ కె. సుబ్రహ్మణ్యంగారు ఇట్లు వ్రాస్తున్నారు: భారతదేశంలో ఫిలిం పరిశ్రమ ఇంకా బాగా కాలూదాని నిలవకముందే ఈ పరిశ్రమ ప్రాశస్త్యాన్ని గుర్తించిన కొద్దిమంది రాజకీయవేత్తలలో దివాన్ బహదూర్ రంగాచారిగారొకరు. భారత ఫిలిం పరిశ్రమాభివృద్ధికి, 'రంగాచారి రిపోర్టు' అనే పేరుతో వీరు తయారుచేసిన పథకం ఈనాటికీ చాలా ప్రయోజనకరమైనది. ఆ పథకం ప్రకారం ఫిలిం పరిశ్రమను అభివృద్ధి చేయడంలో ఆయన సలహా సహాయాలు ఇప్పుడు మనకు కరువైనప్పటికీ ఆయన చూపిపోయిన మార్గం ఒకటి ఉన్నది. కనుక ఆ మార్గాన కృషి చేసి, పరిశ్రమను అభివృద్ధిచేసి ఆయన ఆత్మకు శాంతి కలిగేలాగ చేద్దాముగాక.

సబ్బులు తయారుచేయు పద్ధతి ఫిలిం

భారతదేశంలో సబ్బులను తయారు చేసే పద్ధతిని ఇండియన్ ఇన్ఫర్మేషన్ ఫిలింస్‌వారు ఫిల్మ్‌తీస్తున్నారు.

ఫిలిం కంపెనీలో అగ్నిప్రమాదం

ఢిల్లీ నాండ్మీ చౌక్‌లోని ఒక ఫిలిం కంపెనీలో అగ్నిప్రమాదం సంభవించి 25 ఫిల్ములు పూర్తిగా తగలడిపోయాయి. లక్షల రూపాయల నష్టం కలిగినట్లు తెలుస్తోంది.

నగరంలో సినిమాలు

'ఉస్పార్'

సన్ ఆర్ట్ పిక్చర్స్ వారి సంగీత ప్రధానమైన ఫిలిము 'ఉస్పార్' మొన్నటి నుంచీ సాగర్ టాకీస్‌లో ప్రదర్శిత మౌతున్నది. స్వర్ణలతా, చంద్రమోహన్, ఈశ్వర్లాల్, చార్లీ ప్రధాన భూమికలు ధరించారు.

వెల్లింగ్టన్—"కృష్ణార్జున యుద్ధం"
గెయిటీ } క్రౌన్ } —"కన్నమ్మ"
స్టార్—"ఉమాంగ్"
పారగన్—"శ్రీవల్లి"
ప్రభాత్—"బర్మారాణి"
బ్రాడ్వే—"హరిదాస్"
కినిమా సెంట్రల్-"స్టంట్ కింగ్"
సెలెక్ట్—"సవాల్"

ఇంగ్లీష్ ఫిలిములు

Casino — 'The Sullivans (Anne Baxter, Thomas Mitchell
Minerva — 'Good Earth
New Elphinstone-'The Unknown Guest'
New Globe — 'Here come the Coeds' (Abbott and Costello)
Roxy — 'Jungle Woman'
Westend-'Tonight and Every Night' (Rita Hay worth)

ఫిలిం లైసెన్సింగుశాఖ: పారిశ్రామికుల ఆరోపణలు

ఋజువుచేస్తే విచారణ జరపడానికి ప్రభుత్వంవారి సంసిద్ధత

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : భారతప్రభుత్వఫిలిం లైసెన్సింగ్ శాఖపై ఆరోపణలు చేసినవారు. వాటిని ఋజువుచేయడానికి ముందుకువస్తే తాము విచారణ జరుపుతామని ప్రభుత్వంవారు కొందరు ఫిలిం పారిశ్రామికులకూ, పత్రికలవారికీ తెలియచేసినట్లు నాకు తెలిసింది.

చేలిలో తడిలేనిదే ఫిలిము లైసెన్సులు రావడం దుర్ఘటంగా ఉన్నదని లోగడ ఆరోపణలు వచ్చాయి.

ఆరోపణలను ఋజువుపరుస్తామని బొంబాయినుంచి ఇంతవరకూ ఎవ్వరూ ముందుకు రాలేదనికూడా తెలుస్తోంది.

'భక్త కబీర్' ఫిలుముకు పంజాబ్ ప్రభుత్వ బహుమతి

భారతీయ లెవరైనా మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఉపకరించే ఫిలుమును తీస్తే రెండు వేల రూపాయలు బహుమతి ఇస్తామని పంజాబ్ ప్రభుత్వంవారు లోగడ ప్రకటించారు. ఆ బహుమానం కలకత్తా యూనిటీ ప్రొడక్షన్స్ వారి 'భక్త కబీర్' ఫిలుముకి ఇచ్చినట్లు ఇప్పుడు తెలియవచ్చింది.

'కలకత్తా మురికి కూపాలు'

విస్తీర్ణంలోనూ, జనాభాలోనూ బ్రిటిష్ సామ్రాజ్యంలో రెండవ నగరంగా గణనకు వస్తుంది కలకత్తా.

నవనాగరకతకు ఆలవాలమైనది కలకత్తా.

అటువంటి నగరంలో కొన్ని ప్రాంతాలు, నిరుపేదలు నివసించే ప్రాంతాలు, మురికి కూపాలుగా ఉన్నాయనిబెంగాల్ గవర్నర్ ఆర్. జి. కేసీకి ఈ మధ్యనే తెలిసింది! అతడు ఆప్రాంతాలను పరిశీలించాడు. దుర్భరం, దుస్సహం అనిపించిందేమో సమయానికి తన దగ్గరవున్న ప్రఖ్యాత హాలీవుడ్ నటకుడు మెల్విన్ డగ్లస్‌ను ఆ ప్రాంతాల దుస్థితిని ఏదైనా ఫిల్ము ద్వారా బెంగాల్ ప్రజలకు చూపించి వారిలో ప్రబోధం కలిగించవలసిందని ప్రోత్సహించాడు.

మెల్విన్ డగ్లస్ ఆలోచించాడు. బెంగాలు ఫిలిం పరిశ్రమలో కొత్త తెన్నులతొక్కిన ప్రమథేష్ చంద్రబరువా అతనికి గుర్తుకొచ్చాడు. వెంటనే బరువాతో సంప్రదించి అసోసియేటెడ్ పిక్చర్స్ అనే సంస్థను ఏర్పాటుచేశారు. వీరు తీస్తున్న ఫిలుముకి మెల్విన్ డగ్లస్ సహస్థాపకుడు అడ్వైజర్. బరువా డైరెక్టరు. బరువాకు లక్షరూపాయలు ప్రతిఫలం ఇస్తారు. బెంగాల్‌లోని అగ్రనాతన రచయితలలో పేరుగన్న ప్రయోగ సన్యాల్ ఈఫిలుముకు కథ తయారుచేసినీ, సంభాషణాదికాలు వ్రాశాడు.

ఈఫిలుములో బరువా, రమోలా, జుమునా, మోలినా, మాయా బెనర్జీ, అపీంద్ర చౌదరీ, హైనీన్ చౌదరీ, ఇంకా అనేకులూ నటిస్తున్నారు. ఫిలుమును హిందీభాషలో తీస్తున్నారు. షూటింగు ప్రారంభమైంది.

వార్తావళి

ప్యాపలి పంచాయతీబోర్డువారు తమ సిబ్బందికి యిదివరలో ఇచ్చిన కనుపు బత్తెం కాక, ఈ ఏడులువంచీ, 3 రూపాయలు అదనంగా ఇవ్వడానికి ఈ 2 న జరిగినసభలో తీర్మానించారు.

పత్తిపసల్లి వేసేత పారిశ్రామిక సర్వసమావేశం ఈ 2 న దార్ల వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగింది. గింకా లక్ష్మీనారాయణగారు అధ్యక్షులుగా, చందా కోటయ్యగారు కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నికలు అయినవి.

మురునూరు శ్రీ మహాదేవ హయ్యర్ ఎలిమెంటరీ స్కూలులో 6 వ తరగతిని పాలడుగు వెంకట్రామయ్యగారు ప్రారంభించారు.

బెజవాడ సత్యనారాయణపురంలోని దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయ ఆవరణలో సంవత్సర బ్రహ్మోత్సవాగం ప్రారంభింపబడిందని మల్లాది వీరరాఘవశాస్త్రిగారు వ్రాస్తున్నారు.

వజ్రపుకొత్తూరులో ఈ 2 న పి. టి. నాయుడుగారి అధ్యక్షతను రాట్నపరిశ్రమ ప్రారంభోత్సవం జరిగింది.

అనంతపురం జిల్లా విద్యార్థి కాంగ్రెసుకు చెందిన సి. రామకృష్ణారెడ్డిగారు ఈ 5 న కదిరిలో విద్యార్థుల సమావేశం జరిపారు. విద్యార్థి కాంగ్రెసు ఆశయాలను వివరించారు. ప్రకాశం, నెహ్రూ, బేగం ఆజాద్ నిధులకు విరివిగా విరాళాలు ఇవ్వాలని కోరారు.

పుష్కరాల సందర్భంలో బెజవాడకు వచ్చిన విశ్వబ్రాహ్మణులకు కదార్ల సత్యముగారు అన్నప్రదానం చేశారు.

అనంతపురం జిల్లా విద్యార్థి కాంగ్రెసుకు చెందిన డి. సూర్యనారాయణరావు, డి. అశ్వత్థప్పగార్లు ధర్మవరంలో ఈ 4 న విద్యార్థి కాంగ్రెసును స్థాపించారు.

జస్టిస్ పి. వి. రాజమన్నారుగారు ఈ 4 న బందరులోని సంగీత కళాశాలను సందర్శించి, ప్రోత్సహించారు.

పెంటపాడు గ్రామ టైలర్సు సంఘంవారు, పైడిముక్కల దానకర్ణముగారు అధ్యక్షులుగా, కందుల సత్యనారాయణగారు కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

పత్తేనపల్లి తాలూకా కాంగ్రెస్ సమితి కార్యవర్గ సమావేశం ఈ 2 న జరిగింది. సమితికి 2 వేల రూపాయిల నిధిని వసూలు చేయడానికి తీర్మానించారు.

యడ్లపూరులో ఈ 4 న ఆరాధ్యుల పిచ్చయ్యగారి అధ్యక్షతను జరిగిన సభలో ప్రగడ కోటయ్యగారు ఖద్దరు అభివృద్ధికి పూనుకోవాలని చెప్పారు.

తెలుగు ఫిలుములు

వాహినీవారి 'స్వర్గసీమ' ఈ సంవత్సరాంతంలో విడుదలకాగలదట.

'వేమన' షూటింగు చురుకు జరుగుతోంది.

స్టార్ కంబైన్స్‌వారి 'మాయా మచ్ఛీంద్రుడు' దసరాకు విడుదల చేయాలని ప్రయత్నిస్తున్నట్లు వినికిడి.

సారథివారి 'మాయలోకం' మొన్నటే సెన్సార్లకు కనిపించింది. ఈ ఫిలుము కూడా దసరా దీపావళుల మధ్య విడుదల అవవచ్చు.

"బొబ్బిలి"

బెజవాడ రాజరాజేశ్వరీ నాట్యమండలివారు కిందటి ఆదివారం చెన్నపట్నం ఆంధ్రగానకళామండలివారి సహాయార్థం 'బొబ్బిలి' నాటకాన్ని ప్రదర్శించారు.

శ్రీయుతులు మాధవపెద్ది వంకట్రామయ్య, గోవిందరాజుల సుబ్బారావు, బసవరాజు సుబ్బారావు, అద్దంకి శ్రీరామమూర్తి, రాజేశ్వరి వరుసగా రంగారావు, బుస్సీ, హైదర్ జంగ్, పాపారాయుడు భూమికలు ధరించి ప్రశంసనీయంగా నటించారు.

హైదర్ జంగ్ పాత్రధారి కొంచెం నిగ్రహంతో నటించి నట్లయితేనూ, బుస్సీ పాత్రధారి భామను ఏరో ఒకదారిన పడవేసుకొంటేనూ నాటకం రక్తికట్టేగుకు ఇంకొంచెం సాయపడేవారు.

మదరాసు రేడియో

ఆగస్టు 13 సోమవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 1-0 కే. వెంకటసుబ్బరాయశర్మ (వీణ) మ॥ 2-10; సా॥ 5-30 ఏ. పట్టమ్మాళ్. మ॥ 2-30; సా॥ 7-15 డి. నటరాజన్. రా॥ 8-0 తిరుచినాపల్లిలో వరె. శ్రీ బుడలూరి కృష్ణమూర్తిశాస్త్రి (గోటువాద్యం) రా॥ 10-0 ఏ. ఐ. అర్. వార్తగోష్ఠి.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 7-0 యద్దనపుడి సూరి- (జే. బ్రహ్మానంద) సా॥ 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 పి. టి. రామస్వామినిస్లె (నాగస్వరం) సా॥ 6-0 యన్. శివరామకృష్ణ భాగవతర్. రా॥ 8-0 వి. కృష్ణమూర్తిశాస్త్రి (గోటువాద్యం) రా॥ 10-0 రికార్డులు.

సంస్థానములకు బాధ్యతాయుత పాలన

సంస్థానప్రజల స్థాయిసంఘ తీర్మానము

నిజాముపాదమునకు సమాధానం

శ్రీనగర్, ఆగస్టు 8 : బ్రిటిషు ప్రభుత్వమువారితో సంగ్రహలు చేసికొన్న సంస్థానములలో ఎటి పరిస్థితులలోనూ బాధ్యతాయుత ప్రభుత్వము ప్రజాప్రతినిధి ప్రభుత్వముకంటె వేరైన బాధ్యతాయుత ప్రభుత్వమును యేర్పరుప వీలు లేదని హైదరాబాదు నిజాము ప్రభువు జారీచేసిన ఫర్మానాను తీవ్రముగా నిరసించుచు సంస్థాన ప్రజల స్థాయిసంఘ సభవారు నేడొక దీర్ఘతీర్మానము గావించిరి. పండిత జవహర్‌లాల్ నెహ్రూగారి అధ్యక్షతను జరిగిన ఈ సభ నేను సమాప్తమొనర్చెను.

తీర్మానములో ఈ క్రింది విషయములు కలవు : సంస్థానముల భవిష్యత్తును సంస్థానాధిపతుల క్షేమదృష్టితో విచారింపవలెనా లేక సంస్థాన ప్రజలందరి క్షేమదృష్టితో విచారింపవలెనా యనునది ప్రధానసమస్య. ఈ విషయమును విచారించుటలో సంస్థాన ప్రజల అభివృద్ధి, క్షేమలాభములు గీటురాయిగా వుండవలెనని ఈ సభవారికి స్పష్టమైనది. ఈ విషయమును బ్రిటిషు ప్రభుత్వంతో సహా అందరు అంగీకరించియున్నారు. ఇదియే గీటురాయి అయిన యెడల నిజాము ప్రభువు వాదము సారవిరహితమగుచున్నది. ఉభయుల క్షేమములకు పరస్పర సంఘర్షణ యేర్పడినప్పుడు ప్రజల క్షేమమునే యెక్కువదిగా పరిగణింపవలెను. ప్రజల క్షేమమునకు, అభివృద్ధికి తగిన యేర్పాటులు చేసిన తరువాతనే సంస్థానాధిపతి క్షేమమునుగూర్చి విచారింపవలెను.

భారతదేశమునందలి సంస్థానములన్నిటికంటె మిన్నయగు హైదరాబాదు పరిపాలకుడు ప్రభుత్వము విషయమై పూర్వకాలమునను, ఈ నాడును ప్రబలియున్న భావములకు యెంతమాత్రము అనుగుణము కానట్టియు, మానవత్వము, స్వాతంత్ర్యము, ప్రజాసత్తాక ప్రభుత్వసూత్రములకు విరుద్ధమైనట్టి వాదము గావించుట అత్యంత శోచనీయము. భారతదేశ మొత్తమునకును బ్రిటనుకును, సంస్థానములకును బ్రిటనుకును చాలకాలమునుండియు వుండివున్న సంబంధములు యింకా చాలకాలము నిలవజాలవు. ఇదివరకే అవి సడలినవి. త్వరలో అంతము కావచ్చును. ఇట్టిపరిస్థితులలో సంస్థానాధిపతి తనప్రజల సుహృద్భావముపై ఆధారపడవలెను గాని తనరాజ్యమునుయిక ముందుగూడ తన స్వాధీనములో నుంచుకొనుటకు విదేశీయుల సహాయముపై ఆధారపడరాదు.

ప్రపంచయుద్ధము జరుగుచుండిన సమయమున మిత్రమండలి రాజకీయ వేత్తలు గావించిన ప్రకటనలకు విరుద్ధముగా ఒక భారత సంస్థానాధిపతి మాట్లాడుటయు, తన నిరంకుశ పరిపాలనము నిరంతరముగా సాగుచుండునని జోస్యము చెప్పుటయు చిత్రముగా నున్నది. ప్రజాసత్తాక ప్రభుత్వము విషయమునను, స్వాతంత్ర్యము విషయమునను బ్రిటిష్ ప్రభుత్వముచా రవలంబించుచున్న రాజనీతికి నిజాము ప్రకటన యెంతవరకు అనుగుణమో ప్రకటింపదగినవారు బ్రిటిష్ ప్రభుత్వము, బ్రిటిషు రాజనీతిజ్ఞులు సైయున్నారు. సంస్థాన ప్రజలకు సంబంధించినంతవరకు, తమకు సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వము కావలెనని తమ యితర దేశీయులతోబాటు వారు యెన్ని సార్లో ప్రకటించియున్నారు. బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనమన్న ప్రజాసత్తాక ప్రభుత్వస్థాపనయే. ఈ కారణము చేత, బ్రిటిషు ప్రభుత్వమువారితో మిత్రత్వమునుండు ఒడంబడికలు చేసికొన్న సంస్థానములలో ఎట్టి పరిస్థితులలోను బాధ్యతాయుత ప్రభుత్వమేర్పరుప వీలు లేదని నిజాముప్రభువు గావించిన వాదమును ఈసభవారెంతమాత్రము అంగీకరింపజాలరు. సంస్థాన ప్రజల అభివృద్ధికిని, వారిలో బాధ్యతాయుత ప్రభుత్వ సంస్థల వ్యాపనమునకును ఈ ఒడంబడికలు ఆటంకముగా నుండుటకు సభవారెంతమాత్రము అంగీకరింపరు.

మం॥ ఇండియా సంస్థానములలో బిల్లుల దుస్థితి

మధ్య ఇండియా సంస్థానములలో బిల్లుల దుస్థితి విషయమై సభవారొక తీర్మానము గావించిరి. జబువా సంస్థానమువారు బిల్లులను మంజూరుచేయక తిరగబడులుగా భావించి వారికి రక్షణమొసంగుటకు బదులు వారిపై తీవ్ర నిర్బంధవిధానము సాగించిరనిన్నీ ఈ నిర్బంధ విధానమునకు ఇందూర్ ప్రభుత్వమువారు దోహదమొసంగిరనిన్నీ తీర్మానము తెలిపెను.

ఇందూరు సంస్థానమువారు ఈ అన్యాయమును సరిచేసికొననలెనని, బిల్లుల నడతని వేయుట కన్నడు తోడ్పడరాదని సభవారు కోరిరి. జబువా మున్నగు సంస్థానములలో బిల్లులపై అమలుచేయబడుచున్న నిరంకుశవిధానము విషయమై యింకా వివరములు పొందుచేయుటకు సభవారు తమ కార్యదర్శి సంకిత జయనారాయణ వ్యాస్ గారికి అధికారమొసంగిరి.

భరత్‌పూరులో ప్రజాసేవకుల అరెస్టు

భారత్‌పూరులో రాజ్యప్రజాపరిషత్తు తాలూకు 18 మంది సేవకులను అరెస్టు చేసినందుకును, ఆహారసమస్యపై ఉపన్యాసము లిచ్చిన కారణమున భరత్‌పూరు ప్రజానాయకులకు దీర్ఘకాల కారాగార శిక్షలు విధించినందుకును సభవారు అసమ్మతి తెలిపిరి. కొందరు విద్యార్థుల అరెస్టుకుగూడ సభవారు అసమ్మతి తెలిపిరి.



చీముపట్టిన గాయములు నివారణకు లాక్టోలాన్ వాడుడు.

LACTOLAN

దీనినివాడి ఏకారణంవల్ల వచ్చిన చర్మవ్యాధినైనను పోగొట్టుకొనుడు

CALCUTTA CLINICAL RESEARCH
6, Chowringhee Road Calcutta.

వరములపుత్వమునకు మోహతాకంపెనీవారి

భాస్వరతైలము
(పైపూతకు)

శరీరములో ఏభాగమునందున్న నొప్పులనైనను నిర్మూలించు దివ్యౌషధము. ధారుపుష్టికి దీనిని పైపూతకువాడి, మర్దనచేసిన క్షీణించిన వరములకు పటుత్వము చేకూర్చును.

K. S. MEHTA & CO.,
Chemists & Druggists,
250 China Bazar, MADRAS

మీ భవిష్యత్తు

5 ప్రశ్నలు రు 3-8-0 పై ఒక్కొక్క ప్రశ్న రు 0-8-0 లు మీ వ్యాపార (ధన) భావం సంవత్సరఫలం రు 5/- వి. పి. ఖర్చు రు 0-5-0 వ్రాయుకాలం లేక జాతకచక్రం పంపండి. రావినూతల-ఆంజనేయులు, జ్యోతిష-ఆర్థికశాస్త్రజ్ఞుడు. కావలి (నెల్లూరుజిల్లా)

మదనకామేశ్వర లేహ్యం

మేహం, నిస్సార్థ, శుక్లస్రవము, అతిమూత్రము మొదలగు హరించి వీర్యవృద్ధిని, బలమును కలిగించును. 20 తు॥ తబ్బిరు 2.
పాలసుగంధి లేహ్యం: నవామేహం మేహపిడలు మొ॥ లాభకరం తబ్బిరు 2.
300 కొరకములుగల స్త్రీలకు ఉపయోగం పోస్టేజి ప్రత్యేకం
పి. శ. వి. అండ్ కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేవి, (నెల్లూరుజిల్లా)

NEW LIFE TO CHILDREN.
REGISTERED. TRADE MARK.
J. W. DEPOT'S
GRIPE TONIC.
A REAL BOON TO INFANTS
For the Disorders of Children.
All sorts of: Stomach disorders, Indigestion, Vomiting, Whooping Cough, Constipation, Dysentry &c., and also general diseases arising at the time of Cutting their teeth, will be cured by using our Tonic constantly.
Dose - New Born infants Half a Tea-spoonful, 1 to 6 months 1 Tea-spoonful, 6 months above 2 Tea-spoonfuls. Shake the bottle will before use.

జె. డబ్ల్యు. డి పోవారి
గ్రైప్ టానిక్

పిల్లల వ్యాధులన్నిటిని నివారించి నిజబల మొసగును.

1944 సంవత్సరం ఆగస్టువరకూ అమ్ముచున్న వర్తకులకుగాక క్రొత్తవారికి కోరినంతస్టాకు కొంతకాలమువరకూ సప్లయి చేయజాలమని మరల చెయుచున్నాము.

ఏజెంట్సు:—వి. యస్. నారాయణ సన్సు, హెడ్డాఫీసు, కాకినాడ.
సౌత్ ఏజెంట్సు:— కేశవరాం అండ్ కో, బాక్సు 336, తట్టిస్ట్రీటు, మద్రాసు.

మధుమేహము, అతిమూత్రము

మూత్రపుచుక్కలు, మంట, శుక్లస్రవము, పొడిదగ్గు, రక్తహీనత, నోటిపూత, అశ్యుష్టము మొదలగు మేహవ్యాధులను నిర్మూలించుటకు

మాశతపుత కృష్ణాభ్రక భస్మం

శ్రేష్ఠమని కొనియాడబడుచున్నది. అనుపానము పథ్యము మందుతో తెలుపబడును. 20 దినములకు 1 తు॥ రు. 4/-. పోస్టుఖర్చు 12 అ. ప్రత్యేకం. మూపర్డయింకనుపమ స్తవలయుర్వేదౌషధములలభించును.

హెడ్ ఆఫీసు:—చరకాశ్రమము, 92 పట్నంబజారు : : గుంటూరు.

బ్రాంచీలు:—(1) ఇప్పిలిగుడేలు, మెయిన్‌రోడ్, రాజమండ్రి. (2) ఒంగోలు. (3) నరసాపురం. (4) సికింద్రాబాదు. (5) నరంగల్. (6) కంధుకూరు.

రాళ్లు అమర్చిన గొప్పరకం రిస్టువాచి

గడియారమంటిన్నీ తొమ్మిదోమాదిరిగా వుండును. స్విస్ తయారీంపు. రాళ్లు అమర్చినవి. దృఢమైనవి. చాలకాలము మన్నును. లిడర్ మూమెంటు. కైగు నరిగా మాపుడు. 3 సం॥లు గ్యారంటీ. స్టాకు మిలంగా వున్నవి.



నం. 1		నం. 2	
గోల్డెయిం కేసు	రు. 33/-	గోల్డెయిం కేసు	రు. 49/-
వైట్ గోల్డెయిం కేసు	రు. 39/-	వైట్ గోల్డెయిం	రు. 53/-
సుందరగడియ	రు. 45/-	మంచి కేసు	రు. 58/-
స్త్రీలకేసు	రు. 48/-	స్త్రీలకేసు	రు. 63/-

నం. 3		నం. 4	
వైట్ గోల్డెయిం కేసు	రు. 55/-	వైట్ గోల్డెయిం కేసు	రు. 58/-
మంచి కేసు	రు. 60/-	మంచి కేసు	రు. 63/-
గోలు ప్లేటెడ్	రు. 64/-	గోల్డ్ ప్లేటెడ్	రు. 70/-
రోల్డ్ గోల్డు (10 సం॥ గ్యారంటీ)	రు. 75/-	రోల్డ్‌గోల్డు (10 సం॥ గ్యారంటీ)	రు. 80/-
రోల్డ్‌గోల్డు (స్త్రీల సైజు)	రు. 80/-	రోల్డ్‌గోల్డు (స్త్రీల సైజు)	రు. 90/-

పోస్టేజి అ. 10 ఒకేసారి 2 గడియారాలు తీసుకొనేవారికి ఉచితం. ఆర్డరుతో పాటి మొత్తం అడ్వాన్సుగా పంపినవారికి గ్రామంలో మియబడును. మిగతాకేటలాగులో నుంచి ఆర్డరు పూర్తిమొత్తంతో పంపవలెను. కేటలాగు ఫ్రీ.

UNIVERSAL WATCH CO., 103, HARI GHOSH St., CALCUTTA.

అమెకిక భరింపరాని తలనొప్పి బాధలేదు

ఆమె కృష్ణైన్ సాల్ట్సు ప్రారంభించినదీ లగాయతు

ఆమె తలనొప్పులు మామూలు రకము కావు. అవి యేమాత్రలకు బిళ్లలకు లొంగలేవు. ఈ తలనొప్పులు అటువంటి ప్రశ్నమ చికిత్సకు అందని మూలహేతువు లోతుగా వున్నది. కృష్ణైన్ అట్టి కారణమును మొదలంట రూపుమాపుటచేత, ఆమె తలనొప్పులు గూడ శాశ్వతంగా అంతరించినవి.

"నాకు భరింపరాని తలనొప్పి వస్తుండేది" అని ఆమె వ్రాస్తున్నది. "బిళ్లలు గాని మాత్రలు గాని యేమీ పని చేయలేకపోయినవి. ఒకనాటి వుదయము ఒక గ్లాసెడు వేడి నీళ్లలో కృష్ణైన్ సాల్టు వేసికొని త్రాగాను. ఆ విధముగానే చేయడము సాగించాను. అప్పటినుండి తలనొప్పి మటుమాయమైనది. ఏ యితర చికిత్సకంటె కూడ కృష్ణైన్ నాకు బాగా పడినది. అది చాల మంచిది." (శ్రీమతి) ఎల్. ఎ. డబ్ల్యు.

ఇటువంటి తలనొప్పులు శరీరములో మలినములవలన వచ్చుచుండును. అవి క్రమముగా చేరిపోయి రక్తమును విషమపరచును. కృష్ణైన్‌లో వున్న ఆరు లవణములు, శరీరములోని అవయవములకు పుష్టిదేజము కలిగించి అవి సక్రమముగా పనిచేయునట్లు గావించును. అందువల్ల, మలినము, విషపదార్థములన్నియు పూర్తిగా బైటికి పోవును. మీ శరీరములో శుభ్రముగా వుంటుంది. ఫలితము - తలనొప్పులకు స్వస్తి. కృష్ణైన్ సాల్టు మోతాదులను హెచ్చించు అవసరము లేదు. తలనొప్పులు అంతరించినపుడు మీ "నిత్య స్వాస్థ్య మోతాదు" శరీరప్రకృతికు సరియైన స్థితిలో వుంచును.

కృష్ణైన్ సాల్టును కేవలిస్టు లంచకద్దను. స్టోరులలోను దొరకును.

చందమామ కథలు

శ్రీ గెబ్బూరి వెంకటానంద రాఘవరావు

అనగా, అనగా ఒక అడవిలో ఒకతోడి ఒక కుందేలూ, ఒకనక్కా ఒట్టుపెట్టుకుని కాలక్షేపంచేస్తూ ఉండేవి. ఒకనాడు ఈ నేస్తాలు రెండూ ఒకచోట ఉన్న సమయంలో చంద్రుడు నూనెపోసుకొని, నుష్టివాడులాగ వాటి ఎదుటికివచ్చి నీరంగా నిలబడి "నాకు మహాఖేద్ద ఆకలి వేస్తూ ఉన్నది. మీరు నాకు చక్కని ఏదైనా తెచ్చి భోజనం పెట్టాలి! తప్పదు" అని వేడుకున్నాడు. సరే, ఏదైనా ఇంతాహారం తెచ్చిపెడదామని ఆమాయకపు జంతువులూ మూడుదారులుపట్టి వెళ్లినవి. ఎంతసేపటికీ తోడీ నక్క తిరిగిరాలేదు. నెమ్మదుల పిల్లిమాత్రం ఏమీ తేకుండా వట్టినే వచ్చి "నాయనా! చాలాబొద్దుపోయినది. ఎంత ఆకలితో ఉన్నావో? ఏమో! పాపం! నాకు ఏమీతోచలేదు. నీకు కనుపునిండా ఇంత పెడదామా అంటే నాకు ఎంతప్రయత్నించినా ఏమీ దొరికిందే కాదు. ఏమి చెయ్యనూ? నా సంపతిని నీ ఆకలి కాస్తతీర్చుకో, తండ్రీ! అంటూనే సాపం, ఆ నెమ్మదుపిల్లి అగ్నిహోత్రంలో పడి పోయింది. దాని, స్వార్థత్యాగం మెచ్చుకుని ఇంద్రుడు ఆ కుందేటిని చంద్రలోకంలో చేర్చాడట! ఇప్పటికీ చంద్రబింబంమీద మచ్చలాగ ఆ నెమ్మదుపిల్లి మనకు చక్కగా కనబడుతూ ఉన్నది! చంద్రబిమ్బంలాగ ఆశేషకము మనకు కనబడుతూ ఉండడంవల్లనే చంద్రుడు 'శశాంకుడు' అయినాడు.

ఆశేషకమే మరికొన్ని యుగాలనాడు భూమిమీద బుద్ధావతారం ఎత్తినదట? లోకమునకు అహింసాతత్త్వం అద్భుతంగా బోధపర్చి బుద్ధదేవుడై శాశ్వత యశస్సు పొందకలిగినట!

జపానువాళ్లు చంద్రబింబంలో కనబడే మచ్చని ఒకతెడిగా భావిస్తారు. ఒకతెడి పుష్కరిణిపర్యంతమూ చక్కగా అలంకరించుకుని ధాన్యం దంపుతూ ఆలాగే చంద్రలోకం చేరుకున్నదట! చైనావాళ్లు చంద్రునిలో మచ్చను కోతి అన్నారు.

మరొకదేశంలో వ్యాపించిన మరొక చిత్రకథ ఏమంటే:—ఒక మహామోసుడు ఆరుసెలలు సాయుచేసి చేసి, మూలకున్న వాళ్ల ముసలమ్మనిచేత ఎండలో కోపం వచ్చి, ఆమె కాళ్లుచేతులు పట్టుకొని గిర గిర తిప్పి అమాంతం గిరవాటువేస్తే, పాపం! ఆముసలిది నెల్లి నెల్లి చంద్రునిలంలో కుప్పలాగ కూలబడి పోయిందట. ఆముసలమ్మ రూపమే మనకు ఇప్పటికీ మచ్చలాగ చంద్రుడులో కనబడుతూ ఉన్నదట!

ఎస్కిమోలు చెప్పే కథ

గ్రువప్రాంతాల్లో ఉన్న ఎస్కిమో జాతివారు ఈ మచ్చనినుంచి ఒకొక్క తమాసాకథ చెబుతారు. సూర్య చంద్రులు ఒకతల్లి బిడ్డలు. సూర్యుడు పెద్దవాడూ, మగవాడూను; చంద్రుడు చిన్నది; ఆడపిల్ల. అన్నా చెల్లెలూ ఎంతో ముచ్చటగా ఆడుకుంటూ ఉండేవారు. ఒకమాటు ఎండలో అన్నగారికి చెల్లెలి మీద పట్టరాని కోపంవచ్చి వంటపొయ్యి దగ్గరవున్న బొగ్గులూ, బూడిదా గోనెటి నిండా తీసి చెల్లెలు మొగానకొట్టి పారిపోయినట! అప్పట్నుంచీ ఆ బొగ్గులూ బూడిదా చంద్రబింబమీద మచ్చలాగ మనకు కానవస్తున్నవి. ఈ కథ వింటే సూర్యుడు ఎంత దుర్మార్గుడు! ఎంత క్రూరుడు! అనిపిస్తుంది. కంసుడైనా చెల్లెలు దేవకి సుఖాన్ని బొగ్గులూ బూడిదా కొట్టలేదనిపిస్తుంది, మన వంటి హిందువులకు.

ఒక వర్ణన

దేవతలందరూ భోజనముచేసే వెండి పంచములాగ చంద్రబింబము తెల్లగా మెరుస్తున్నదనీ, ఆ భోజనాలవేళ కంచం చుట్టూ పంచె మెతుకుల లాగ చుక్కలున్నవనీ, ఆకంచంలో పెట్టిన పాత ఊరికి పచ్చడిలాగ చంద్రబింబంలో మచ్చ ఉన్నదనీ చిలకమర్తివారి వర్ణన.

చంద్రమా మనసోజాతః

ఇలాగ ఒక్క చంద్రబింబమునుగూర్చి అనేక వర్ణనలు ఎన్నెన్నో కవులు తలంచోకాలేని కల్పనలు అనేక జేరాలలో అనేకవిధాలుగా వ్యాపించిఉన్నవి. ముఖ్యమైనది ఒకటిఉన్నది. ఏమిటంటే చంద్రుడులో మచ్చలాగ కనబడే దృశ్యం ఒక మనుష్యుడు **Man in the Moon** అని పశ్చిమదేశాలవారు అంటున్నారు. ఒకటి మాత్రం నిశ్చయము. మన స్థూల మనస్సులకూ చంద్రుడికీ ఏదో సంబంధము ఉన్నది. చంద్రబింబం పూర్ణం అవుతూ వస్తూ వుంటే కొందరికి మనులు మందమయిపోతూ ఉంటుంది. ఈ అర్థం ఇచ్చేలాగా ఇంగ్లీషులో ఉన్నది. **When moon is full, wit is on the wane** "చంద్రమా మనసో జాతః" అనగా విరాట్పురుషుని మనస్సునుంచి చంద్రుడు పుట్టినాడని వేదము చెప్పుతున్నది.

చంద్రమండలముయొక్క అడ్డు కొలత రమారమి 2160 మైళ్లు. భూవ్యాసము సుమారు 8 వేల మైళ్లు. అలాగ భూవ్యాసములో 4 వంతు సుమారుగా చంద్రవ్యాసము ఉంటుంది. భూమి నుంచి సుమారు 30 చంద్రగోళాలు పట్టితే ఒక భూగోళమును నిండి పోతుంది. మన భూగోళమీద నున్న ఉత్తర దక్షిణ అమెరికా ఖండములు రెండూ కలిపితే వచ్చే పరిమితి చంద్రమండల ఉపరిభాగపు సరివి కి సరిపోతుంది.

చంద్రునికి స్వతహాగా తేజస్సులేదు. ఆద్దము ప్రతిఫలింప చేస్తూ ఉంటాడు. చంద్రలోకంలో నీరులేదు. నీటి ఆవిరి ఉన్నజాడ కూడా ఏమీ కానరాలేదు. పూర్వం ప్రచండమైన అగ్నిపర్వతాలు ఉండేవి. కాని అవి అన్నీ ఆరిపోయినవి. ఇప్పుడు కొండలు గోతులు, గాతలు మాత్రమే కనబడుతున్నవి. ఒకభాగపు దృశ్యం ఇక్కడ బొమ్మలో చూడవచ్చును.

బొమ్మలు ప్రమాణం

చంద్రుడు భూమినిచుట్టి వస్తూఉండే ఉపగ్రహము. గాలుగ ఎద్దులాగ భూమి చుట్టూ తిరుగుకొని చంద్రుడు వచ్చేసరికి 29 దినముల 12 గంటల 44 నిమిషముల చిల్లరకాలము అవుతుంది. ఇందులో భూమి చంద్రుడూకూడా కలిసి జంటగా రెండుదినముల అయిదు గంటల 51 నిమిషముల చిల్లరకాలము వెళుతారు. భూమిని చంద్రుడు పన్నెండుసార్లు తిరిగివచ్చేసరికి 54 దినముల 38 గంటల 48 నిమిషముల చిల్లరకాలము అవుతుంది. భూమి సూర్యుని చుట్టు ఒకసారి తిరిగిరావడానికు నక్షత్ర దినంచేత 365 రోజుల 6 గంటల చిల్లర కాలము పడుతుంది. నిజముగా సూర్యుని ప్రదక్షిణించివచ్చేది భూమిఅయినా, స్థూల దృష్టిచే సూర్యుడే కదులుచున్నట్లు కనబడుతుంటే సౌరమానం అని లోకంలో వ్యవహారం ఉన్నది. కాబట్టి భూమి సూర్యునిచుట్టూ తిరిగివచ్చే సౌర సంవత్సర కాలక్రమితికన్నా పన్నెండు చాంద్రమాసములకున్న మధ్య దేడా సుమారు పదకొండు రోజులు. ఋతువులు వ్యాప్తికి భంగంరాకుండా ఈతేడా సవరణ చేసుకోవడానికు వేసుకాలమంటే మన సిద్ధాంతులు మూడేళ్లకు ఒక అధిక మాసం వేసుకుంటున్నారు. ఈసిద్ధుబాటు జాన్సీ అయిపోతే చూచుకొని ఒకప్పుడు ఒకమాసం జారవిడిచేస్తారు. ఆ జారవిడిచే మాసానికు లుప్తమాసం అని పేరు, పదక 120 ఏళ్ళక్రిందట ఒక లుప్తమాసం తప్పనైనది. మళ్లీ సుమారు 20 ఏళ్లలో ఒక లుప్తమాసం రాగలదు. లుప్తమాసంగల సంవత్సరంలో పదకొండు మాసములుమాత్రమే ఉంటవి.

చంద్రబింబము చూచినప్పుడు బహు మనోజ్ఞంగా ఉంటుంది. పండు వెన్నెల-పుచ్చపూవులాగుంటే వెన్నెల పండే ఆరుబయట్టున్ని వెన్నెల అని తరుచుగా చెప్పుకుంటూ ఉంటారు. మనవాళ్లు చంద్రోదయమును, చంద్రున్ని కావ్యంలో వర్ణించి తీరాలన్నారు అలంకారశాస్త్రవేత్తలు. చల్లని వెన్నెలలో విహారంచేస్తూ ఉంటే హాయి హాయిగానిపిస్తుంది. చల్లదనం దగ్గరవుంటే చందమామ అంటే అందరికీ ప్రీతి. మీకూ, నాకు లోకానికీ, అందరికీ గూడా చక్కనిమామా-చందమామ. ప్రరాములవారుగూడా చిన్నప్పుడు చందమామ నితెచ్చి చేతికివ్వమని పోయపెట్టి తేకపోతే అద్దంలో చంద్రబింబం చూపించి మంత్రి సుమంత్రుడు ఊరుకోబెట్టినాడట!

వంట ఇంటి కుందేలు

చంద్రుడు శశాంకుడనీ చంద్రబింబంలో కుందేలు ఉన్నదని కొంతమంది అనుకుంటారని చదివినాము. ఈకుందేటిని గూర్చి మన తెలుగుకవులు చేసిన అద్భుత కల్పనఒకటిఉన్నది. కృష్ణుడుండిన ద్వారపట్నంలో మేడలు మంచి ఎత్తుగా ఉన్నవని వర్ణించడంలో ఎంత యెత్తుగా ఉన్నాయంటే ఆకాశం అంటుకున్నవి చంద్రబింబం తాకుతున్నవన్నాడు, చేమకూర వెంకటకవి. అంతి యెత్తుగల మేడలమీద నిలబడ్డవాళ్లకు చంద్రమండలపు కుందేలు చేతికి అందితే పట్టుకొని "ఇది ఎక్కడకు పోతుంది? మన చేతిక్కివది వంటయింటి కుందేలు" అన్నారట—ద్వారక పట్నంలో మేడలమీదివారు.

నెల

కవులు నిరంకుశులు. వారి అద్భుత కల్పనలకు చమత్కార రచనలకు అడ్డేమైనా ఉన్నది గనకనా? నిజంగా లెక్కకు చంద్రునికీ భూమికీ మధ్య సుమారు దూరము రెండులక్షల నలబయి వేలమైళ్లు. చంద్రుడు తనలో తాను తిరుగుతూ, భూమిచుట్టూ అంత దూరానవుండే ప్రదక్షిణం చేసుకొని వస్తున్నాడు. చిత్రమేమంటే చంద్రుడు తనలో తాను తిరుగుటకూ నెలరోజులు పడుతుంది. భూప్రదక్షిణ పూర్తికి ఆ నెలరోజులే ఇంచుమించుగా పడుతుంది. కాబట్టి చంద్రనోకంలో ఎల్లప్పుడూ ఒక్క సగమే మనకు కనబడుతుంది. తక్కిన సగము నోళయూ మనకు ఎన్నడూ కనబడదు. మన లోకంలో పాటక జీవం అంతా చంద్రుణ్ని నెల అంటారు. చంద్రోదయమైనే "నెలపొడిచింది" అంటారు. చంద్రుని మూలముగా మనము నెలను నిర్ణయించి నెలలు సంవత్సరాలు గణిస్తున్నాము. ఈ విధంగా కాలగతిని నిర్ణయించుటకు ఒక కొలత సాధనము ఒక పద్ధతిగా, ఒక మానికగా నిత్యజీవనములో చంద్రుని వాడుకచేయుచున్నాము. సంస్కృతి 'మాస' శబ్దమునుండి ఇంగ్లీషు Moon శబ్దముపుట్టినదని విద్వాంసులు ఊహిస్తున్నారు. ఈవిధముగా కాలమానము నిర్ణయించుటకు ఒక సాధనము, మన పాయమైన సాధనము. ఈచంద్రునిగూర్చి కాస్త తెలుసుకున్నాము. కాని కాలం అంటే ఏమిటో?

వీరసంస్కరణ మందిరం

శ్రీ కొండవెంకటప్పయ్య

గన్నవరం-గోదావరి జిల్లా కొవ్వూరు గ్రామంలో "వీరసంస్కరణ మందిరము" 1942 సంవత్సరం ఏప్రిలు నాసములో స్థాపింపబడినది. ఇందు కాంగ్రెసు కార్యక్రమములో పాల్గొని ధనమపదించిన త్యాగమూర్తులైన కాంగ్రెసు ప్రచారకుల జీవితచరిత్రలు కూడా నొక పుస్తకముగ ప్రకటింపవలసినియును ప్రయత్నములు సాగుచున్నవి. అట్టి ప్రచారకుల జీవితచరిత్రాంశములను తెలుపవలసిన యీ పుస్తకము వ్యవహారార్థ అయిన శ్రీ లెబ్బాప్రగడ మంచేశ్వర శర్మగారు పత్రికలద్వారా కాంగ్రెసు అభిమానులను కోరినప్పటికి యింతవరకును అట్టి సంజాయిషీ యెవరును పంపకపోవుట శోచనీయమైన విషయము. ఆ సంజాయిషీ సమకూర్చుటకు గాను కొట్టువారు వ్యవస్థలను ఈ సంస్థల నిర్వహణలలో ప్రశస్తగారికి సోదరుడుగనున్నట్టియా శ్రీ జ. వి. యస్. అప్పారావుగారు కిష్ణాంధ్రపత్రికలలో సంచారము చేయుచున్నారు. ఇది చక్కని పవిత్రమైన కార్యమైనందున, మనతోడనూడి పనిచేసిన దివంగతులైన, సోదర ప్రచారకుల చిరకాల సంస్కరణార్థము శ్రీ మంచేశ్వరశర్మగారు పూనుకొనిన యీ మహత్కార్యమును నెరవేర్చుట మన కర్తవ్యమని తలంచి కాంగ్రెసు అభిమానులు దొల్లిరును ఇట్టి కార్యమునందు సానుభూతితో వారికి, తమకు తెలిసినంతవరకు సంజాయిషీ యిచ్చి తోడ్పడుదురుగాక యని కోరుచున్నాము.

ఈ సంస్కరణమందిర ప్రతిష్ఠానకు పూర్వమే కాంగ్రెసు ప్రచారకులలో వికమత్యేయును, రాజకీయార్థ విషయ పరిజ్ఞానమును, కార్యదీక్షయు పెంపొందించుటకు కాంగ్రెసు ప్రచారక సమితి ప్రారంభించబడినదనియు, ఆర్థిక, విద్యా వ్యాపార మందిరి స్థాపింపబడినది. మరియు విద్యావ్యాప్తికి పాఠ్య గ్రంథములను నిర్మాణమునావించి మామిడిపూడి వెంకట రంగయ్యగారు మొదలగు విద్యోన్నతుల పాలుభూతి సహాయ్యములతో పరీక్షలు కూడ నడిపింపబడి ఉత్తీర్ణులైనవారికి పట్టప్రదానములు చేయబడుచున్నవి. కొంతమంది ఉద్ధరణ కార్యము యింతతో జోడింపబడి, విశాఖపట్టణం జిల్లా గూడెములు ప్రాంతపు కొండజాతులమధ్య పాఠశాలలు స్థాపించి గుడులు వగైరాలు, నేరి నేయుట, మొదలగు పనులు సహితము సాగించబడుచున్నవి. అఖిలభారత హరిజన సేవకసంఘ కార్యదర్శిగారైన శ్రీ శర్మగారు స్వయంగా ఆ జనులమధ్య జరుగుచున్న కార్యక్రమమును వీక్షించి, సంపూర్ణ సానుభూతిని ప్రకటించి, ద్రవ్యసహాయమును కూడా అప్పటప్పటికి చేయుచు పత్కార్యాభివృద్ధిని ప్రోత్సహించుచున్నారు. ఈ ఉద్యమము మహాత్మా గాంధీగారి యొక్క ఆశీస్సులను కూడా పొందినది.

శతాబ్దాలనుండిన సంస్థల కన్నిటికిని యీ వీర సంస్కరణ మందిరమునే కార్యస్థానములు వేర్వేరుగా ఏర్పరుపబడియున్నవి. మరియు నందు రమారమి రు. 1500 ల విలువగల పుస్తకాలు, ఆర్థిక విషయములనుగూర్చిన ప్రమాణగ్రంథములతో ఒక గ్రంథాలయమునూడ నెలకొల్పబడినది. ఇట్లు అనన్యమైన, ప్రాధాన్యత వహించిన యీవీరసంస్కరణమందిరం, ఆంధ్రదేశమున ప్రజల హృదయమునాకర్షించి యాత్రార్థులుగ విలసిల్లుగాకయని ఆశించుచున్నాము.

ఇట్టి సంస్థవీరునాను మహాత్కార్యమును ఏకైకదీక్షతో నెరవేర్చుచున్న శ్రీ మంచేశ్వరశర్మగారు యీ మధ్య కాలమున మిక్కిలి అనారోగ్యస్థితిలోయుండి పరమేశ్వరుని కృపవలన, ప్రాణాపాయము తప్పించుకొని, శేషజీవితమును కడచి యితనగ్రామ సందర్శనము చేయవలసిన బలహీనస్థితిలో యున్నారు. మాకు తెలిసిన యీ కార్యములలో యిప్పటికి తోడ్పడుచున్నవారు పైనుదహరించిన అప్పారావుగారు ఎం. పి. పరీక్షియరు కృష్ణాజిల్లా యిరుకులు. వీరుకాక శ్రీత్రైనాబుతో పాటు పూటకూళ్ళ పూటేరుగ పనిచేయుచున్నారు. కాపున యిట్టిదీక్షతో కార్యనిర్వహించిన పత్కార్యములప్రశంసాజనులను పొందుగాగమనించి ఎల్లరును తమకీతి సహాయము చేయగల్గుగాక యని కోరుచున్నాము.

ప్లాంటర్స్‌వారి
ప్రసిద్ధిగాంచిన రెండు బ్రాండులు చవకగాలభించునట్టివి
నీలగిరి టీ లలో



ప్లాంటర్స్ కంపెనీవారి ఈ రెండు బ్రాండులు మీకు యిష్టం కాగలవని మాకు తెలుసు—ఇవి కాంగో, ఫామిలీ మిక్చర్ బ్లెండ్‌లు. ఏటి ఖరీదు తక్కువే అయినప్పటికీ. వీటిలోగల రుచి, సువాసన, ఉత్కృష్టత మీకు ఆనందం కలిగించునవి. ఇంటిదగ్గర ప్రతినిత్యం వాడుకోడానికి వీటిలాగావుండురీతిని తయారుచెయ్యబడినట్టివి. ఇవి అనుదినం ప్రసిద్ధిచెందుతున్నవి. వీటి ఖరీదు తక్కువ గనుక, నిజంగా మాడికకు సుఖపు.

ఈ ఉత్తమరకం టీలను నేటినుంచే ప్రారంభించండి

ప్లాంటర్స్ కంపెనీ లిమిటెడ్
కూనూరు, నీలగిరి. ద. ఇండియా



Exide
స్టార్టు చేయుటకు & లైటుకు

సోలర్ వీరు:—
ది జనరల్ ఇలెక్ట్రిక్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.
మౌంట్ రోడ్, బాంబేరోడ్, మద్రాసు.
మరియు, బెంగుళూరు, కోయంబత్తూరు, హైదరాబాదు.

తమరు పరాకు చిత్తగిస్తున్నారు!

..."సిజర్సు సిగరెట్లు త్రాగకపోవడంవల్ల. సిగరెట్ కాల్చటంలో విచక్షణగలవారందరికి అవి నంద నుండీ అత్యంతప్రియంగా వున్నవి—"సిజర్సు" కాల్చకుండా వుండలేనంత మంచిసిగరెట్లని వారికి తెలుసును

10 సిగరెట్లు 4 అణాలు

WILLS's SCISSORS CIGARETTES

విజయవంతమైన 4-వ వారం
ఆగస్టు 10 తేది శుక్రవారంనుండి
సెలెక్టు మద్రాసు
నో షో 2 ఆటలు
సా॥ 6-15, రా॥ 9-30 గంటలకు.
శని, ఆదివారములు సాయంత్రం 3 గంటలకు
మ్యాటినీ షో లు.
ముంతాజ్ శాంతి, వుల్లాస్
నటించిన
గీతాంజలి పిక్చర్సువారి
రంగుసీనుల సంగీతమయ చిత్రము
సవాల్
(గాత్ర మనాణి)
రాబోవు చిత్రము:
దుర్గా ఖోటే. చంద్రమోహన్,
వీణాక్షి, ముబారక్ నటించిన
ప్రదీప్ పిక్చర్సువారి చారిత్రాత్మక చిత్రం
పన్నాధై

అతంకనిగ్రహ మాత్రలు
సప్రసిద్ధమైన ఇండియన్ టానిక్. బలము, దార్ఢ్యము, ధాతుపుష్టికి యీ మాత్రలు దివ్యమైనవి. 32 మాత్రల డబ్బీ ఖరీదు రు. 1—4—0.
అతంకనిగ్రహ ఫార్మసి,
28, బ్రాడ్వే, మద్రాసు.
దొరకు చోట్లు:
1. శ్రీనివాస మెడికల్ స్టోర్సు, పాత్కులోట్. బెజవాడ.
2. ఆనంద్ ఫార్మసి, మచిలీపట్నం.
3. ఎం. వెంకటనారాయణ, వాల్‌డీలర్, కాకినాడ.

Here is none better than
JAMUNA
HERBAL OINTMENT
A Magic Cure for Wounds, Cuts, Burns, & All Skin Diseases.
జమున
పుండ్లు, కోతలు, కాలుట్లు, గజ్జిమొదలగు సమస్త చర్మవ్యాధులను మాస్పుటలో పేరుగాంచినది.
PISAY CHEMICAL WORKS, GUNTAKAL.
అమర్‌చంద్ శోభాచంద్, మద్రాసు.

12 విలువైన వస్తువులు రు5

ప్రతి నాణెము ఈ విలువైన 12 వస్తువులు రు 5 లకు లభించును. (1) 500 అడుగుల పోకర్ బార్బెడ్ వైర్ (2) లిలెట్ సేఫ్టీరేజరు బ్లేడ్ (3) మేటింగ్‌బ్రష్ (4) బూట్ పాలిష్ బ్రాస్ (5) సబ్బు నలబి (6) వర్సాయ డీలు 4 (7) సువాసన పుష్పరాజ్ నూనెసీసా (8) సువాసన పాసెంబిగా సబ్బు (9) బ్యూటీస్నాకీసా (10) టాయిలెట్ పౌడరు (11) టబ్బో స్పోరిసా (12) నెయిల్ (గోరు) పాలిష్. ప్యాకింగు, పోస్టేజి రు. 1-4-0. Correspondence in English.
BRITANNIA STORE,
103, Hari Ghosh Street, Calcutta.

భద్రతకు - పూచికి ఈ కంపెనీలో బీమాచేయుడు
ది ఆర్యన్ చాంపియన్ యిన్‌స్యూరెన్సు కం॥ లి॥
7-10, యెల్లింగ్‌స్టన్ సర్కిల్, పోస్టు, బొంబాయి.
క్రమాభివృద్ధి నొందుచున్న బీమా సంస్థ.
దక్షిణ యిండియాకు చీఫ్ యేజంట్లు:
ఆర్. బాలునాయుడు, సింగన్లూరు, పోస్టు, కోయంబత్తూరు.
ఆకర్షణీయమైన యేజన్సీషరతులకు. చీఫ్‌యేజంట్లకుగాని. హెడ్డాఫీసుకుగాని వ్రాయుడు.
డి. ఎం. కుంతా, మేనేజరు.
బి. హెచ్. పటేల్, మేనేజింగు డైరెక్టరు.
(Ind)

ఆగస్టు 10 శుక్రవారమునాడు విజయవంతమగు ఆకంఠము
సాగర్ - మదరాసు
శుక్ర, శని, ఆదివారాలు రోజుకు 3 ఆటలు.
ఇతర రోజుల్లో 2 ఆటలు. సాయంత్రం 6-15, రాత్రి 9-30 గంటలకు
స్వర్ణలత, ఈశ్వర్‌లాల్, చార్లి, చంద్రమోహన్ ప్రభృతులతో
సన్ ఆర్ట్ పిక్చర్సువారి సంగీతభరిత, హాస్యపూరిత సుఖాంతచిత్రం
ఉస్-పార్
డైరెక్టరు: సి. యం. ల్యూహర్, బి. యస్‌సి.
ప్రేమమయము హాస్యసమ్మిళిత మనోచిత్రము.
మీరు సకుటుంబ బంధుమిత్రముగా వచ్చి చూచి ఆనందించుడు.

కాంగ్రెస్ ముస్లింవర్గం బలపడాలి

(శ్రీ చావలి వెంకట హనుమంతరావు)

[లాహోరు డెయిలీ హెరాల్డ్ సంపాదకులు]

సిమ్లా సమావేశము విఫలమగుటనుగురించి హిందూదేశమందును ఇతరదేశములందును అనేకులు వివిధ దృక్పథములనుండి తమ అభిప్రాయములను ప్రకటించియున్నారు. సమావేశము జరుగుచున్నప్పుడు నేను "ఆంధ్రపత్రిక"యందు వ్రాసినవ్యాసములో అప్పటి పరిస్థితులనుబట్టి నా అభిప్రాయములను తెలియపర్చియుంటిని. లార్డ్ వేవల్ అవసరమనుచో జిన్నాగారిని పిలచి, ముస్లిమ్‌లీగును వివక్షపెట్టి తన ప్రణాళికను ఆచరణలోనికి తీసుకొనివచ్చుటకు సిద్ధపడియుండిన కాని సమావేశము విఫలమగుట తప్పదని ఆ వ్యాసమందు వ్రాసియుంటిని. సిమ్లాసమావేశమును కాలపరిమితిలేకుండ వాయిదా వేయుటకు ముందు లార్డ్ వేవల్ చేసిన ప్రసంగములో ముఖ్యరాజకీయ కక్షులలో ఒకటియగు ముస్లిమ్‌లీగ్ కార్యనిర్వాహకవర్గము ఏర్పాటుకు పేర్లను ఇచ్చుటకు నిరాకరించుటచే సమావేశమును ఆపు చేయవలసి వచ్చినదని స్పష్టముగ చెప్పియున్నాడు. ఆప్రసంగములోనే సమావేశము విఫలమగుటకు ప్రధాన బాధ్యత తనదేకాని ఇంకెవరిది కాదనియు, గానిగుకించి వివాదపడుట కవసరము లేదనియు కూడ నొక్కి చెప్పియుండెను.

వేవల్ ఈవిధముగ బాధ్యత తన భుజములపై వేసుకొనినప్పటికిని తరువాత ప్రచురింపబడిన జిన్నా-వేవల్ ఉత్తర ప్రత్యుత్తరములనుబట్టి చూచినను, సిమ్లా సమావేశములో పాల్గొనిన వివిధనాయకుల సంభాషణలనుబట్టి చూచినను నిజముగ సమావేశము భగ్నమగుటకు కారణము జిన్నాగారి మొండిపట్టుదలవలనే యని స్పష్టమగుచున్నది. ఈ సందర్భములో ఒకటిరెండు విషయములు జ్ఞాపకముంచుకొనుట సుఖ్యావశ్యకమని నా అభిప్రాయము. ఒకటి. కాంగ్రెస్ అధ్యక్షుడగు మౌలానా ఆజాద్‌గారు తను కలకత్తా స్టేటుమెంటులో తెలియపర్చిన విషయము. ఆయన చెప్పినదేమనగా, జిన్నా కాంగ్రెస్‌వాదులను జాతీయ మహమ్మదీయ ప్రతినిధులు కార్యనిర్వాహకవర్గములో చేర్చబడుట కిష్టగించనిచో, ఇద్దరు కాంగ్రెస్‌కుకాని, లీగుకుకాని చెందని మహమ్మదీయ నాయకులను చేర్చుట కంగీకరింపవలెననియు, అట్లంగీకరించనిచో కాంగ్రెస్ మహమ్మదీయుల పేర్లను లిస్టునుండి తొలగింపకుండుటకు సంసిద్ధులుగా నున్నామనియు దీనికి జిన్నా గాంగీకరించక పోవుటచే, మరల ఆజాద్ కనీసము ఒక్క మహమ్మదీయ నాయకునిపేరైనను చేర్చుట కంగీకరింపవలెనని జిన్నాగారిని కోరిరి. దానికి కూడ జిన్నా అసమ్మతిని తెలియచేయుటచే ఆప్రతిపాదన అంతటితో ముగింపబడెను. దానితరువాత వేవల్ తనంతట తానే జిన్నాగారితో కాంగ్రెస్ మహమ్మదీయ నాయకులను చేర్చుట కాతనికి అంగీకారములేనిచో, లీగుకు చెందనట్టియు పంజాబు యూనియన్టిపార్టీకి చెందనట్టియు ఒక్క మహమ్మదీయ నాయకుని చేర్చుటకైన ఇష్టపడవలెనని కోరియుండెను. జిన్నాగారికి కాంగ్రెస్ మహమ్మదీయులనిన ఎంత అయిష్టమో యూనియనిస్టు మహమ్మదీయులనినను అంత అయిష్టమే. కాన వేవల్ చేసిన ప్రతిపాదనకు కూడ ఆతడు ఎంతమాత్ర మంగీకరించలేదు. కాంగ్రెస్ అధ్యక్షుడు కాంగ్రెస్‌కు చెందిన జాతీయ ముస్లిమ్ ప్రతినిధులను నిజవాదులు కెప్పుడు అంగీకరించెనో అప్పటినుండియు పంజాబు గవర్నరగు సర్ జెర్ట్ రాండ్ గ్లాన్సీ సిమ్లా సమావేశము విఫలమగుటనుగురించి హిందూదేశమందును ఇతరదేశములందును అనేకులు వివిధ దృక్పథములనుండి తమ అభిప్రాయములను ప్రకటించియున్నారు. సమావేశము జరుగుచున్నప్పుడు నేను "ఆంధ్రపత్రిక"యందు వ్రాసినవ్యాసములో అప్పటి పరిస్థితులనుబట్టి నా అభిప్రాయములను తెలియపర్చియుంటిని. లార్డ్ వేవల్ అవసరమనుచో జిన్నాగారిని పిలచి, ముస్లిమ్‌లీగును వివక్షపెట్టి తన ప్రణాళికను ఆచరణలోనికి తీసుకొనివచ్చుటకు సిద్ధపడియుండిన కాని సమావేశము విఫలమగుట తప్పదని ఆ వ్యాసమందు వ్రాసియుంటిని. సిమ్లాసమావేశమును కాలపరిమితిలేకుండ వాయిదా వేయుటకు ముందు లార్డ్ వేవల్ చేసిన ప్రసంగములో ముఖ్యరాజకీయ కక్షులలో ఒకటియగు ముస్లిమ్‌లీగ్ కార్యనిర్వాహకవర్గము ఏర్పాటుకు పేర్లను ఇచ్చుటకు నిరాకరించుటచే సమావేశమును ఆపు చేయవలసి వచ్చినదని స్పష్టముగ చెప్పియున్నాడు. ఆప్రసంగములోనే సమావేశము విఫలమగుటకు ప్రధాన బాధ్యత తనదేకాని ఇంకెవరిది కాదనియు, గానిగుకించి వివాదపడుట కవసరము లేదనియు కూడ నొక్కి చెప్పియుండెను.

వేవల్ ఈవిధముగ బాధ్యత తన భుజములపై వేసుకొనినప్పటికిని తరువాత ప్రచురింపబడిన జిన్నా-వేవల్ ఉత్తర ప్రత్యుత్తరములనుబట్టి చూచినను, సిమ్లా సమావేశములో పాల్గొనిన వివిధనాయకుల సంభాషణలనుబట్టి చూచినను నిజముగ సమావేశము భగ్నమగుటకు కారణము జిన్నాగారి మొండిపట్టుదలవలనే యని స్పష్టమగుచున్నది. ఈ సందర్భములో ఒకటిరెండు విషయములు జ్ఞాపకముంచుకొనుట సుఖ్యావశ్యకమని నా అభిప్రాయము. ఒకటి. కాంగ్రెస్ అధ్యక్షుడగు మౌలానా ఆజాద్‌గారు తను కలకత్తా స్టేటుమెంటులో తెలియపర్చిన విషయము. ఆయన చెప్పినదేమనగా, జిన్నా కాంగ్రెస్‌వాదులను జాతీయ మహమ్మదీయ ప్రతినిధులు కార్యనిర్వాహకవర్గములో చేర్చబడుట కిష్టగించనిచో, ఇద్దరు కాంగ్రెస్‌కుకాని, లీగుకుకాని చెందని మహమ్మదీయ నాయకులను చేర్చుట కంగీకరింపవలెననియు, అట్లంగీకరించనిచో కాంగ్రెస్ మహమ్మదీయుల పేర్లను లిస్టునుండి తొలగింపకుండుటకు సంసిద్ధులుగా నున్నామనియు దీనికి జిన్నా గాంగీకరించక పోవుటచే, మరల ఆజాద్ కనీసము ఒక్క మహమ్మదీయ నాయకునిపేరైనను చేర్చుట కంగీకరింపవలెనని జిన్నాగారిని కోరిరి. దానికి కూడ జిన్నా అసమ్మతిని తెలియచేయుటచే ఆప్రతిపాదన అంతటితో ముగింపబడెను. దానితరువాత వేవల్ తనంతట తానే జిన్నాగారితో కాంగ్రెస్ మహమ్మదీయ నాయకులను చేర్చుట కాతనికి అంగీకారములేనిచో, లీగుకు చెందనట్టియు పంజాబు యూనియన్టిపార్టీకి చెందనట్టియు ఒక్క మహమ్మదీయ నాయకుని చేర్చుటకైన ఇష్టపడవలెనని కోరియుండెను. జిన్నాగారికి కాంగ్రెస్ మహమ్మదీయులనిన ఎంత అయిష్టమో యూనియనిస్టు మహమ్మదీయులనినను అంత అయిష్టమే. కాన వేవల్ చేసిన ప్రతిపాదనకు కూడ ఆతడు ఎంతమాత్ర మంగీకరించలేదు. కాంగ్రెస్ అధ్యక్షుడు కాంగ్రెస్‌కు చెందిన జాతీయ ముస్లిమ్ ప్రతినిధులను నిజవాదులు కెప్పుడు అంగీకరించెనో అప్పటినుండియు పంజాబు గవర్నరగు సర్ జెర్ట్ రాండ్ గ్లాన్సీ

వలసిన పనులలో ప్రధానమైనది కాంగ్రెస్ జాతీయ మహమ్మదీయులను ఒక బలమగు సంఘముగ చేయుటయే యనియు, అట్లు జాతీయ మహమ్మదీయ సంఘమును పెంపుచేసి జరుపబడకపోయినచో లీగ్ పక్షమువారు ఎన్నికలలో విజయమొందుటకు చాల అవకాశములు కల్పించబడుననియు నిక్కచ్చిగ చెప్పియున్నాడు. ఈపని చాల ప్రధానమైనదని వేరుగ చెప్ప నక్కరలేదు; దాని ప్రాముఖ్యత మౌలానా ఆజాద్‌గారు కూడ గ్రహించినట్లు అనేక భాషణములు కావచ్చియున్నవి. ముస్లిమ్ లీగ్ పక్షమువారిమధ్య నంటనే రాష్ట్రీయ శాసనసభలకు, కేంద్రశాసనసభకు కూడ ఎన్నికలు జరుపబడవలెనని తీవ్రఆందోళన చేయుచున్నారు. జాతీయవాదులను మహమ్మదీయులను, ఇతరలీగ్ పక్షము చెందని మహమ్మదీయులను తమతమ పార్టీలను బలపర్చుకొనుటకు చేయుప్రయత్నములు కొనసాగకముందే ఎన్నికలు జరిగిన లీగుపక్షమునకు గొప్పవిజయము కలుగుననియు, సిమ్లాసమావేశములో జిన్నాగారు చేసిన ప్రధానవాదములకు బలము చేకూరుననియును, వారిఉద్దేశ్యము అందువలన జాతీయవాదులందరును తమ కక్షను బలపర్చుకొనుటకు ఎంతమాత్రము ఆలస్యము చేయకూడదు.

రెండవది: క్రొత్తగాజరిగిన బ్రిటిష్ ఎన్నికలలో లేబర్ పక్షమువారికి గొప్ప విజయము చేకూరుట హిందూదేశదృష్టమునుండి ఒక గొప్పలాభకరమగు విషయముగ గ్రహించవలసి యున్నది. అమెరికాగారు ఎన్నికలలో ఆపజయమొందుట ఒక గొప్పసంగతి. ఎవరు క్రొత్తగా ఇండియా మంత్రిగా ఏర్పాటుకాబడినప్పటికిని, లేక ఇండియామంత్రిత్వము పూర్తిగ విడనాడబడి హిందూదేశవ్యాపారములు కొమన్‌వెల్త్ మంత్రివేత్తలలో పెట్టబడినప్పటికిని, ఇదివరకు కన్న ఎక్కువశ్రద్ధగాను, తీవ్రముగాను, త్వరగాను ఈదేశపుమధ్య అంతరించబడి పరిష్కరింపబడుట కవకాశములు కలవు. లేబర్ పార్టీవారు వెంటనే హిందూదేశమునకు సంపూర్ణ స్వరాజ్యమిచ్చి దేశమును పట్టికల్లలేకోవచ్చును. కాబట్టి హిందూదేశసమస్యను ఇదివరకు చర్చిల్ ప్రధానిత్వములోవలె అటు ఇటు కాకుండ నిలువబెట్టెదరని తలంచుట పొరపాటు. కాన వేవల్ వీలైనంత త్వరలో క్రొత్తబ్రిటిష్ ప్రభుత్వముతో సంప్రతించి తన ప్రణాళికను ఆచరణలోనికి తీసుకొనివచ్చుటకు ప్రయత్నించవలసియున్నది. అవసరమైన లీసుసంధానకర్త సిరాజని, దానిసహకారము లేకపోయినచో క్రొత్తకార్యనిర్వాహకవర్గము ఏర్పాటుచేయుట ఆయనవిధియని చెప్పవలసియున్నది. క్రొత్తకార్యనిర్వాహకవర్గ మేర్పాటుకాబడిన, ఆప్రభుత్వమువారు ఎప్పుడు కేంద్రరాష్ట్రశాసనసభలకు ఎన్నికలు జరుపవలెనో నిశ్చయించుటకు కాశముండును. అదియుకాక రాష్ట్రములలో కాంగ్రెస్ మంత్రివర్గములను పునరుద్ధరించుటకు తన ప్రయత్నములను చేయుటకు కూడ వీలగును. రాష్ట్రమందు ప్రజాసమ్మతిపై ఆధారపడి యుండు మంత్రివర్గములనుగుట ప్రస్తుత సందర్భములలో చాల ముఖ్యావశ్యకమని వేరుగ చెప్పనక్కరలేదు.

ఉత్తరాలు

సి. ఐ. డి.లగోల

ఒకతూరి నేను రైలులో పోవుచుండగా చాల స్టేషనులలో 'సి. ఐ. డి.'లు నా టిక్కెట్టు చూపమన్నారు. నేనుకూడ వేసికొని కొంచెము గోలచేసి. వారడిగిన ప్రశ్నలకన్నిటికిని నేను వడిగనే సమాధానమిచ్చుచు వచ్చితిని. నాతోడి బాటసారు లందరును సన్నాక సాధువుగనో, పకీరుగనో పరిగణించిరి. ప్రతి స్టేషనునందును నన్నిటులు కలవరపడుచుచే బాటసారులు సి. ఐ. డి. వారిని తిట్టుచు, పాప మీ సాధువును వృథాగా నేల కష్టపెట్టుచున్నారని తిరుగబడి నాచెవి జూచి 'ఈబస్ మాషులకు టిక్కెట్టు చూపవలె' దని నాకు జెప్పిరి. —మహాత్మాగాంధీ.

తెలుగు కవుల తాంబూలం

రాజుల ఆశ్రయమున బెరుగ సంకల్పించిన ఆంధ్ర సాహిత్యమునకు ఆంధ్రదేశమును పాలించిన రాజులందరును ప్రాయశః కొనుక కప్పములను చెల్లించియున్నారు. వారు కర్ణాటకులయి యుండవచ్చును; తమిళులయి యుండవచ్చును; మలయాళమువారయి యుండవచ్చును, చివరకు మహమ్మదీయులే యైయుండవచ్చును! తెలుగు దేశమునేలు సంబంధముండునంతవరకు, తెలుగు నేలమండి కందాయమును వసూలు చేయునంతవరకు తెలుగు కవి- కావ్యములలో వారికి సంబంధము తప్పట కష్టము. తెలుగు కవులు తమ తాంబూలమును అట్లు భద్రపరచుకొని యుండిరి!

—దాళ్లపల్లి అనంతకృష్ణశర్మ.

మీ విడ్డ జబ్బుగానుండి అవస్థపడుచున్నయెడల బి. సి. పి. డబ్లియు.
గ్రైప్ మిక్శ్చర్

దివ్యంగా పనిచేయును.
అజీర్ణము, పిత్తము, బంకవిరేచనములు, పండ్లువచ్చుకాలమున సాధారణముగ కలుగు జబ్బులు వగయిరా లన్నిటిని కుదుర్చును.
BENGAL CHEMICAL
Calcutta ;; Bombay.
ఏజంట్లు: ఎం. దేవాయి గౌండర్ అండ్ కో, 41, బందరువీధి, మద్రాసు.

సిఫిలిస్-గనేరియా
లక్షణములు, మందులుగల పుస్తకమును సంపాదనకు రిప్లయికార్డు పంపుడు. నెలరోజులకు సదాయి ఫంజీవిమాత్రంకు ఇచ్చుటోజతో రు.5/9. గనేరియా సంజీవిమాత్రంకు రు 4/9/- M. O. పంపుడు. అమోఘము. యిచ్చావశ్యము. ఆలసించినపాయం.
సంజీవిఫార్మసీ H.O. బెజవాడ, గవర్నరుపేట.

కోళ్లరోగనివారిణి
కోళ్లకునుకు, రోగమునకు దివ్యమైన మందు. మరియు, కోళ్లకుగలుగు సమస్తరోగములను కుదుర్చును. 250మాత్రలుగల సీసా వెల రు 1/4 పైకింగు. పోస్టేజి వేరు. వలయువారు దిగువనిరునామాకు వ్రాయుడు: కోళ్ల వైద్యశాల, ఆలూరు, అల్లారిజిల్లా.

నాజూకుగానుండి ఆరోగ్యమును ఎందులకు అభివృద్ధిచేసుకొన కూడదు?
ప్రతిదినము రాత్రిళ్లు రెండు బైల్‌బీన్స్ సేవించు విధానమును మీరు ఆచరణయందుంచిన మీరు నాజూకుగాను, దృఢముగాను, అందముగానుండి సుఖముగా నుండవచ్చును. బైల్‌బీన్స్ వనస్పతి సంబంధమైనవి. ఇవి దేహదార్ఢ్యము కలిగించును. రక్తమును పరిశుద్ధపఱచి, మలిన పదార్థములను విసర్జించును. ఆరోగ్యమును అభివృద్ధిపఱచును. ముఖలావణ్యము చేకూర్చును.

యౌవనము, సౌందర్యము, పటుత్వము కలిగి నాజూకుగాను, ఆకర్షణీయముగా నుండుటకు తోడ్పడును.
బైల్‌బీన్స్ మీ ఆరోగ్యమును దేహదార్ఢ్యము కాపాడును.

క్రొత్తస్టాకులు వచ్చినవి
లోకల్ ఏజంట్లు:
దాదా అండ్ కో, పి. టి. మద్రాసు.
BILE BEANS

వీరరత్న (నెం. 2) తైలము
దీనిని జననేంద్రియముపై దుర్దినయెడల, బాల్యమునందలి, అనేక దురభ్యాసముల వలనను జననేంద్రియము దార్ఢ్యము తప్పి బలహీనమైపోవుట, దీనివలన ఏర్పడు నరముల దౌర్బల్యము, నపుంసకత్వము, మొదలయినవాటిని శీఘ్రముగా నివారించి, నరములకు బలమును కలిగించి సంసారమున ఉత్సాహ మొనగుచు, చేయి దూటలవలన లాభమే మి ఉపయోగమే నిజమయిన దృష్టాంతము, దీనివలన గాయములు, పుండ్లు ఏర్పడవు.
చెల సీసా 1-3 రూ, 1-8-0. పోస్టేజి వేరు
వీరరత్న ఫార్మసీ, 20, గైనెబజారు, న్యూమార్కెట్, దెంగుపూరు సిటీ.

పురుషుని దుర్బలము పైన పడతిసౌశీల్యము విజయము చెందుతుంది.

రమణీ ఋజుత్వ ప్రభావముచు ఆచంద్రార్కముగా ప్రతిష్ఠించిన
రాజకుమార్లువారి ఉత్తమ పౌరాణిక చిత్రము
వర్షాత్ పే ఆప్నా డేరా
మనుజుని పరిణామ పతనముల మానసికచిత్రము.
నటీనటులు:
పద్మనాభ, ఉల్లాస్, శాంతారెడ్డి, బేబి నలిని
డైరెక్టర్: వి. శాంతారాం.
మద్రాసు స్టార్‌లో
రానున్న చిత్రము.

ప్రపంచములో దీనికి సమానమైనది లేదు
"మహాశక్తిదాత"యొక్క అద్భుతశక్తి.
కాంగ్రెసుయొక్క సిఫార్సులు.
"బాధపీడితులైనవారి కందరికి దీనిని సిఫార్సు చేయవలసినదిగా పాఠకులను కోరుచున్నాము." —కాంగ్రెస్ (దినపత్రిక), ఢిల్లీ.
పరా:—యీక్రింది వ్యాసమునుగురించిగాని లేక దానిలో ప్రకటించిన యోగ్యతాపత్రములయొక్క సత్యాసత్యముల గురించి గాని యెవరికైన సందేహమున్నయెడల వారు మహాజహాన్‌పూర్‌లోని మా ప్రధానకార్యస్థానమునకువిచ్చేసి అన్నివిషయములలోను సందేహనివృత్తి జేసుకొనవలెను. (అడ్వర్ టైజర్)
కొలదికాలమునుండిలు పంటిట్ తాహూర్ దత్ శర్మ వైద్యగూడుణునకు, భవాల్ పూర్ నవాబుయొక్క మామగారగు ఖలీఫాహాయత్ మొహమ్మద్ ఖాన్‌గారికిని జరిగిన సంభాషణను "దేశ ఉపకారిణి," యిటీవల ప్రకటించినది ఒక గుడులిగొల్లవాడు క్వల్లాతి కొండలయందు వసించు మహాత్మ రత్నగిరి శేషకు ప్రసాదించిన ఔషధమును పాంబాబున ఒకసారి పుచ్చుకొనెనియు, దానిఫలితంగా అతడు మూడు వివాహములను చేసుకొనెనియు ఖాన్‌గారు శర్మాజీతో చెప్పెనట. శర్మాజీ ఆ మహాత్ముని దర్శించి సదరు ఔషధముయొక్క ప్రక్రియను తెలుసుకొనగల్గెను. మేముకూడ యీ ఔషధమును ఆ ప్రక్రియ ప్రకారమే తయారుచేసి, నిరాశాజెందిన వేలకొలది వ్యాధిగ్రస్థులకు వాడితిమి
దానిని వాడినవారు తమకు కెరుకునవనులలోనే సత్వర, ఆరోగ్యము చేకూరినదని తెలియపర్చిరి ఇంద్రియనష్టము, నపుంసకత్వము, పాలిపోవుట, ఆకలి లేకపోవుట, ఉబ్బసము, దగ్గు, కంటిపోట, రొమ్ముపటేశము, లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులు, అతిమూత్రము వగైరాలున్నూ, స్త్రీల బ్యాధులకు వ్యాధికిన్ని రామబాణంవలె పనిచేయును.
పి. ఆర్. జే. యస్. ఏ ఎం. ఐ యస్. యి., సూపరింటెండెంటు, పెరియార్ డాం జాక్ విల్సా(సుదాసు) మహాశక్తిదాత వామటల్ల నాటుమందులలో తనకుగల అపనమ్మకము పోయినదనీ, తూకము 12 పౌళ్లు హెచ్చెనని యు తెలిపెను. రంగూన్‌లోని కే. కే. దత్తగారికి చిరకాలముగానున్న మూలవ్యాధి పోయెను భోపాల్, రాబుకు, బాన్బాకంక్, యీ ఔషధము మరణించుచున్న మొకని ప్రాణమును కాపాడెనని తెలిపి బరేలీ నుండలి ఆర్. యస్ గారికి అతి మూత్రవ్యాధి నిమ్మళించెను. ఆఫ్రికాలోని ఆర్. యస్. సందన్‌గారు ఉపయోగపడుచున్నదని సమానమైన ఔషధములేదని నాకు వ్రాసిరి.
పైనపేర్కొనిన కే. బి. సి. హెచ్ కుషియాగ్మాక్, రాజా బహదూర్ ఆఫ్ కాలిపూర్ స్టేట్, మొదలగువారు మహాశక్తిదాతను వేనోళ్ల పొగడియున్నారు. దాని ప్రకటనలు మా పేరుతో ఇండియా గవర్నమెంటువద్ద రిజిస్టరుకాబడియున్నవి.
తయారుచేయు విధము:-20 తులా॥ స్వచ్ఛమైన ఉక్కపొడి, 1 తులా॥ స్వచ్ఛమైన తెల్లనాభి, 1½ మాష భీమసేని కర్పూరము ఘృతకుమారి రసంలో కల్పి నూరి 5 శేర్ల పిడకలతో పుటము వెయ్యవలెను. దానిని ఒకతులం సూరతాళ పట్కా, 1½ మాష భీమసేని కర్పూరముతో కల్పి నూరి మరల పైపలెనే పుటము వేయవలెను. మూడవసారి ఒకతులము కర్ణి చేసిన పాదరసము, 1½ భీమసేని కర్పూరము, మాషచేసి నూరి నాల్గవసారి ఒకతులా స్వచ్ఛమైన గంధకామ్లసారం, 1½ కర్పూర్ భీమసేని, మాషచేసి పుటముపెట్టవలెను. పై మందుల పైవాల్గురిధనములు తీసి నాల్గేసార్లు చేయవలెను. అనగా మందును మొత్తము 16 సార్లు పుటము పెట్టవలెను దానిని ఎండబెట్టి, సరికి సరి "ఇంద్రబాగు" చేర్చి, ఒక ఇనప పెనము మీద కాల్చి, "ఇంద్రబాగు" మసిని తీసివేసి, మంచుమ మెత్తగాను, తర్వాత ఒకగుండలో పెట్టి ధూమిలో లోతుగా వాతి పెట్టి ఇల్లు మూసి అందినవనుక తీసి ఉదయం ½ రతి, సాయంత్రం ½ రతి చొప్పున ఔషధమును తేనెతోనుపు తినరీతిగా 40 దినములు సేవింపవలెను. ఇతర వివరములు తెలిసికొనగోరువారు రు 0-1-6 పోస్టు బిళ్లలు పంపుడు. 80 మోతాదులు (40 రోజులకు) రు. 6-14-0 (ప్యాకింగు పోస్టేజి చేర్చి). విశేషములను డి తెప్పించుకొనువారు అర్డరుతోపాటు 12 పిల్లింగులు మనియార్డరు ద్వారా గాని, లేక పోస్టల్ అర్డరు ద్వారాగాని పంపవలెను.
Thd Manager,
Shyam Chakra Karyalaya (Regd).
No. 407, Cawnpora (U P.)
H. O. Shahjahanpur.
Our Agents:—
1. Mr. Raghubir Singh, Sri Guru Nanak Aushadhalaya, Dashasmed Ghat, Benares City.
2. Pt. Nathu Ram Sharma, Maharishi Ayurvedic Karyalaya, Khan Baoli, Delhi.
3. Mr. C. J. Madappat, Roman Catholic Church, Pappinisseri, (P. O.) N. Malabar (S. I.)
మా ఔషధము పోలిన యితర నకలు మందులను మోసపోకుడు.
జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.